RNI Reg-No. 69176/96

నేటి మనదేశం

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri

CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక : 203 హైదరాబాద్ సంపాదకులు: కె.ఎస్.రంగశాయి: బుధవారం 25-02-2026 పేజీలు : 12 వెల: 1-00

హైదరాబాద్‌లో విషాదం..

ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): నగరంలోని అంబర్‌పేటలో విషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతులను భర్త రామరాజు (55), ఆయన భార్య మాధవి (50), కుమారుడు శశాంక్ (24)గా గుర్తించారు. తొలుత మాధవిని రామరాజు, శశాంక్ ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం వారిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. మంగళవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. హోటల్ వ్యాపారంలో నష్టం, అప్పుల వారి వేధింపులతో ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

అమెరికాకు తలొగ్గిన ప్రధాని మోడీ: మరోమారు విమర్శలు గుప్పించిన రాహుల్

భోపాల్, ఫిబ్రవరి 24 (ఆర్ఎన్ఎ): భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై విమర్శల దాడి చేశారు. మోదీ రాజీపడ్డారని, అమెరికా ఒత్తిడికి తలవంచారని ఆరోపించారు. భోపాల్‌లో మంగళవారంనాడు జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ కార్యక్రమంలో మాట్లాడుతూ, దేశాన్ని అమ్మేశారని, భారతీయుల డాటాను అమెరికా చేతిలో పెట్టారని మోదీని విమర్శించారు. 'వ్యవసాయం, వ్యవసాయ ఉత్పత్తులతో ముడిపడిన కారణంగా అమెరికాతో వాణిజ్య ఒప్పందం నాలుగు నెలలుగా నిలిచిపోయింది. పార్లమెంటు ప్రసంగంలో కేవలం ఆర్మీ మాజీ చీఫ్ నవరణెళి గురించే నేను మాట్లాడలేదు. నా ప్రసంగం పూర్తికాగానే సొంత మంత్రులను కూడా సంప్రదించ కుండా మోదీ ట్రంప్‌తో మాట్లాడారు. మహిళా ఎంపీలు దాడి చేయాలనుకున్నారంటూ మిగతా 2లో..

5 నిమిషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్ మీడియట్, ఎస్.ఎస్.సి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రరీక్ష ప్రారంభం తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు అనుమతినిస్తున్నట్టు ప్రభుత్వం తెలిపింది. ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పీ లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య , పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ , ఫిబ్రవరి 25 వ తేదీ నుండి ఇంటర్ పరీక్షలు మార్చి 14వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏవిధమైన అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను మిగతా 2లో..

- అరగంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి
- పకడ్బందీగా పరీక్షల నిర్వహణ
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ కె రామకృష్ణారావు

హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసుల ఆపరేషన్

16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్ల అరెస్ట్

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. మొత్తం 16 రాష్ట్రాల్లోని 104 మంది సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేశారు. నిందితుల్లో బ్యాంకు అధికారులు కూడా ఉన్నారు. 32 బృందాలతో 16 రాష్ట్రాల్లో 10 రోజుల పాటు ఈ ఆపరేషన్ కొనసాగింది. నిందితులపై దేశవ్యాప్తంగా 1,055 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇప్పటి వరకు వీరు పలు సైబర్ నేరాల్లో రూ.127 కోట్లకు పైగా మోసాలకు పాల్పడినట్లు నిర్ధారించారు. వారి నుంచి రూ.36 లక్షల నగదుతో పాటు 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్‌కార్డులు, 152 బ్యాంక్ పాస్‌బుక్‌లు, 234 డెబిట్ కార్డులు, 26 ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు.

సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

- ఆరోగ్య, బీమా పథకాలపై హర్షం
- సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ఉద్యోగులకు ప్రమాద బీమా, ఆరోగ్య పథకాలను ప్రకటించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ఉద్యోగ సంఘాల నేతలు, ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇనర్ణయం తమకెంతో భరోసా నింపిందని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని మిగతా 2లో..

మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

డిజిపి ఎదుట లొంగిన ప్రధాన నేతలు... లొంగిన వారిలో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి, జగన్, గంగన్న

40 ఏళ్ల అజ్ఞాతానికి వీడ్కోలు పలికిన మావోలు.. వారిపై ఉన్న రివార్డును అందిస్తామన్న డిజిపి

కేవలం ఇక 11 మంది మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తెలంగాణలో నలుగురు మావోయిస్టు అగ్రనేతలు మంగళవారం రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలిట్ బ్యూరో సభ్యుడు (పీబీఎం) తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ అలియాస్ కుమ్మ దాదా, సెంట్రల్ కమిటీ సభ్యుడు (సీసీఎం) మల్లారాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్‌సీఎం) నూనె నరసింహా రెడ్డి అలియాస్ గంగన్న అలియాస్ రన్నా దాదా ఉన్నారు. 40 ఏళ్లకు పైగా అజ్ఞాతంలో పనిచేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకున్నారు. దీంతో మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తిగా నిర్వీర్యం అయినట్లు పోలీసులు మిగతా 2లో..

దేశవ్యాప్తంగా బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (ఆర్ఎన్ఎ): గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించే హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను దేశవ్యాప్తంగా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రత్యేక టీకా కార్యక్రమంలో భాగంగా 14ఏళ్ల వయసు పైబడిన బాలికలకు ఉచితంగా అందించనున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. ఇందులో భాగంగా గార్డాసిల్ ఇంజెక్షన్ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వనున్నట్లు సమాచారం.ఈ వ్యాక్సిన్ నాలుగు రకాల గర్భాశయ క్యాన్సర్‌లను నిరోధిస్తుంది. ఈ క్యాన్సర్‌కు కారణమయ్యే హెచ్‌పీవీ టైప్ 16, 18 తోపాటు టైప్ 6, 11 రకాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుందని ఆరోగ్యశాఖ వర్గాలు వెల్లడించాయి. ఒక డోసు వ్యాక్సిన్ అందించడం వల్ల బాలికలకు సంబంధిత వైరస్‌ల నుంచి దీర్ఘకాల రక్షణ కల్పిస్తుందని దేశీయంగా, అంతర్జాతీయంగా జరిపిన శాస్త్రీయ పరిశోధనల్లో తేలింది. జాతీయ కార్యక్రమంలో భాగంగా దీన్ని స్వచ్ఛందంగా, ఉచితంగా అందివ్వనున్నారు. 15ఏళ్ల లోపు బాలికల కోసం ప్రస్తుతం మార్కెట్‌లో అందుబాటులో ఉన్న గార్డాసిల్-4 టీకాను రెండు డోసుల్లో తీసుకోవాల్సి ఉంటుంది. ఒక్కో డోసు ధర. 3,927. అదే 15 ఏళ్ల వయసు పైబడిన బాలికలు మాత్రం మూడు డోసుల్లో తీసుకోవాలి. ఈవ్యాక్సిన్ 2006లో అందుబాటులోకి రాగా.. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 50 కోట్ల డోసులను పంపిణీ చేశారు. దీంతో అనేక దేశాల్లో గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్లు గణనీయంగా తగ్గినట్లు అంచనా. 160 దేశాల్లో మిగతా 2లో..

నేటినుంచి ఇంటర్ పరీక్షలు

భారీగా ఏర్పాట్లు చేసిన బోర్డు... పరీక్షా కేంద్రాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ఇంటర్ వార్షిక పరీక్షలు ఈ నెల 25, బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం నుంచి ప్రథమ, గురువారం నుంచి ద్వితీయ సంవత్సరం పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తి చేశామని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 1495పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఫస్టియర్‌లో 489126 మంది, సెకండియర్‌లో 507949 మంది కలిపి మొత్తం 997075 మంది పరీక్షలకు హాజరుకానున్నారని వెల్లడించారు. పరీక్ష కేంద్రానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతిస్తామని తెలిపారు. విద్యార్థుల రవాణాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు, గోడ గడియారాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో ఒత్తిడి, ఆందోళన, మానసిక ఆవేదన లాంటి సమస్యలను అధిగమించేందుకు 14416, 80693 91416 నెంబర్లను అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ నెంబర్లకు ఫోన్ చేసి కౌన్సెలింగ్ సేవలు పొందవచ్చని కృష్ణ ఆదిత్య తెలిపారు.

గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు

నేపాల్‌లో ప్రవాసంలో ఉన్నట్లుగా గుర్తింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): కొన్ని దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీని నడిపించిన అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణ రావు ఆచూకీ లభ్యమైంది. గత కొన్నేళ్లుగా భారత్ పొరుగునున్న నేపాల్‌లో ఆయన మకాం వేశారు. తీవ్ర అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన నడవలేని పరిస్థితిలో ఉన్నారు. అయితే గణపతిని భారత్‌కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వృద్ధాప్యం కారణంగా మావోయిస్టు పార్టీ కార్యదర్శి పదవిని గణపతి వదిలిపెట్టిన సంగతి తెలిసిందే. మరో వైపు హైదరాబాద్‌లో పోలీస్ ఉన్నతాధికారుల ఎదుట నలుగురు కీలక మావోయిస్టులు లొంగిపోనున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సెక్రటరీ దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి బడే చొక్కారావు, కేంద్ర కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డితోపాటు నున్నె నరసింహారెడ్డిలు లొంగిపోనున్నారు. ఇటీవల ఆసీఫాబాద్ అడవుల్లో ఎస్ఐబీ ఎదుట దేవ్ జీతోపాటు మల్లా రాజిరెడ్డి లొంగిపోయిన సంగతి తెలిసిందే. అదీకాక దేవ్ జీతోపాటు పలువురు అగ్రనేతలు మధ్యప్రదేశ్ నుంచి ఛత్తీస్‌గఢ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టలకు మిగతా 2లో..

కేరళ పేరు.. ఇక కేరళం

కేంద్ర క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 (ఆర్ఎన్ఎ): దేవుడి సొంత భూమిగా పిలిచే కేరళ పేరు మారనుంది. ఈ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళంగా మార్చేదిశగా కీలక అడుగుపడింది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిపాదనకు మంగళవారం కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. పేరు మార్పుపై కేంద్రాన్ని అభ్యర్థిస్తూ ఇప్పటికే కేరళ అసెంబ్లీ పలుమార్లు తీర్మానాలు చేసిన సంగతి తెలిసిందే. అధికారిక రికార్డుల్లో రాష్ట్రం పేరును సవరించాలంటూ తీసుకువచ్చిన తీర్మానానికి ఇటీవల కేరళ శాసనసభ ఆమోదం తెలపగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ దానిని పరిగణనలోకి తీసుకుంది. ఈ ఏడాది కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. ఈ పరిణామాలు ప్రాధాన్యం మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయిలు

సిఎం రేవంత్‌ను కలిసిన ఉద్యోగ సంఘాలు

ఆయన నివాసంలో టీజీవో, టీఎన్జీవో, రెవెన్యూ, ఉపాధ్యాయ, పెన్షనర్ల తదితర సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిసారు. తమ చిరకాల వాంఛను నెరవేర్చారంటూ ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రశంసలు కురిపించారు. 652 గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 1,998 వ్యాధులకు నగదు రహిత చికిత్సలకు అవకాశాలు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలోతెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నేతలు, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, వి.లచ్చిరెడ్డి , కె.రామకృష్ణ తదితరులు ఉన్నారు.

దేశవ్యాప్తంగా బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్

ఇప్పటికే ఈ టీకా పంపిణీ కార్యక్రమం అమల్లో ఉండగా.. వీటిలో 90 దేశాలు సింగిల్ డోసులో అందిస్తున్నాయి. ప్రపంచంలో క్యాన్సర్ బాధితుల సంఖ్య పరంగా చైనా, అమెరికా తర్వాత భారత్ మూడోస్థానంలో ఉంది. 2040 నాటికి దేశంలో క్యాన్సర్ రోగుల సంఖ్య ఏటా 20 లక్షలకు చేరే అవకాశం ఉందని అంచనా. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఏటా 2 కోట్ల మంది క్యాన్సర్ బారిన పడుతుండగా.. వీరిలో 15 లక్షల మంది భారతీయులే ఉన్నట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి.

భారత్‌ను అమెరికాకు అమ్మేశారు

అబద్దాలు చెప్పారు. దానికి బదులుగా అమెరికాతో డీల్‌కు రెడీగా ఉన్నట్టు ఆయన సూటిగా చెప్పి ఉండవచ్చు. మోదీ కళ్లలో భయం స్పష్టంగా కనిపించింది' అని రాహుల్ అన్నారు.అమెరికా సుప్రీంకోర్టు తీర్పుతో ఆదేశంతో ట్రేడ్ ఒప్పందాలను వదులుకోవాలని ఇతర దేశాలు నిర్ణయం తీసుకుంటే, మోదీ మాత్రం మౌనంగా ఉండిపోయారని రాహుల్ విమర్శించారు. 'ఇదే వేదిక నుంచి మోదీని సవాలు చేస్తున్నాను. డీల్‌పై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున ఆ దేశంతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి. ట్రంప్ ఒత్తిడి కారణంగానే డీల్‌ను మోదీ రద్దు చేసుకున్నారు. భారతదేశం అత్యధిక జనాభా కలిగిన దేశం. డాటా కూడా పెద్దదే. కానీ మోదీ మన డాటాను అమెరికాకు ఇచ్చేశారు. ఆయన మీద ఒత్తిడి లేకపోతే ఆ పని చేసేవారు కాదు. తన ప్రతిష్ట, రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు దేశాన్ని ఆయన అమ్మేశారు' అని మోదీపై రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు.

గణపతి ఆచూకీ కనుగొన్న పోలీసులు

చేరుకున్నారంటూ నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో కర్రెగుట్టల ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించిన విషయం విదితమే.2026, మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశిరచుకొంది. ఆ దిశగా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీంతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల్లో భద్రతా బలగాలు నిరంతరం కూంబింగ్ చేపట్టాయి. ఈ సందర్భంగా జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. వేలాది మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. పలువురు అరెస్టయ్యారు. భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లలో పలువురు అగ్రనేతలు సైతం మృతి చెందిన సంగతి తెలిసిందే. అయితే మావోయిస్టు అగ్రనేత గణపతి అలియాస్ ముప్పాళ్ల లక్ష్మణరావు పోలీసులకు చిక్కితే.. మావోయిస్టు పార్టీ చరిత్రగా మిగిలిపోయే అవకాశం ఉందనే ఒక చర్చ సాగుతోంది.

కేరళ పేరు.. ఇక కేరళం

సంతరించుకున్నాయి. కేరళ పేరు మార్పుపై తొలిసారి 2023లో రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాన్ని ఆమోదించింది. తమ రాష్ట్రం పేరును పూర్వం నుంచే మలయాళంలో 'కేరళం' అని పిలిచేవారని అప్పట్లో ముఖ్యమంత్రి పినరయి విజయన్ గుర్తు చేశారు. కానీ, ఇతర భాషల్లో మాత్రం కేరళ అని పిలుస్తున్నారని ఆయన తెలిపారు. కాగా.. ఈ విషయంలో విజయన్ ప్రభుత్వానికి భాజపా మద్దతు ఇచ్చింది. ఈ మేరకు ఇటీవల ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ సీఎంకు లేఖ రాశారు. దానికి ముఖ్యమంత్రి బదులిస్తూ.. "రాష్ట్రం అసలు పేరు కేరళం. కానీ బ్రిటిషర్లు తమ సౌకర్యం కోసం కేరళగా మార్చారు. వారు చేసిన మార్పులను రాష్ట్ర సంస్కృతికి అనుగుణంగా సరిదిద్దుతున్నాం" అని పేర్కొన్నారు. ఒక రాష్ట్రం పేరు మార్చాలంటే.. మార్పునకు ప్రతిపాదన చేస్తూ చేసిన తీర్మానానికి ఆ శాసనసభలో ఆమోదం లభించాలి. ఈ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టేముందు రాష్ట్రపతి సంబంధిత రాష్ట్ర శాసనసభ అభిప్రాయం తీసుకుంటారు. అయితే ఆ అభిప్రాయాలకు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు. తర్వాత రాష్ట్రపతి సిఫార్సు మేరకు పేరు మార్పు బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెడతారు. ఆ బిల్లు ఆమోదానికి సాధారణ మెజార్టీ సరిపోతుంది. తర్వాత రాష్ట్రపతి ఆమోదముద్రతో పేరు అధికారికంగా మారుతుంది. ఈ ప్రక్రియకు రాజ్యాంగ సవరణ అవసరం లేదు. ఆర్టికల్ 3 ప్రకారం సాధారణ చట్టం ద్వారానే చేయవచ్చు. అనంతరం రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పేర్కొన్న అన్ని భాషల్లో మార్పులు చేస్తారు.

5 నిముషాల ఆలస్యాన్ని పరిగణిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని , గతంలో ఉన్న వివాదాస్పద పరీక్షా కేంద్రాలపై మరింత విజిలెన్స్ గా ప్రత్యేక దృష్టి సాధించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ల సౌకర్యాలు కల్పించడంతో పాటు సి.సి టీవీ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతీ కేంద్రం లో ఒక ఏ.ఎన్.ఎం , ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఏ ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకూడదని అన్ని కేంద్రాలలో బెంచీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య శాఖ కార్యదర్శి యోగితా రాణా మాట్లాడుతూ, ఈ సారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఇయర్ కు 4,53,832 మంది విద్యార్థులు సెకండ్ ఇయర్ కు హాజరవుతున్నారని అదేవిధంగా 5,28,239 మంది పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్ లు ఇతర ఎలక్ట్రానిక్ గా÷-జడెట్ లను అనుమతించడం లేదని కేవలం పరీక్ష కేంద్రం ఛీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రమే ఎమ్జంగ్÷న్సీ పరిస్థితులలో ఉపయోగించడానికి సెల్ ఫోన్ ను అనుమతిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ కేంద్రం వద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఏపరీక్షా కేంద్రంలో నైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బంది పై కఠిన చర్యలు చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ప్రతీ పరీక్ష ప్రశ్న పత్రానికి ప్రత్యేకంగా ఖి.ఖీ కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్నా పత్రాలను ఓపెన్ చేయాలని స్పష్టం చేసారు. మొదటి సారిగా విద్యార్థుల హాల్ టికెట్లను వాట్సాప్ ద్వారా పంపడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పించామని వెల్లడించారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్లను ఆదేశించారు.

మావోయిస్ట్ పార్టీకి భారీ దెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. ఈ నలుగురి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీలో అగ్రస్థాయి బాధ్యతలు నిర్వహించిన ఇద్దరు కీలక నేతలు జనజీవన స్రవంతిలోకి వచ్చినట్లు డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మావోయిస్టు పార్టీలో తెలంగాణకు చెందిన ఇంకా 11 మంది అజ్ఞాతంలో ఉన్నారని అన్నారు. వారు కూడా త్వరలో జనజీవనంలోకి రావాలని డీజీపీ కోరారు. ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి అడవుల్లో లేరని, బయట ఎక్కడో షెల్టర్ తీసుకున్నట్లు గుర్తించామన్నారు. తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం ప్రకారం తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25 లక్షలు, మల్లారాజి రెడ్డిపై రూ.25 లక్షలు, బడే చొక్కారావు, నూనె నరసింహా రెడ్డిలపై రూ.20 లక్షల చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు. 2019లో తెలంగాణలో మావోయిస్టులు రిక్రూట్‌మెంట్ జరిగిందని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 1982లో సీపీఐ (ఎంఎల్) పీపుల్స్ వార్‌లో చేరిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ దండకారణ్యంలో ఆయుధ దళ కార్యకలాపాలు నిర్వహించారు. 1984-89 మధ్య సిరోంచా, పెరిమిలి ప్రాంతాల్లో దళ కమాండర్‌గా పనిచేశారు. 1989లో డివిజనల్ కమిటీ సభ్యుడిగా, 2001లో సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా, 2017లో సీఎంసీ ఇన్‌ఛార్జ్‌గా, తర్వాత పొలిట్ బ్యూరో సభ్యుడిగా(పీబీఎం) ఎదిగారు. 1970లలో ఉద్యమంలోకి వచ్చిన మల్లారాజి రెడ్డి..1980లలో డివిజనల్ కమిటీ, రాష్ట్ర కమిటీ స్థాయికి ఎదిగారు. 1990లో సీసీఎంగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, దండకారణ్య ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2007లో పీబీ సభ్యత్వం, 2010-16 మధ్య ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు స్పెషల్ జోనల్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. 1996లో ఆర్ఎస్‌యూ ద్వారా పార్టీలో చేరి 1999-2000లో ఏటూరునాగారం-మహాదేవపూర్ ప్రాంతాల్లో పార్టీ సభ్యుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ, ఇతర ప్రాంతీయ కమిటీలలో కీలక బాధ్యతలు చేపట్టారు. నూనె నరసింహా రెడ్డి కూడా రాష్ట్ర కమిటీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. మావోయిస్టు అగ్రనేతలు నలుగురు నేడు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సంగతి తెలిసిందే. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి(పొలిట్ బ్యూరో కమిటీ మెంబెర్).. మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్(సెంట్రమ్ కమిటీ మెంబెర్).. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్(తెలంగాణ స్టేట్ సెక్రటరీ).. నూనె నరసింహారెడ్డి అలియాస్ గంగన్న సన్ను దాదా (స్టేట్ కమిటీ మెంబర్) పోలీసుల ముందు లొంగిపోయారు. పోలీసులు ఈ నలుగురినీ మంగళవారం మీడియా ముందుకు తీసుకువచ్చారు.

నైపుణ్యాభివృద్ధి..అభివృద్ధి వ్యూహం

అడ్వాన్స్డ్ స్కిల్ సెంటర్లుగా ప్రభుత్వ ఐటీఐలు.... పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళిక

కార్మిక శాఖా మంత్రి డా. జీ వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి ఒక శాఖ మాత్రమే కాదు అభివృద్ధి వ్యూహంగా మారిందన్నారు కార్మిక శాఖా మంత్రి డా. జీ వివేక్ వెంకటస్వామి. గత కొన్ని సంవత్సరాలుగా ఐటీఐలు మరియు శిక్షణా మౌలిక వసతులను ఆధునీకరిం చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రభుత్వ ఐటీఐలను అడ్వాన్స్డ్ స్కిల్ సెంటర్లు గా మారుస్తున్నామని చెప్పారు. ఆధునిక యంత్రాలు, డిజిటల్ పరికరాలు, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన పాఠ్య ప్రణాళికలను అమలు చేస్తున్నామని వివరించారు. కన్హా శాంతి వనంలో నిర్వహించిన ఇండియా స్కిల్స్ కాంపిటిషన్ 2025?26 దక్షిణ ప్రాంత పోటీల ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంఎ÷-లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ క్రాంతి వేస్లీ, ఐఏఎస్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సౌత్ ఇండియా స్థాయి పోటీలలో మొత్తం 63 నైపుణ్య విభాగాల్లో 350కి పైగా పోటీదారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ముఖ్యంగా 123 మంది యువతులు పాల్గొనడం ప్రోత్సాహకరంగా నిలిచింది. సంప్రదాయంగా పురుషాధిక్యంగా భావించే కేబినెట్ మేకింగ్, కార్పెంట్రీ, ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్స్, ప్లంబింగ్, హీటింగ్ వంటి రంగాల్లో 20 మంది మహిళలు పోటీ చేయడం సామాజిక మార్పుకు నిదర్శనంగా నిలిచింది. 3డి డిజిటల్, అడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోనమస్ మొబైల్ రోబోటిక్, బ్యూటీ థెరపీ, బ్రిక్ లేయింగ్, కేబినెట్ మేకింగ్, కార్పెంట్రీ తదితర విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విజేతలకు మంత్రి గారు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, ఈ రోజు కేవలం సర్టిఫికెట్ల గురించినది కాదు. ఇది కృషి, క్రమశిక్షణ, అంకితభావం మరియు ప్రతిభను గౌరవించే రోజు. ఇక్కడ ఉన్న యువతను చూసినప్పుడు దేశ భవిష్యత్తుపై అపారమైన విశ్వాసం కలుగుతోంది అన్నారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ విద్యాసంస్థలు మరియు పరిశ్రమల మధ్య వారధిగా కీలక పాత్ర పోషిస్తోందని, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సమస్య పరిష్కరణ సామర్థ్యం, డిజిటల్ లిటరసీ వంటి అంశాలను శిక్షణలో భాగం చేశామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ ఐటీ, ఫార్మాస్యూటికల్స్, ఏరోస్పేస్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో గ్లోబల్ కేంద్రంగా ఎదిగిందని, అందుకే ంఎ, రోబోటిక్స్, మెచాట్రానిక్స్, డేటా అనలిటిక్స్, గ్రీన్ టెక్నాలజీస్ వంటి రంగాల్లో నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు. 'నైపుణ్యాభివృద్ధి కేవలం ఉపాధి కోసం మాత్రమే కాదు, సాధికారత కోసం కూడా. ఒక యువకుడు లేదా యువతి నైపుణ్యం నేర్చుకుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుంది, గౌరవం వస్తుంది, స్వతంత్రత సాధ్యమవుతుంది. నైపుణ్యం ఉన్న వారు అవకాశాల కోసం ఎదురుచూడరు, వారు అవకాశాలను సృష్టిస్తారని మంత్రి స్పష్టం చేశారు.

త్వరలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'

ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి నడిపించాలన్నదే మా అజెండా ... తెలంగాణ సమగ్రాభివృద్ధికే 'క్యూర్ - ప్యూర్ - రేర్'

'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): తెలంగాణను అంతర్జాతీయ పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చాలనే లక్ష్యంతో.. త్వరలోనే 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ 2.0'కు శ్రీకారం చుట్టబోతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని మరింత పరుగులు పెట్టించేలా, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయిలో భరోసా కల్పించేలా, ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అందరితో చర్చించి ఈ కొత్త విధానాన్ని రూపొందిస్తామన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ది ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ(ఫ్యాప్సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'గ్రోత్ ఎక్స్ 2026' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... గ్రోత్ అంటే యాదృచ్ఛికంగా వచ్చేది కాదని, భావి తరాల భవిష్యత్తు కోసం శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ విజన్ 2047' ను రూపొందించిందన్నారు. ప్రస్తుతం 200 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న తెలంగాణను, 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి 'క్యూర్ - ప్యూర్ - రేర్' అనే త్రిముఖ వ్యూహానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నామ న్నారు. నగరం నుంచి గ్రామం వరకు ప్రతి ప్రాంతాన్ని వృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే తమ అజెండా అని స్పష్టం చేశారు. ఏఐ, ఇండస్ట్రీ 5.0 లాంటి టెక్నాలజీస్ తో వర్క్ కల్చర్ లో మార్పు వచ్చిందని, రాబోయే రోజుల్లో కంపెనీల కంటే 'ఎకో సిస్టం'కే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అందుకే... భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా దానినే నిర్మించాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామన్నారు. పరిశ్రమలకు కేవలం అనుమతులు ఇచ్చే వ్యవస్థలా కాకుండా, వారితో కలిసి నడిచే భాగస్వామిగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, ప్రముఖ వైద్యులు డా.నాగేశ్వర్ రెడ్డి, ఫ్యాప్సీ ప్రెసిడెంట్ ఆర్.రవి కుమార్, స్కైరూట్ ఏరోస్పేస్ ప్రతినిధి పవన్, గ్రోత్ ఎక్స్ 2026 కన్వీనర్ పంకజ్ దివాన్ తదితరులు పాల్గొన్నారు.

కన్నతల్లి కరకశత్వం

రెండునెలల చిన్నారి కిరాతక హత్య

కట్టెల పొయ్యిలో వేసి హతం

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం దారుణం చోటుచేసుకుంది. రెండు నెలల బాలుడిని కన్న తల్లి అత్యంత దారుణంగా హత్య చేసింది. బాలుడిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపింది. ఏడవకుండా నోట్లో బట్టలు కుక్కి, కాళ్లు కట్టేసి మరి హత్య చేసింది. బౌరంపేట్ ప్రాంతంలో ఈ అమానుష ఘటన జరిగింది. ఈ ఘటనపై స్థానికుల పోలీసులకు సమాచారం ఇచ్చారు. దుండిగల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. బిహార్ కు చెందిన కుటుంబం బౌరంపేట్‌లోని ఓ కన్‌స్టక్షన్ సైట్ వద్ద పని చేస్తున్నట్లు సమాచారం.నవమోసాలు మోసిన బిడ్డను అతి దారుణంగా చంపడంపై స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అసలు పసిబిడ్డను చంపడానికి ఆమెకు మనస్సు ఎలా వచ్చిందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ తల్లి ఇలా ఎందుకు చేసిందో తెలియాల్సి ఉంది. అలానే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు వివరాలు సేకరించారు.

హైదరాబాద్‌లో నకిలీ టీ పౌడర్ అమ్మకాలు

తయారీదారును పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): హైదరాబాద్‌లో కల్తీ టీ పౌడర్ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. టాస్క్‌ఫోర్స్, వెస్ట్ జోన్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి నిందితుడైన ఫతేనగర్ నివాసి జగన్నాథ్ బిష్టోయ్‌ను అరెస్ట్ చేశారు. కోకోపీట్, బెల్లం నీరు, సింథటిక్ ఫుడ్ కలర్స్‌తో కల్తీ టీ పొడిని జగన్నాథ్ తయారు చేస్తున్నాడు. ఒక కిలో టీ పౌడర్ తయారీ కోసం 50 గ్రా. కోకోపీట్ మిశ్రమం ఉపయోగిస్తున్నాడు. అలాగే సన్‌సెట్ ఎల్లో, టార్ట్రాజిన్ రంగులను వినియోగిస్తున్నాడు. దాడులకు పాల్పడిన పోలీసులు నిందితుడి వద్ద నుంచి 120 కిలోల కలర్ మిక్స్‌డ్ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు . అలాగే 30 కిలోల నేచురల్ టీ పౌడర్, 138 కిలోల కోకోపీట్ మిక్స్, 800 గ్రా. సన్‌సెట్ కలర్, 700 గ్రా. టార్ట్రాజిన్ స్వాధీనం చేసుకున్నారు. జగన్నాథ్ ఈ కల్తీ టీ పౌడర్‌ను స్థానిక టీ స్టాల్స్, డీలర్లకు అధిక ధరకు సరఫరా చేస్తున్నాడు.

కోటి ఎస్‌బిఐ ఎటిఎం కాల్పుల ఘటన

కేసును ఛేదించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

నిందితులను వేటాడి పట్టుకున్న బృందాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): నగరంలోని కోఠి ఎస్‌బీఐ ఏటీఎం వద్ద గత నెలలో కాల్పులు జరిగిన కేసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేదించారు. ఈ కాల్పులకు పాల్పడిన నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఓ తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా వారిని పోలీసులు విచారిస్తున్నారు. జనవరి 31న కోఠి ఎస్‌బీఐలో నగదు డిపాజిట్ చేసేందుకు వచ్చిన రిన్షద్ అనే వ్యక్తి వచ్చాడు. అతడిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. అనంతరం అతడి వద్దనున్న రూ. 6 లక్షల నగదుతో పాటు బాధితుడి వాహనాన్నీ తీసుకుని పరారయ్యారు. ఈ కాల్పుల్లో రిన్షద్ కాలికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే ఘటన స్థలానికి చేరుకుని రిన్షద్‌ను ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎస్‌బీఐ ఏటీఎం ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాలను పోలీసులు జల్లెడ పట్టారు. ఈ చోరీ అనంతరం నిందితులు కాచిగూడ డీమార్ట్ సమీపంలోని ప్రార్థనా మందిరంలోకి వెళ్లి.. దుస్తులు మార్చుకున్నట్లు గుర్తించారు. తర్వాత వాహనాన్ని రైల్వే స్టేషన్ వద్ద వదిలేసి పరారయ్యారు. అక్కడి నుంచి వారు రైలెక్కి పారిపోయారా? లేక బస్సు కానీ ఇతర వాహనంలో కానీ వెళ్లారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలా నిందితుల్లో ఒకరిని ఫిబ్రవరి 16న హరియాణాలో అరెస్ట్ చేశారు. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగా పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. అందుకోసం ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా రాష్ట్రాల్లో టాస్క్ ఫోర్స్ పోలీసులు గాలించి ఎట్టకేలకు మరో నిందితుడిని అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. వీరిని మీడియా ముందు ప్రవేశపెట్టనున్నట్టు తెలుస్తోంది.

ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్

(ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

Truhome FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోఫ రోడ్డు, అల్వార్‌పేట, తేనంపేట చెన్నై-600018.
ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వాకర్డ్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2, జి బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051,
వెబ్‌సైట్ : http://www.truhomefinance.in

భౌతిక స్వాధీనత నోటీస్

ఈ క్రింద పేర్కొన్న ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) అధీకృత అధికారి గారు సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు సదరు చట్టంలో ఇవ్వబడిన సెక్షన్13(12)లోని అధికారాలతో నియమం 3 సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) చట్టం 2002లో పేర్కొన్న నియమాలను అనుసరించి, ఈ క్రింద పట్ట

నేటి మనదేశం సంపాదకీయం

ప్రజల పాలిట పాలకూట విషం

కల్తీకి కాదేదీ అర్హం అన్న రీతిలో... ఆహారా పదార్థాల కల్తీ విపరీతం అయ్యింది. అడపాదడపా దాడుల్లో కల్తీలు బయటపడుతున్నా కఠిన చర్యలు కనిపించడం లేదు. కల్తీ చేస్తున్న దగుల్బాజీల్లో భయం కనిపించడం లేదు. కల్తీ కల్లుకు బలవుతున్నారు. కల్తీ మద్యానికి బలవుతున్నారు. ఫుడ్ పాయిజనింగ్‌కు బలవుతున్నారు. చివరకు పాలు కూడా కల్తీ చేస్తున్నారు. యూరియా లాంటివి కలిపి కృత్రిమ పాలతో ప్రజల ప్రాణాలు తోడేస్తున్నారు. నిత్యం తాగే పాలను సైతంకల్తీ చేస్తున్న ఘటన వెలుగులోకి రావడం దారుణం. కల్తీ పాల కారణంగా ఇప్పటికే ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి ఐదుగురు మరణించడం బాధాకరం. స్వచ్ఛతకు మారుపేరుగా పాలను పేర్కొంటారు. అటువంటి పాలను అమితమైన లాభార్జన కోసం కాలకూట విషం కావించడం అమానవీయం. ఒకప్పుడు పాలల్లో నీళ్లు కలపడాన్ని పెద్ద నేరంగా పరిగణించేవారు. ఇప్పుడు పాలంటే హడలెత్తే స్థితికి కల్తీ దందా చేరుకోవడం ఆందోళన కలిగిస్తుంది. పాలు ప్రజలకు నిత్యావసర వస్తువు. పసికందుల దగ్గర నుంచి వృద్ధుల వరకు పాలే జీవనాధారం. పాలు తాగితే చాలా వరకు మన శరీరానికి కావాల్సిన సంపూర్ణ పోషకాలు సమకూరుతాయన్నది ఆరోగ్య నిపుణుల మాట. అటువంటి పాల వ్యాపారంపై ప్రభుత్వ నియంత్రణ అంతంత మాత్రమే. ఎవరైనా డెయిరీ పెట్టవచ్చు. పాలు సరఫరా చేయవచ్చు. అందులో ఏం కలుస్తున్నాయో తెలియడం లేదు. నేరుగా గేదె పాలు పోస్తున్నారన్న నమ్మకంతో ప్రజలు డబ్బాల్లో వచ్చే పాలను ఆశ్రయిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు. వాటిపై పర్యవేక్షణ ఎవరిదన్న విషయం తెలియదు. కాలం చెల్లిన, నాసిరకం, కల్తీ పాలను గుర్తించే వ్యవస్థ అసలు ఉందా అన్నదే అనుమానం. గతంలో రైతులు తమకు తాముగా నిర్వహించుకునే సహకార వ్యవస్థ బలంగా ఉన్నప్పుడు పాల కల్తీ ఉండేది కాదు. ఎప్పుడైతే ప్రైవేటు డెయిరీలు పుట్టగొడుల్లా పుట్టుకొచ్చాయో అప్పటి నుంచి కల్తీ విచ్చలవిడైందన్న ఆరోపణలు బాగా ముందుకొచ్చాయి. పాడి-పంట.. గ్రామీణ ప్రాంతాల్లో రైతుతో విడదీయరాని బంధం. గ్రామీణ మహిళలే పాడిని నిర్వహిస్తారు. కానీ కష్టపడి పాలను ఉత్పత్తి చేసిన రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదు. వారి వద్ద నుంచి పాలను సేకరించిన ప్రైవేటు డెయిరీలకు మాత్రం లాభాల పంట పండుతుంది. రోజూ ఉత్పత్తవుతున్న పాలల్లో ప్రైవేటు, సహకారం రెండూ కలిపినా కూడా సంఘటితరంగం కిందికొచ్చేవి సగం కూడా లేదన్నది ప్రభుత్వ అంచనా. ప్రభుత్వం దశలవారీగా సహకార రంగాన్ని నిర్వీర్యం చేయడంతో ప్రైవేటు ఆధిపత్యం అంతకంత కూ పెరుగుతోంది. డెయిరీల మధ్య అనారోగ్య పోటీ నెలకొంది. డెయిరీ ప్రైవేటీకరణ కాస్తా కార్పొరేటీకరణ బాట పట్టింది. ఎప్పుడైతే పరిస్థితి మారిందో చిన్నా చితకా డెయిరీలు సైతం లాభాల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నాయి. రాష్ట్రంలో పాడిపశువుల సంఖ్యపై అనుమానా లున్నాయి. ప్రజల ఆరోగ్యాలను హరించే సింథటిక్ పాలు, యూరియా వంటి రసాయనాలతో తయారు చేసిన పాలు మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయన్న ఫిర్యాదులొస్తున్నాయి. పాల వ్యాపారులు ఏకంగా కృత్రిమ పాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనిపిస్తుంది. దీనికితోడు తనిఖీ బాధ్యతను ఆయా సంస్థలకే వదిలేసినట్లు కనిపిస్తుంది. పాలతో సహా యావత్ ఫుడ్ సేఫ్టీ బాధ్యత ప్రభుత్వానిదే అయినా ఎక్కడా అజమాయిషీ కనిపించడం లేదు. . అందుకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. లేదంటే ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందనడానికి రాజయమండ్రి ఘటనే నిదర్శనం. రాజమహేంద్రవరం కేసులకు సంబంధించిన ఇప్పటికీ ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండగా, ఎనిమిది మంది తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఒకే వ్యక్తి నుంచి పాలు కొనుగోలు చేసిన వారిలో ఈ వ్యాధి ముదరి ఆస్పత్రి పాలయ్యారు. అనూరియా అంటే మూత్ర విసర్జన ఆగిపోవడం వంటి జబ్బుతో పలువురు ఆస్పత్రిలో చేరారు. రాజమండ్రి నగర శివారుకు చెందిన డజను మంది అనూరియా లక్షణాలతో ఆదివారం ఒకేసారి ఆస్పత్రులల్లో చేరడంతో కలకలం లేచింది. పరిస్థితి డయాలసిస్, కిడ్నీల ఫెయిల్యూర్ వరకు వెళ్లడంతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. అనారోగ్యం పాలైన వారు వృద్ధులు, చిన్నారులే కావడం పెద్ద విషాదం. అప్రమత్తమైన అధికార యంత్రాంగం కారణాలను అన్వేషించే పనిలో పడింది. కోరుకొండ మండలం పర్సాపురం గ్రామానికి చెందిన వరలక్ష్మి డెయిరీ నుంచి సరఫరా అయిన కల్తీ పాలే పలువురి అస్వస్థతకు మూలమని ప్రాథమికంగా గుర్తించారు. డెయిరీ నిర్వాహకుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని కూపీ లాగుతున్నారు. కల్తీ పాల వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమగ్ర విచారణకు ఆదేశించడం తో పాటు బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొంది. మృతుల కుటుంబాలకు రూ.పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తానని పేర్కొంది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు, శాసన మండలిలో హోం మంత్రి అనిత ప్రకటనలు చేశారు. దీనిని ఇంతటితోనే విదిలేస్తే సరిపోదు. పాల సరఫరాచేస్తున్న వారిపై నిఘా పెట్టాలి. కల్తీ పాల వ్యవహారాన్ని గుర్తించాలి. నిజానికి పాడిగేదెలు ఎన్ని ఉన్నాయి..ఎక్కడెక్కడ నుంచి పాలు వస్తున్నాయో వివరాలను ప్రభుత్వం వద్ద నమోదు చేసుకునేలా చేస్తే మంచిది. పాల కల్తీ జనాన్ని కలవర పరుస్తోంది. కాసుల కక్కుర్తితో కొందరు ఈ పాపానికి ఒడిగడుతున్నారు. అనుమతి లేని కేంద్రాలను నడుపుతూ జనం ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. పటిష్ఠ తనిఖీలు, కఠిన శిక్షలు లేకపోవడంతో పాల కల్తీకి అడ్డుకట్ట పడడం లేదు. జిల్లాల్లో అవసరాలకు, ఉత్పత్తికి భారీ వ్యత్యాసం కనిపిస్తోంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకేజ్డ్ పాల ద్వారా కొంత అవసరాలు తీరుతుండగా.. మిగతా పాలు ఎక్కడివనే తీవ్ర అనుమానాలు రేకెత్తుతున్నాయి. వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తి లేకపోవడంతో కొందరు కాసుల కక్కుర్తితో కల్తీకి పాల్పడుతున్నారు. రెండు లీటర్ల పాలల్లో యూరియా, బియ్యం పిండి, సోడా వంటివి కలిపి 5 నుంచి 6 లీటర్లుగా తయారు చేస్తున్నారు. ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లపై నిషేధమున్నా.. పాల దిగుబడి పెంపునకు రహస్యంగా తెచ్చి గేదెలకు ఇస్తున్నారు. గ్లూకోజ్, సోడియం, హైడ్రాక్సైడ్, గంజి పొడరు, జంతువుల కొవ్వు కొన్ని రకాల పాల పొడులను పాలలో కలిపేస్తున్నారు. రసాయనాలతో వ్యాధుల ముప్పు: కల్తీ పాలతో వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. చిక్కదనం కోసం వాడే యూరియా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. నిల్వ కోసం కలిపే వాడే ఫార్మలిన్ అనే రసాయనంతో జీర్ణకోశ వ్యవస్థ అస్తవ్యస్తమవుతుంది. రసాయనాలతో ఉదర, కాలేయ సంబంధిత సమస్యలొస్తాయి.

ఎంతకాలం ఉంటానో తెలియదు.. అయినా వెనకడుగు వేసే ప్రసక్తి లేదు

నన్ను చంపడానికి అందరూ కాచుక్కూచున్నారు... అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యాఖ్య



వాషింగ్టన్,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): నేను ఎంతకాలం ఉంటానో తెలియట్లేదు' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇటీవల ఫ్లోరిడాలోని తన నివాసంలోకి ఓ సాయుధ దుండగుడు చొరబడిన ఘటనపై స్పందిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. మార్-ఎ-లాగో రిసార్ట్ లోకి తుపాకీతో చొరబడేందుకు ప్రయత్నించిన ఆగంతుకుడిని సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్చి చంపిన ఘటనపై డొనాల్డ్ ట్రంప్ తొలిసారి స్పందించారు. ఈ భద్రతా లోపంపై ఆయన కాస్త ఆందోళన, మరికాస్త వ్యంగ్యంగా మాట్లాడుతూ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. వైట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ట్రంప్.. నేను ఇంకా ఎంతకాలం ఇక్కడ ఉంటానో నాకు తెలియదు. నా కోసం తుపాకులు పట్టుకుని ఎంతమంది వేచి చూస్తున్నారో చూశారుగా ?' అని వ్యాఖ్యానించారు. గొప్ప నాయకులకే ఇలాంటి ముప్పు ఉంటుందని, అబ్రహం లింకన్, కెన్నడీ వంటి 'ప్రభావశీల' అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని చెప్పారు. బహుశా నేను కొంచెం తక్కువ ప్రభావశీల నాయకుడిగా ఉంటే బాగుండేదేమో.. కాసేపు సాధారణ అధ్యక్షుడిలా ఉందాం అని చమత్కరించారు. ఫిబ్రవరి 22 తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో ఆస్టిన్ టక్కర్ మార్టిన్ (21) అనే యువకుడు షాట్ గన్, ఇంధనం క్యాన్‌తో మార్-ఎ-లాగో ప్రహరీని దాటేందుకు ప్రయత్నించాడు. భద్రతా దళాలు హెచ్చరించినప్పటికీ, అతడు లొంగకుండా తుపాకీని ఎక్కుపెట్టడంతో సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో మార్టిన్ అక్కడికక్కడే మరణించాడు. ఆ సమయంలో ట్రంప్ దంపతులు వైట్ హౌస్‌లో ఉన్నారు. గతంలో కూడా ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగిన విషయం తెలిసిందే. తాజా ఘటనలో చనిపోయిన యువకుడు ఎప్ స్టీన్ ఫైల్స్ విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై అసహనంతో ఉన్నట్లు కొన్ని టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా వెల్లడయ్యింది.తనపై జరుగుతోన్న వరుస హత్యాయత్నాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. తనను హత్య చేయడానికి చాలా మంది ప్రయత్నాలు చేస్తున్నారని.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తాను ఎంత కాలం ఉంటానో కూడా తెలియట్లేదన్నారు. ఇటువంటి షూటర్లు సాధారణ అధ్యక్షుల జోలికి వెళ్లరని.. కేవలం అసాధారణ విజయాలు సాధించే అధ్యక్షులనే లక్ష్యంగా చేసుకుంటారని అన్నారు. ఇలాంటి ఎన్ని బెదిరింపులకు పాల్పడినా.. తాను తీసుకునే నిర్ణయాలపై ఏ మాత్రం వెనక్కి తగ్గబోనన్నారు. 2024 జులైలో ఎన్నికల ప్రచారంలో ఉన్న ఆయనపై ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ ఘటనలో ట్రంప్ చెవి భాగం నుంచి తూటా దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓసారి ట్రంప్ పామ్ బీచ్ గోల్ఫ్ కోర్స్‌లో రైఫిల్‌తో అనుమానాస్పదంగా ఉన్న ఓ వ్యక్తినీ పోలీసులు అరెస్టు చేశారు.

ఎఐ సమ్మిట్‌లో కాంగ్రెస్ నిరసనలు

యూత్ కాంగ్రెస్ చిల్లర చేష్టలపై విమర్శలు... యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు చిబ్ అరెస్ట్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): ఢిల్లీలోని భారత్ మండపంలో ఇటీవల జరిగిన ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 సందర్భంగా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన 'షర్ట్‌లెస్' నిరసనకు సంబంధించి.. యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నిరసన గురువారం సమ్మిట్ ఎగ్జిబిషన్ హాల్‌లో జరిగిన సంగతి తెలిసిందే. ఐదుగురు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు షర్టులు విప్పేసి, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా సందేశాలు రాసిన టీ-షర్టులు పట్టుకొని నిరసన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఆరోపణలు గుప్పించారు. సెక్యూరిటీ సిబ్బంది.. వారిని వెంటనే బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన తర్వాత ఏడుగురు కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు.మంగళవారం ఢిల్లీ పోలీసులు ఉదయ్ భానును అరెస్టు చేశారు. ఆయన్ను తిలక్ మార్గ్ పోలీస్ స్టేషన్‌లో 15 గంటలకు పైగా విచారించిన తర్వాత అరెస్ట్ చేశారని సమాచారం. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్ట్‌ల సంఖ్య ఎనిమిదికి చేరింది. పోలీసులు ఆయనపై.. కుట్రలో పాత్ర ఉందని, విచారణకు సహకరించలేదని, తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. త్వరలోనే కోర్టులో ప్రవేశపెట్టనున్నారు. భూపేశ్ బాఘేల్ వంటి సీనియర్ నేతలు ఈ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించారు. 'ప్రజాస్వామ్యంలో యువత ప్రశ్నలు వేయడం, నిరసన తెలపడం నేరం కాదు,అది ప్రజాస్వామ్య ఆయుధం' అని బాఘేల్ అన్నారు. ఈ అరెస్ట్‌లను అరాచక, అన్యాయ చర్యలుగా పేర్కొన్నారు. నిరసన శాంతియుతంగా జరిగిందని, యువత బాధలను బయటపెట్టడమే ఉద్దేశ్యమని కాంగ్రెస్ వర్గాలు వాదిస్తున్నాయి. బీజేపీ నేత ప్రదీప్ భండారి ఈ నిరసనను 'నేక్డ్ యాంటీ-ఇండియా ప్రొటెస్ట్' అని మండిపడ్డారు. కాంగ్రెస్‌ను యాంటీ-ఇండియా, యాంటీ-గ్రోత్ పార్టీగా విమర్శించారు. 'యువతకు కాంగ్రెస్ 'నంగి' పార్టీగా కనిపిస్తోంది' అని ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026 భారతదేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో జరుగుతున్న చర్చలు, ప్రదర్శనలకు సంబంధించింది. దీనిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈవెంట్‌గా చూస్తున్నారు. అయితే.. ఈ నిరసన వెనుక రాజకీయ కుట్ర కోణం ఉందని, దేశం పరువు మంటగలపాలన్నది వీరి పన్నాగమని బీజేపీ వర్గాలు మండిపడు తున్నాయి.

పోలవరం ప్రాంతంలో మరోమారు పులికలకలం

అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన అటవీ అధికారులు

రాజమండ్రి, ఫిబ్రవరి 24 (ఆర్ఎన్ఎ): పోలవరం జిల్లాలో మరోసారి పులి సంచారం కలకలం రేపుతోంది. రంపచోడవరం మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇదే పులి సంచరించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. ఈ పులిని అటవీ అధికారులు ఎంతో చాకచక్యంగా బంధించి విశాఖపట్నం జూకు తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత, ప్రత్యేక కమిటీ నిర్ణయం మేరకు పాపికొండలు అభయారణ్యంలో వదిలిపెట్టి.. ఆ వీడియోలను మీడియాకు విడుదల చేశారు. అయితే, ఇదే పులి గత రెండు రోజులుగా మారేడుమిల్లి మండలం అటవీ ప్రాంతంలో కనిపించింది. కాకవాడ, దారగూడెం, నూరుపూడి, సీమగండి, రామన్నవలస, తుర్రూరు, దేవరపల్లి, సున్నంపాడు గ్రామాల సరిహద్దుల్లో సంచరించినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం మండలంలోని గెద్దాడ, చిలకమామిడి, బూసిగూడెం అటవీ ప్రాంతాల్లో తిరుగుతున్నట్టు అటవీ శాఖ అధికారులు తెలిపారు. పులి సంచారంతో అటవీశాఖ నిఘా పెంచింది. పులి కదలికలపై నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయంలో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని అటవీ అధికారులు హెచ్చరించారు.

వికసిత బెంగాల్ బాధ్యత నాది

ఆందోళన కలిగించేలా బెంగాల్లో చొరబాట్లు... బంగారు బంగ్లా కలలు సాకారం చేసుకుందాం.. బెంగాల్ ప్రజలకు ప్రధాని మోడీ బహిరంగ లేఖ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరుగనున్న వేళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బెంగాల్ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి కొద్ది నెలరోజుల్లో బెంగాల్ భవితను నిర్ణయించే కీలక ఎన్నికలు జరుగ నున్నాయని, భావితరాల భవిష్యత్తును నిర్ణయించే ఈ ఎన్నికల్లో ప్రజలు వివేకవంతమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. బంగారు బంగ్లా కలల సాకారానికి తాను భరోసా ఇస్తున్నానని అన్నారు. జై మహాకాళి' అంటూ ప్రధాని తన లేఖను ప్రారంభించారు. 'మరి కొద్ది నెలల్లోనే బెంగాల్ భవిష్యత్తు నిర్ణయం కోబోతోంది. మీరు తీసుకునే తెలివైన నిర్ణయం పైనే భావితరాల భవిష్యత్తు, దిశానిర్దేశర ఆధారపడి ఉంటుంది. సోనార్ బంగ్లా కోసం యువకులు, పెద్దలు, మహిళలు కన్న కలలు కల్లలుగా మిగిలిపోతున్న పరిస్థితి ఇవాళ ఉంది. వారి బాధలు నన్ను కలిచివేస్తున్నాయి. ఇందుకోసం హృదయపూర్వకంగా ఒక తీర్మానం చేసుకున్నాను. వికసత్ బంగ్లా సాధనకు నిర్ణయం తీసుకున్నాను' అని ఆ లేఖలో మోదీ పేర్కొన్నారు. గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీస్సుల బలంతో ప్రజాసంక్షేమానికి, దేశ సర్వతోముఖాభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం పాటుపడిందని, రైతుల సంక్షేమం నుంచి యవత కలల సాకారం, మహిళా సాధికారత వరకూ కృషి చేసిందని చెప్పారు. ప్రభుత్వ విధానాల వల్ల సాధించిన సానుకూల ఫలితాలను ఇవాళ ప్రజలు చూస్తున్నారని అన్నారు. బెంగాల్ అభివృద్ధి విషయంలో మమతాబెనర్జీ ప్రభుత్వం సహాయ నిరాకరణ చేస్తోందని మోదీ ఆ లేఖలో విమర్శించారు. అయినప్పటికీ ప్రజాసంక్షేమానికి కట్టుబడి కేంద్రం ముందుకు వెళ్తోందన్నారు. 'జన్-ధన్ యోజన'తో పశ్చిమబెంగాల్‌లోని సుమారు 5 లక్షల మందికి బ్యాంకు అకౌంట్లు తెరిచామని, స్వచ్ఛభారత్ అభియాన్ కింద 85 లక్షల టాయిలెట్లను రాష్ట్రంలో నిర్మించామని చెప్పారు. చిన్న వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు రూ.2.82 లక్షల కోట్లు రుణాలిచ్చామని, 56 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు అటల్ పెన్షన్ యోజన కింద లబ్ది చేకూర్చామని, ఉజ్వల్ యోజన కింద కోటికి పైగా ఎల్పీజీ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించామని వివరించారు.'నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టిన గడ్డలో ఇవాళ అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. రబీంద్రనాథ్ ఠాగూర్ కలలుకన్న సోనార్ బంగ్లా ప్రమాదంలో పడింది. ఇవాళ బెంగాల్ పూర్వ గౌరవాన్ని పునరుద్ధరించాలి. మార్పు అనివార్యం. బెంగాల్ అభివృద్ధి ప్రయాణంలో అంతా కలిసిరావాలి. 2026లో వికసిత్ వెస్ట్ బెంగాల్ కోసం ప్రతినబూనుదాం' అని మోదీ ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.

నల్లగొండలో డెస్క్ జర్నలిస్టుల ఆందోళన

నల్లగొండ,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): అక్రిడిటేషన్ల విషయంలో డెస్క్ జర్నలిస్టులకు చాలా అన్యాయం జరుగుతోందని, అక్రిడిటేషన్ కార్డుల సంఖ్య పెంచి అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ డెస్క్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్‌టీ) ఆధ్వర్యంలో సోమవారం వివిధ పత్రికల డెస్క్ జర్నలిస్టులు సోమవారం నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ల సంఖ్య భారీగా తగ్గించారని, గతంలో ప్రతి జిల్లాకు ఐదుగురికి, ఎడిషన్ సెంటర్‌లో 8 మంది డెస్క్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వగా ప్రస్తుతం కేవలం ఎడిషన్ సెంటర్‌కు నాలుగు అక్రిడిటేషన్లు మాత్రమే ఇస్తామని నిబంధన పెట్టారని, ఈ నిబంధన వల్ల చాలామంది డెస్క్ జర్నలిస్టులు అక్రిడిటేషన్లకు దూరం అవుతున్నారని మండిపడ్డారు. డెస్క్ జర్నలిస్టులు ఎడిషన్ కేంద్రాల్లోనే పనిచేసినా ఏ జిల్లాకు ఆ జిల్లా డెస్క్‌లు వేరుగా ఉంటాయని ప్రతి జిల్లాకు ఒక ఇన్‌చార్జితో పాటు నలుగురు సబ్ ఎడిటర్లు ఉంటారన్నారు. జీఓ ప్రకారం ఎడిషన్‌కు నాలుగు కార్డులే ఇస్తే కనీసం ఆ జిల్లాల ఇన్‌చార్జిలకు కూడా వచ్చే పరిస్థితి లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రివేళల్లో పనిచేసే తాము తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నామని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమత లేనివాళ్లమని, కనీసం అక్రిడిటేషన్ కార్డు ఉంటే హెల్త్ కార్డు అయినా తమకు ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం స్పందించి డెస్క్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్లు వచ్చేలా చూడాలని కోరారు. ఈ ధర్నాకు టీయూడబ్ల్యూజే (ఐజేయూ), టీయూడబ్ల్యూజే 143, టీడబ్ల్యూజేఎఫ్ సంఘాల నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు.

పర్యాటకంగా విశాఖలో పలు అభివృద్ధి పనులు

రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఒప్పందాలు... అసెంబ్లీలో మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి

అమరావతి,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖ నగరం కీర్తి కిరీటంగా నిలుస్తుందని మంత్రి కందుల దుర్గేశ్ పేర్కొన్నారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల్లో భాగంగా విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సీహెచ్ వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖపట్నం పరిసర ప్రాంతాల అభివృద్ధికి రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఎంవోయూ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు మంత్రి తెలిపారు. హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో విశాఖను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ÷ఖ-ప్లేన్, క్రూజ్ సర్క్యూట్, హెలీ టూరిజంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి దుర్గేశ్ చెప్పారు. విశాఖను అడ్వెంచర్ , యాంకర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ.28.87 కోట్లు మంజూరు చేసి పనులు వేగవంతం చేశామని వివరించారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, గోస్తనీ బ్యాక్ వాటర్స్‌లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడంతో మరింత ఊతం వచ్చిందని మంత్రి అన్నారు.

క్యారవాన్ పాలసీలో భాగంగా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్కుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. విశాఖలో 'హాప్-ఆన్, హాప్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులు' సత్వలితాలు ఇస్తున్నాయన్నారు. హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానంతో 490 హోమ్ స్టేలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. 'సీఆర్‌జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయన్నారు. 2019-24 కాలంలో కుదేలైన పర్యాటక రంగాన్ని కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించిందని ఆయన వివరించారు. నూతన పర్యాటక పాలసీ 2024-29తో విస్తృతంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను పర్యాటక హబ్‌లుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి దుర్గేశ్ స్పష్టం చేశారు.

బీట్ రూట్‌లో ఆరోగ్య ప్రయోజనాలతో పాటు దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి!

బీట్‌రూట్ రసం రక్తం వలె ఎర్రగా ఉంటుంది అనే కారణంతో చాలా మందికి ఈ అద్భుతమైన కూరగాయలు నచ్చవు. కానీ దాని పోషకాల ప్రయోజనాల విషయానికి వస్తే, ఎప్పటి నుండో దీన్ని సలాడ్లలో ఎక్కువగా ఉపయోగించబడుతోంది. అయితే, దీన్ని ముట్టుకుంటే చెయ్యి ఎర్రగా ఇష్టపడని వారు రసం తాగే అవకాశం ఉంది. బీట్రూటీని వర్ణద్రవ్యం అంటారు. అదనంగా, బీట్‌రూట్‌లోని ఇతర పోషకాలు శరీరం సులభంగా గ్రహించబడతాయి. బీట్‌రూట్ రసం రక్తపోటును తగ్గిస్తుందని అధ్యయనాలు కనుగొన్నాయి. బీట్‌రూట్ జ్యూస్ వినియోగం వల్ల ఇంకా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. దీని రోగ నిరోధక లక్షణాలు క్యాన్సర్ నుండి రక్షణ కల్పిస్తాయి మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి బీట్ రూట్ సహాయపడతాయి. వీటిలో ముఖ్యమైనవి నేటి వ్యాసంలో వివరించబడ్డాయి.

రండి చూద్దాం:

గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది బీట్‌రూట్ రసం తీసుకోవడం వల్ల శరీరానికి మంచి నైట్రేట్లు లభిస్తాయి. ఈ నైట్రేట్లు రక్త నాళాలను సడలించి రక్త ప్రవాహాన్ని సులభతరం చేస్తాయి మరియు రక్తపోటు నుండి ఉపశమనం పొందుతాయి. ఇది గుండెపై భారాన్ని తగ్గిస్తుంది మరియు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బీట్‌రూట్ రసం తీసుకోవడం మన శరీరాన్ని సానుభూతిపరుడైన నాడీ వ్యవస్థ అధికంగా ప్రేరేపించకుండా నిరోధిస్తుంది. అధిక ఉద్దీపన రక్తపోటును పెంచుతుంది మరియు నిద్రలో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. ఒక పరిశోధనలో, కొంతమంది వ్యక్తులు బీట్‌రూట్ రసాన్ని స్థిరంగా తినడానికి ముందుకొచ్చారు. అతని రక్తపోటు కేవలం ముప్పై నిమిషాల్లోపు తగ్గింది. కానీ తరువాతి ఇరవై నాలుగు గంటల్లో ఒత్తిడి పెరిగింది. క్యాన్సర్‌తో పోరాడగలదు బీటా సానిన్, పోషకాలు అధికంగా ఉండే యాంటీఆక్సిడెంట్, క్యాన్సర్ కారక ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటానికి ప్రసిద్ధి చెందింది. ఇది కొన్ని రకాల క్యాన్సర్ల నుండి బీట్‌రూట్ రక్షణ అందిస్తుంది. బీట్‌రూట్ రసం లో రోగ నిరోధక లక్షణాలు రక్తం మరియు ఎముక మజ్జ క్యాన్సర్‌ను నయం చేయడంలో కూడా సహాయపడతాయి. ఈ ప్రక్రియలో బెటాస్యానిన్ కూడా సహాయపడుతుంది. బీట్‌రూట్ కొన్ని రకాల క్యాన్సర్‌లకు చికిత్స చేయడానికి ఉపయోగించే మందులలో డోక్సోరోబిసిన్ ఒకటి.

డయాబెటిస్ చికిత్సలో సహాయపడుతుంది ఒక అధ్యయనంలో సగం కప్పు బీట్‌రూట్ రసం క్రమం తప్పకుండా తినేవారికి భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయి తగ్గుతుందని తేలింది. దానిలోని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు దీనికి కారణమవుతాయి. అధిక బరువు ఉన్నవారు కార్బోహైడ్రేట్లతో బీట్‌రూట్ రసాన్ని తీసుకునేప్పుడు కూడా ఇదే ప్రభావం కనిపిస్తుంది. ఈ వ్యక్తుల శరీరంలో ఇన్సులిన్ టాలరెన్స్ ఇతరులకన్నా ఎక్కువగా ఉందని గుర్తించబడింది. ఈ రసంలోని నైట్రేట్లు ముఖ్యంగా టైప్ – 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తాయి.

మీరు అంగస్తంభన నుండి బయటపడవచ్చు బీట్‌రూట్ రసం తీసుకోవడం వల్ల అంగస్తంభన ఏర్పడుతుందని అధికారికంగా ధృవీకరించబడలేదు. అయితే, ఈ రసం తీసుకున్న వారిలో చాలా మందికి ఇది ప్రయోజనం చేకూరుస్తుందని చెప్పారు. కొన్ని అధ్యయనాల ప్రకారం, దానిలోని నైట్రిక్ ఆమ్లం బలహీనతను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అంగస్తంభనకు అవసరమైన రక్తం మొత్తం. కొన్ని కారణాల వల్ల ఇది తక్కువ అందుబాటులో ఉండవచ్చు. నైట్రిక్ ఆమ్లం రక్త నాళాలను సడలించి రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. ఇది రక్తపోటును తగ్గించడం మరియు జననేంద్రియాలకు రక్త ప్రవాహాన్ని పెంచడం ద్వారా అంగస్తంభన ప్రమాదాన్ని తగ్గిస్తుంది. తేలికపాటి లోపానికి మరో ముఖ్యమైన అంశం సిజిఎంపి (సైక్లిక్ గ్వానోసిన్ మోనోఫాస్ఫేట్) అనే పోషకం. ఇది జననేంద్రియ నరాలను కూడా సడలించింది మరియు ఎక్కువ రక్త ప్రవాహానికి సహాయపడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం, నైట్రేట్ అధికంగా ఉండే ఆహార పదార్థాల వినియోగం (ఇవి జీర్ణక్రియలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మార్చబడతాయి) రక్తంలో సిజిఎంపిని పెంచుతుంది, తద్వారా అంగస్తంభన తగ్గుతుంది.

అథ్లెట్లు వారి ఫిట్‌నెస్‌ను పెంచుకోవచ్చు బీట్‌రూట్ రసం వినియోగం గుండె మరియు ప్రసరణ మరియు ఊపిరితిత్తులతో దగ్గరి సంబంధం కలిగి ఉన్నట్లు కనుగొనబడింది. ఈ రసం తీసుకోవడం వల్ల అథ్లెట్ల క్రీడా ఫలితాల్లో పెరుగుదల ఉంది. కొంతమంది రన్నర్లు వరుసగా పదిహేను రోజులుగా బీట్‌రూట్ జ్యూస్ తాగుతూ వారి దినచర్యను అభ్యసిస్తున్నారు. కానీ ఇది అతని ఇతర క్రీడా సామర్థ్యాలను ప్రభావితం చేయదని కూడా గుర్తించబడింది. శారీరక ఫిట్‌నెస్ పరీక్షను ప్రారంభించడానికి కొద్దిసేపటి ముందు బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల సామర్థ్యం పెరిగినట్లు మరో అధ్యయనం కనుగొంది. కానీ ఈ పరీక్ష ఒక్కసారి మాత్రమే జరిగింది.

మెదడకు రక్తప్రవాహం ఈ అంశంపై మరిన్ని పరిశోధనలు ఇంకా ధృవీకరించబడలేదు. అయినప్పటికీ, కొన్ని వనరుల ప్రకారం, మెదడుకు అధిక రక్త ప్రవాహం అదనపు పదార్థంగా తీసుకున్నప్పుడు అవరోధం మరియు ఇతర సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

కాలేయం యొక్క సామర్థ్యాన్ని పెంచండి బీట్రూట్ జ్యూస్ కాలేయంలో ఆల్కహాల్ లేని కొవ్వు నిల్వ ఉంటే దీన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. ఈ వాస్తవం జంతువులపై పరిశోధనలో మాత్రమే కనుగొనబడింది. మరొక అధ్యయనంలో, ఎలుకలకు అదనపు పదార్థంగా బీట్‌రూట్‌లో బీటాలిన్ కంటెంట్ ఇవ్వబడింది.

జుట్టుకు రంగు వేయడానికి కూడా ఉపయోగించవచ్చు. ఇది నేరుగా ఆరోగ్య ప్రయోజనం కాకపోవచ్చు, కానీ ఇది హెయిర్ డైగా ఉపయోగించడం ద్వారా హానికరమైన క కృత్రిమ రంగుల నుండి కాపాడుతుంది. బీట్‌రూట్‌ను ఎలా ఉపయోగించాలో మీకు తెలుసా? మీ రెగ్యులర్ హెయిర్ ఆయిల్ (కొబ్బరి నూనె వంటివి) మరియు బీట్‌రూట్ జ్యూస్‌లో సమాన కొలతతో తీసుకోండి. స్నానం చేసిన తర్వాత ఈ ద్రవాన్ని మీ జుట్టుకు రాయండి. తర్వాత తలకు ప్లాస్టిక్ హెయిర్ క్యాప్ ధరించండి. సుమారు గంటసేపు అలాగే ఉంచండి. తర్వాత ఒక గుడ్డతో తుడిచి ఆరబెట్టండి. మీరు బీట్‌రూట్‌ను ద్వేషిస్తున్నప్పటికీ, మీరు దాని లక్షణాల వల్ల తిరస్కరించలేరు. బీట్రూట్ మలబద్ధకానికి, ముఖ్యంగా బరువు తగ్గడానికి ఒక అద్భుతమైన ఔషధంగా పనిచేస్తుంది. కానీ ఈ లక్షణాలన్నీ దీనిని ఉపయోగించిన వ్యక్తులు చేసిన ప్రకటనలు మరియు ఇది సైన్స్ చేత నిరూపించబడలేదు. చికిత్సతో కొనసాగడానికి ముందు మీ వైద్యుడిని సంప్రదించండి. బీట్‌రూట్ రసం శక్తివంతమైన సమ్మేళనాలతో నిండి ఉంది.

బీట్‌రూట్ రసం ఎలా సేకరించాలి? అవసరమైన పదార్థాలు రెండు నుండి నాలుగు మధ్య తరహా బీట్‌రూట్‌లు. ఒక పాత్ర జ్యూసర్ బీట్‌రూట్‌లను బాగా కడగాలి. అవసరమైతే పొడి బట్టతో శుభ్రంగా తుడవండి. సున్నితంగాపై తొక్క తొలగించండి. బీట్‌రూట్‌ను చిన్న ముక్కలుగా చేసి జ్యూసర్‌లో వేయండి. మీకు నచ్చినంత నీరు మాత్రమే కలపండి. జ్యూసర్‌లో బాగా గ్రైండ్ చేయండి. ఈ రసాలను కంటైనర్‌లో భద్రపరుచుకోండి. ఈ రసాన్ని చల్లగా కూడా తీసుకోవచ్చు. రసం బాగా రుచిగా ఉండాలంటే సగం ఆపిల్ జోడించడం ద్వారా రుచికంగా తీసుకోవచ్చు. ఈ రసం రుచి కొద్దిగా వాసన లేకుండా ఉండటం వల్ల కొంచెం నిమ్మరసం కలపవచ్చు. ఈ రసాన్ని బీట్‌రూట్ గుజ్జుతో వడ్డించండి. ఇది మంచి మొత్తంలో కరగని ఫైబర్ కలిగి ఉంటుంది, ఇది మలబద్ధకాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్ యొక్క దుష్ప్రభావాలు అమ్రుతం కూడా అధికంగా తీసుకుంటే విషం అవుతుందన్న విషయం మనకు తెలిసిందే. అదేవిధంగా, బీట్‌రూట్ రసం వినియోగం పరిమితం చేయాలి.

దీని వల్ల దుష్ప్రభావాలు

బీటూరియా ఎదుర్కోవచ్చు బీటురియా మూత్రం యొక్క రంగు. ఈ రంగు బీట్‌రూట్‌లోని బీటాసైయానిన్ తరగతికి ఆపాదించబడింది. కానీ ఈ స్థితిలో తప్పు లేదు. మూత్రం యొక్క రంగు మారితే, రక్తం ఉందనే అనుమానాన్ని సృష్టించడం ఆందోళనకరంగా ఉంటుంది. అయినప్పటికీ, మూత్ర విసర్జనతో (రక్తహీనత ఉన్నవారిలో వంటివి) ఇతర సమస్యలు ఉంటే, మూత్రం రంగులో లేకుంటే బీట్‌రూట్ తీసుకోవడం భిన్నంగా ఉంటుంది. ఇది వైద్యులకు కూడా గందరగోళంగా ఉంటుంది. కాబట్టి మూత్రవిసర్జన సమయంలో బీట్‌రూట్ తీసుకోవడం లేదు. మిగతావన్నీ పరిమితం. మూత్రపిండాలలో రాళ్ల ప్రమాదాన్ని పెంచుతుంది బీట్‌రూట్‌లోని ఆక్సలేట్లు మూత్రపిండంలో రాళ్ల సంభావ్యతను పెంచుతాయి. అందువల్ల, బీట్‌రూట్ రసం అధిక మొత్తంలో ఆక్సలేట్ చేరడానికి దారితీస్తుంది మరియు మూత్రపిండంలో ఇప్పటికే ఉన్న చిన్న రాళ్లను పెద్దగా విస్తరిస్తుంది. మీకు కిడ్నీ వెనుక భాగంలో రాళ్ళు ఉంటే మీరు బీట్‌రూట్ తీసుకోనవసరం లేదు. రక్తపోటు చాలా తక్కువగా ఉంటుంది అధిక రక్తపోటు కంటే తక్కువ రక్తపోటు ఎక్కువ ప్రాణాంతకం! మీరు ఇప్పటికే అధిక రక్తపోటుకు మందులను తీసుకుంటుంటే, బీట్‌రూట్ తీసుకోవడం మీ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అందువల్ల, బీట్‌రూట్ తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. మీ డాక్టర్ మీ ఆహారం ఆధారంగా మందు లను సూచించవచ్చు. దీని గురించి తెలుసుకోండి బీట్‌రూట్ అద్భుతమైన ఆహారం అని ఖండించలేదు. దీనిని పచ్చిగా, వండిన, సలాడ్ గా తినవచ్చు మరియు వాఫ్ఫల్స్ కొరకు సైడ్ డిష్ గా వడ్డిస్తారు. దీన్ని రోజూ తినవచ్చు. ఉదయం, మధ్యాహ్నం మరియు సాయంత్రం ఎప్పుడైనా తినవచ్చు. ఇది దీర్ఘకాలిక వినియోగం కంటే అనేక ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తుంది. అయితే దీన్ని మోడరేట్ చేయడం ముఖ్యం. అలాగే, మూత్రపిండాల సమస్య ఉన్నవారికి బీట్‌రూట్ సిఫారసు చేయబడలేదు.

ఎల్ అండ్ టి నుంచి మెట్రో రైలు పూర్తి స్వాధీనం

- మెట్రో విస్తరణకు తొలగనున్న అడ్డంకులు
- స్వాధీన ప్రక్రియ పర్యవేక్షణకు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం
- మార్చి 31లోగా మెట్రో స్వాధీన ప్రక్రియ పూర్తికి నిర్ణయం
- డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్
- ఖమ్మం జిల్లాలో టీటీడీ నిర్మాణాలకు 20 ఎకరాలు
- మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు
- అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలకు భూ కేటాయింపులు
- మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

హైదరాబాద్,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే పక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు.. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించిన గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవే శ పెడతారు. దీనికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఇకపోతే మెట్రోకు సంబంధించ గత ఏడాది సూతప్రాయంగా జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్అండ్‌టీకి చెల్లించేలా.. రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకునేలా అవగాహనకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాతే స్వాధీన పక్రియ మొదలైంది. మెట్రో ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైళ్లు, ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలపై డీఎంఆర్‌సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎల్అండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో

File Photo

హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు గా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ది చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు లో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం , రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి. స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది. ఈ చర్చలో జనగణన వివరాలను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. రెండు దశల్లో జనగణన పక్రియ 2027 ఫిబ్రవరిలో రెండో దశ ప్రారంభం కానుంది. జనగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గంలో చర్చించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన జన గణన పక్రియను చేపట్టేందుకు ప్రభుత్వం కీలక ఆమోదం తెలిపింది. ఈ భారీ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సర్వసన్నద్ధమవుతోంది. ఈ సమావేశంలో ముఖ్యంగా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జరగాల్సిన తొలి విడత ఇండ్ల గణన అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు ఈ పక్రియకు సంబంధించిన ఏర్పాట్లను కేబినెట్‌కు వివరిస్తూ, మే 11వ తేదీన ఈ గణనను ప్రారంభించి జూన్ 9వ తేదీ వరకు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ హౌజ్ లిస్టింగ్ పక్రియ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశిరచిన 34 ప్రశ్నలతో కూడిన నమూనా పత్రాన్ని ప్రభుత్వం వినియోగించనుంది. క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించేందుకు సుమారు 84 వేల మంది ఎన్యుమ రేటర్లను, వారికి దిశానిర్దేశర చేసేందుకు నోడల్ ఆఫీసర్లను కలిపి మొత్తం 89 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను ఈ విధుల్లో భాగస్వాములను చేయనున్నారు. తొలి దశ విజయవంతంగా ముగిసిన తర్వాత, అసలైన రెండో దశ జన గణన పక్రియను వచ్చే ఏడాది అంటే 2027 ఫిబ్రవరిలో చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల అంచనాకు ఈ గణన ఎంతో కీలకం కానున్న నేపథ్యంలో, ఎలాంటి లోపాలు లేకుండా ఈ పక్రియను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన పక్రియలో పాలుపంచుకుంటారని తెలిపారు.

సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం కృషి

- వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు
- సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు
- కల్తీపాల మృతుల కుటుంబాలకు పదిలక్షల ఎక్స్‌గ్రేషియా
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ప్రకటన

అమరావతి, ఫిబ్రవరి 24 (ఆర్ఎన్ఎ): సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాజకీయంగా కూడా వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో సోమవారం సంక్షేమ బ్జడెట్ కేటాయింపులపై చర్చించారు. సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ఆటో కార్మికులు, మత్స్యకారులు, చేనేతలకు కూడా మేలు చేశామని తెలిపారు. నిత్యావసర సరకులు కూడా సక్రమంగా అందించేలా సాంకేతికత సాయం తీసుకున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. బడ్జెట్ కేటాయింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వివరించారు. స్వర్ణాంధ్ర – 2047 విజన్‌లో భాగంగా తలసరి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.54 లక్షలకు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. అంగన్‌వాడీ నుంచి స్కూళ్లు, కాలేజీల వరకూ మంచి విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పేద వర్గాల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించామని సీఎం చెప్పారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు. 10 లక్షల బంగారు కుటుంబాలను లక్షమంది మార్గదర్శకులు దత్తత తీసుకున్నారని వివరించారు. 'నిరంతరం పర్యవేక్షిస్తేనే ఏ కార్యక్రమమైనా ఫలితాలనిస్తుంది. అట్టడుగున ఉన్న పేదవర్గాలనూ ఆదుకునేలా పీ4 ప్రణాళికలు ఉన్నాయి. పూటగడవని పేదవారిని ఎలా పైకి తీసుకురావాలో అందరూ ఆలోచించాలి. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్దేశిరచారు. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే పేదరికం ఉండరాదు. 2024 ఎన్నికల్లో ఏకపక్షంగా కూటమికి 94 శాతం విజయం కట్టబెట్టారు. బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కమిషన్ వేశాం. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే సమయానికి రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బీసీ జాబితాలోని కొన్ని వర్గాలను ఎస్సీ, ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్లను కూడా పరిశీలిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. 'ఎస్సీ వర్గీకరణ తెచ్చి.. ఆ దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కింది. గిరిజనుల కోసం తెచ్చిన జీఓఎంఎస్ నంబర్–3ని సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ విషయంపై ఏం చేయాలో గిరిజన సంఘాల నుంచి అభిప్రాయలు సేకరించి ముందుకెళ్తాం. మైనార్టీ వర్గాలకు కూటమి ప్రభుత్వం రక్షణ కల్పించిందని సీఎం చెప్పారు. రాజమహేంద్రవరం లోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో స్థానికులు అస్వస్థతకు గురైన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటన చేశారు. ఈ ఘటన చాలా బాధాకరమన్నారు. లాలాచెరువు ప్రాంతంలో నలుగురు చనిపోయారని.. ఎనిమిది మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామన్నారు. వరలక్ష్మి డెయిరీకి చెందిన కల్తీ పాల వల్లే పలువురు అస్వస్థతకు గురైనట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయిందని పేర్కొన్నారు. సెక్షన్ 194 కింద బాధ్యులపై కేసు నమోదు చేశామన్నారు.

శ్రీకాకుళంలో డయేరియా కేసులు

అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి నారాయణ

అమరావతి,ఫిబ్రవరి24(ఆర్ఎన్ఎ): శ్రీకాకుళం జిల్లాలో డయేరియా కేసులు నమోదు కావడంపై రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెంటనే స్పందించారు. జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ , నగరపాలక సంస్థ కమిషనర్‌తో ఆయన ఫోన్ ద్వారా మాట్లాడి తాజా పరిస్థితిని సమీక్షించారు. డయేరియా ప్రబలడానికి ప్రధాన కారణాలు ఏంటి? కలుషిత నీరా లేదా ఇతర ఆహారపు అలవాట్లా? అనే కోణంలో తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వాంతులు, విరేచనాలతో ఆస్పత్రిలో చేరిన బాధితులకు ఎలాంటి లోటు లేకుండా మెరుగైన వైద్య సాయం అందించాలని మంత్రి నారాయణ సూచించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు మంత్రికి వివరించారు. వ్యాధి మరింత విస్తరించకుండా ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని, తాగునీటి నాణ్యతను తనిఖీ చేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు.

ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి..

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ , ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్ ప్రతినిధి): ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, హైదరాబాద్ నుంచి, ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎస్ఎస్ సి, ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు. పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో ఫిబ్రవరి 25 నుంచి, మార్చి 18 వరకు, 6652 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 6473 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, మొత్తం కలిపి 13125 విద్యార్థులు, 23 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి, ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి, 12.30 వరకు, 47 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 9758 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద, పరీక్షా పత్రాల తరలింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, విద్యార్థులకు సౌకర్యవంతమైన బెంచీలు, సరైన లైటింగ్, సిబ్బందితో కూడిన వైద్య శిబిరం, తదితర అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా, పరీక్షల సమయాలకు అనుగుణంగా బస్సులను నడపాలని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని వివరించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ దుకాణాలు మూసివేసి, బిఎన్ఎస్ సెక్షన్ 163 (సీఆర్పీసీ 144) అమలు చేయాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, పారదర్శకంగా పరీక్షలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డిఐఈఓ పరుశురాం, డిపివో శ్రీనివాస్, ఖజానా శాఖ అధికారి సరోజ, డిఎంహెచ్ఓ రాజేందర్, రవాణా శాఖ అధికారి దుర్గా ప్రసాద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రఘునందన్ రావుని విమర్శించే స్థాయి మీకు లేదు.

- రైల్వే బోర్డు మెంబర్ పుట్ట వంశీ ముదిరాజ్

దుబ్బాక, ఫిబ్రవరి 24 నేటి మనదేశమ్ కులం పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని రైల్వే బోర్డు మెంబర్ పుట్ట వంశి ముదిరాజ్ అన్నారు. మెదక్ ఎంపీ మాధవనెని రఘునందన్ రావు పై కులం పేరుతో విమర్శిస్తున్నందకు వ్యతిరేకంగా మంగళవారం దుబ్బాక పట్టణంలోని రాష్ట్ర బీసీ నాయకులు ఆధ్వర్యంలో శివాజీ విగ్రహం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల జరిగిన మున్సిపల్ పాలకవర్గంలో ఎక్స్ అఫీషియో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొని ఎక్స్ అఫీషియో ఓటును బిసి బిడ్డకే వేశారని అన్నారు.ముదిరాజ్ ల సామాజిక వర్గం అడ్డుపెట్టుకొని భూకబ్జా దందాలు,చేస్తూ మెదక్ ఎంపీ రఘునందన్ రావు పై విమర్శించడం సరికాదన్నారు. రఘునందన్ రావు ను విమర్శించిన, దిష్టిబొమ్మలు దహనం చేసిన ఊరుకునే ప్రసక్తి లేదని మండిపడ్డారు.నీలం మధు ముదిరాజ్ కు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ ల అభ్యున్నతికి ఏం కృషి చేసిందోతెలుపాలన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ సామాజికవర్గానికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదని, రాజకీయంగా, సంక్షేమ పరంగా నిర్లక్ష్యం చేస్తోందనే ఆరోపణలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, దేవుని ఉపేంద్ర ముదిరాజ్, అంజి ముదిరాజ్,సుంకోజీ ప్రవీణ్ కుమార్,నిహాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

హిందూ ముస్లింల చిహ్నమైన వేములవాడ ఆలయంలో ఉన్న దర్గాను తొలగించడం హే నమైన చర్య

వేములవాడ, ఫిబ్రవరి 24: నేటి మన దేశమ్ ప్రతినిధి వేములవాడలోని ప్రఖ్యాత దర్గాను కూల్చివేసిన అంశంపై ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ భారిస్తారు అసదుద్దీన్ ఓవైసీ గారి ఆదేశాల మేరకు వేములవాడ చేరుకొని స్థానికులనుంచి సమాచారాన్ని సేకరించి బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గారికి ఫోన్లో పూర్తిస్థాయిలో అంశాన్ని వివరించడం జరిగింది. దర్గాను గూర్చి వేయడం అమానుషమైన చర్యని హిందూ ముస్లింల ఐక్యతకు చిహ్నంగా ఉన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గత ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన హజరత్ తాజుద్దీన్ కాజా దర్గాను తొలగించి మరొకచోట నిర్మాణం చేయడం సరికాదన్నారు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్. ఎంఐఎం పార్టీకి సంబంధించిన సలుగురు కార్పొరేటర్ తో కలిసి వేములవాడలో పర్యటించిన గులాం అహ్మద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడారు.

"స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి.." లక్ష్యంగా ముందుకు

● గోదావరి పవిత్రను కాపాడే మొదటి ప్రయత్నం ఇది ● పరిశుభ్ర గోదావరి కోసం పార్టీలకు అతీతంగా ముందుకు రావాలి ● ఈనెల 27న పుష్కర ఏర్పాట్లపై ధర్మపురికి రానున్న కన్సల్టెన్సీ ప్రతినిధులు ● అన్ని వర్గాల ప్రజలు సలహాలు, సూచనలు ఇవ్వాలి ● రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ఫిబ్రవరి 24(నేటి మన దేశమ్ ప్రతినిధి):: గోదావరి నది పవిత్రతను కాపాడలనే లక్ష్యంతో 'స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి..' కార్యక్రమాన్ని తీసుకున్నామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తాము తీసుకున్న ఈ నిర్ణయానికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు సహకరించి గోదావరి పవిత్రతను కాపాడే బాధ్యతలో భాగస్వాములు కావాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపునిచ్చారు.ధర్మపురి మున్సిపాలిటీకి కొత్తగా ఎన్నికైన పాలకవర్గం ఆధ్వర్యంలో గోదావరి నది పవిత్రతను కాపాడే కార్యక్రమంలో భాగంగా 'స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి..' కార్యక్రమాన్ని మంగళవారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి గోదావరి తీరంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి క్షేత్రానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తున్నారని అన్నారు. ధర్మపురి పవిత్రత పెంపొందించడంతో పాటు గోదావరి పవిత్రత కాపాడాలని లక్ష్యంతో తాము 'స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి..' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. గోదావరి నది స్వచ్ఛతను కాపాడడానికి పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. గోదావరి పవిత్రత కోసం స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోలు ముందుకు వచ్చి ప్రతిరోజు స్వచ్ఛ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి కోరారు. ధర్మపురి లో పుట్టి పెరిగిన వారు ఇక్కడి రుణం తీర్చుకోవడానికి ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు పాల్గొనాలని మంత్రి కోరారు.గోదావరి నది పవిత్రతను కాపాడడానికి భక్తులు సైతం సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. భక్తులు తమ వెంట తీసుకువచ్చిన పాత బట్టలు ఇతర వస్తువులు సూచించిన ప్రదేశాల్లో వేయాలని గోదావరి నీటిలో వేయడం వలన నది కలుషితం అవుతుందని మంత్రి అన్నారు.2027 జూన్ లో జరిగే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఇప్పటి నుండి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురిలో చేపట్టే అభివృద్ధి పనుల అంచనాలు తయారు చేయడానికి ఈనెల 27 న ప్రభుత్వం నియమించిన కన్సల్టెన్సీ ప్రతినిధులు వస్తున్నారని మంత్రి తెలిపారు.ధర్మపురి పట్టణ ప్రజలు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అనేక సంవత్సరాలుగా ధర్మపురి బ్రాహ్మణులు, అగ్రహారం పెద్దలు తమ అమూల్యమైన సలహా సలహాలు, సూచనలు అందించాలని మంత్రి కోరారు.ధర్మపురి పట్టణంలో మిగిలి ఉన్న డ్రైనేజీ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ధర్మపురి లోని డంపింగ్ యార్డ్ సమస్యకు ఒక పరిష్కారం త్వరలోనే చూపిస్తామని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.అనంతరం ధర్మపురి మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి మాట్లాడుతూ మంత్రి అందించిన స్ఫూర్తితోనే తాము 'స్వచ్ఛ ధర్మపురి.. స్వచ్ఛ గోదావరి..' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. మొదటి రోజు సుమారు 100 మంది స్వచ్ఛందంగా

తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారని ఆమె తెలిపారు. స్వచ్ఛ గోదావరి కార్యక్రమాన్ని మంత్రి సహకారంతో 365 రోజులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రామన్న, ధర్మపురి ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, మున్సిపల్ కమిషనర్, ధర్మపురి తహసీల్దార్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కళాశాల భూములు కాపాడటంలో కీలక పాత్ర విద్యార్థి సంఘాలదే

కళాశాల భూముల ను పక్కదారి పట్టించింది ఆనాటి కమిటీ సభ్యులే
ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములలో ఉన్న ప్రైవేటు పాఠశాల కళాశాల భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కళాశాల వసతి గృహాలుగా మార్చాలి.
రాజకీయాలు మానుకొని కామారెడ్డి ని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలి..
అరోరా ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించిన పూర్తి బాధ్యత ఎమ్మెల్యే దే
విద్యార్థి సంఘాలు డిమాండ్

కామారెడ్డ్,ఫిబ్రవరి 24.(నేటి మనదేశమ్ ప్రతినిధి)ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తులను రైతుల నుండి సేకరించి కామారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ ని ఏర్పాటు చేసి 264 ఎకరాల భూమిని విద్య అవసరాల కోసం అప్పగిస్తే కొన్ని భూములను విద్య కోసం కాకుండా ఎఫ్సిఐ గోడౌన్లకు,పోలీస్ స్టేషన్, స్టేడియం,దూరదర్శన్ కేంద్రాలకు కొద్దిమంది ప్రైవేట్ పాఠశాలలకు కళాశాలలకు ఇవ్వడం జరిగిందని ఆనాటి సెక్రటరీ రాజిరెడ్డి కమిటీ సభ్యులు కలిసి పక్కదారి పట్టించారని అన్నారు. దానివల్లే విద్యార్థులు ఉద్యమం ఏర్పడి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించారని

అన్నారు. 2015 లో కామారెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ రద్దు చేస్తూ ఆనాటి ప్రభుత్వానికి తీర్మానం చేసి పంపడం జరిగింది. కానీ ఆ సొసైటీ పేరు పైన 2018 లో రద్దయిన సొసైటీ పేరుతో రెండు ఎకరాల రెండు గుంటలు శిశు మందిర్ పాఠశాలకు ఎలా లీజ్ కి ఇచ్చారని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతి లేకుండా శిశు మందిర్ భవనాన్ని నిర్మాణం చేస్తే స్థానిక ఎమ్మెల్యే దాని పైన చర్యలు తీసుకోవాల్సి పోయి కబ్జాలకు పాల్పడుతున్న వారి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించడం దేనికి నిదర్శనమని అన్నారు. అరోరా ఇంజనీరింగ్ కళాశాల సంబంధించిన పూర్తి బాధిత ఎమ్మెల్యే దే అని అన్నారు.ఎమ్మెల్యే తన మాటలతోనే నిరుద్యోగులను విద్యార్థులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వెంటనే డిగ్రీ కళాశాల పరిధిలో ఉన్న ప్రైవేట్ పాఠశాల, కళాశాలలను స్వాధీనం చేసుకొని విద్యార్థులకు వసతి గృహాలుగా ఏర్పాటు చేయాలని అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి కామారెడ్డిని ఎడ్యుకేషన్ హబ్ గా మార్చాలని ఇంజనీరింగ్, లా, నర్సింగ్, పాలిటెక్నిక్, ఐటిఐ ,మహిళా డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్యే రమణారెడ్డి మీకు చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డికి కేంద్రీయ విశ్వవిద్యాలయం తేవాలన్నారు. కళాశాల భూముల జోలికి వస్తే ఎంతటి రాజకీయ నాయకుల కైనా గుణపాఠం తప్పదు అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలు,బివియం రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదం అరుణ్ కుమార్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబల లక్ష్మణ్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సురేష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, జివీఎస్ జిల్లా అధ్యక్షులు వినోద్ నాయకులు బుల్లెట్, అనిల్,రాహుల్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ భద్రత కోసం హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా
- హెల్మెట్ ధరించిన వారికి పుష్పాలు... లేనివారికి హెల్మెట్ పంపిణీ

పెద్దపల్లి ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రతి నెల చివరి వారం నిర్వహించే "అరైవ్--అలైవ్" రెండవ విడత కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మున్సిపల్ టీ జంక్షన్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తూ "అరైవ్--అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరై,రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమని ప్రజలకు, వాహనదారులకు వివరించారు. హెల్మెట్ ధరించి వచ్చిన వాహనదారులకు పుష్పాలు అందించి అభినందించారు. అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారికి హెల్మెట్‌లు పంపిణీ చేసి, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సీపీ మాట్లాడుతూ పోలీసులు హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే చలాన్ విధిస్తారని తెలిపారు. అయితే చలాన్ వల్ల పోలీసులకు లాభనష్టం ఏమీ ఉండదని, కానీ హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల ప్రమాదం జరిగితే గాయాలు గానీ,ప్రాణ నష్టం గానీ కలిగి మీకూ,మీ కుటుంబానికీ తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఇంటి నుంచి వాహనంతో బయటకు వచ్చిన ప్రతిసారి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్‌ను సరిగా ధరించి,సేఫ్టీ లాక్ బిగించి వాహనం నడపాలని తెలిపారు. మీ బంధువులు, స్నేహితులు లేదా పరిచయస్తులు ఎవరైనా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తే వారికి కూడా హెల్మెట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని తెలియజేయాలని కోరారు. ప్రాణ భద్రత కోసం ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సీపీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, వన్‌టౌన్ ఎస్సైరమేష్ రాముని, ట్రాఫిక్ ఎస్సై హరిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు ధర్మాజీపేట పాఠశాల విద్యార్థులు ఎంపిక

– దుబ్బాక, ఫిబ్రవరి 24 నేటి మనదేశమ్ సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ధర్మాజీ పేట ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వి శైలజ తెలిపారు. ఈనెల 12 న సిద్ధిపేటలో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన జీడిపల్లి అభినవ్, మాచవేణి ప్రణయ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు . ఈనెల 20వ తేదీ నుండి హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో వీరు పాల్గొని, సెమీ ఫైనల్ కి వెళ్లారు . ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మాజీపేట విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రవీందర్, మండల విద్యాధికారి జోగు ప్రభుదాసు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు మహమ్మద్ సాదత్ అలీ, పల్లె శ్రీనివాస్ గౌడ్ , కె. వెంకట కృష్ణమాచారి, ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కె .శ్రీకాంత్, పి. బాలకృష్ణ, ఆర్. పద్మావతి , యం. అశోక్, ఎస్. దినేష్, సిహెచ్. చంద్రశేఖర్ , బి. రాజేందర్, ఏ.రేణుక మరియు సి ఆర్ పి టి.నవీన్ కుమార్ అభినందించారు.

ముఖ్యమంత్రి ని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఫిబ్రవరి 24: నేటి మన దేశమ్ ప్రతినిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్ ఆది శ్రీనివాస్‌ను అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఆకర్షితులై ఆశీర్వాదం అందించారని విప్ పేర్కొన్నారు.అదేవిధంగా, వేములవాడ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విప్ ముఖ్యమంత్రిని కోరారు.

Truhome FINANCE

ట్రూహోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
ప్రధాన కార్యాలయము: లెవెల్-3, వాకర్ట్ టవర్స్, ఈస్ట్‌వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా(ఈస్ట్), ముంబాయి-400 051,
Tel : 1800 102 4345. వెబ్‌సైట్ : http://www.truhomefinance.in
రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీనివాస టవర్, 1వ అంతస్తు, డోరు నెం.5, పాత నెం.11, 2వ లేను, సెనటోప్ రోడ్డు, అల్వార్‌పేట, తేనాంపేట చెన్నై-600018.

అపెండిక్స్- IV-A [రూల్ 8(6)కు ఉన్న ప్రావిజన్ చూడండి] స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు నోటీస్

సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 (పేర్కొన్న చట్టం) మరియు నియమం 8(6) సెక్యూరిటీవడ్డీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 (పేర్కొన్న నియమాలు) అనుసరించి ఈ క్రింద వివరించిన స్థిర ఆస్తులను విక్రయించుట కొరకు ఈ-వేలం విక్రయ నోటీస్. సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకముగా రుణగ్రహీతలకు/తనఖాదారులకు మరియు హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా ఈ క్రింద వివరించబడిన ఆస్తులు ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇదివరలో శ్రీరామ్ హౌసింగ్‌ఫైనాన్స్ లిమిటెడ్) వారికి తనఖా పెట్టబడినవి/చార్జ్ చేబడినవి. ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి గారు సదరు ఆస్తులను భౌతికంగా స్వాధీనపరుచుకొన్నారు. కావున వాటిని "ఉన్నవి ఉన్నట్లు", "ఎలా ఉంటే అలా" మరియు "అక్కడ ఏమి ఉన్నా గాని" అనే పద్ధతిలో ట్రూహెూమ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు పబ్లికలో పేర్కొన్న సదరు రుణగ్రహీతలు/తనఖాదారులు మరియు హామీదారులు నుండి బాకీ ఉన్న సొమ్మును రికవరీ చేసుకొనుటకు తేది **02-04-2026** న ఉ॥ 11-00 గం॥ నుండి 1-00 గం॥ మధ్య ఈ-వేలం ద్వారా అమ్మకం చేస్తున్నారు. కావున రుణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియచేయునది ఏమనగా, బాకీ ఉన్న సొమ్ము, స్థిర ఆస్తుల యొక్క క్లుప్త వివరణ మరియు ఆస్తులపై ఉన్న భారాలు, స్వాధీన విధానము, రిజర్వ్‌ధర మరియు ధరావతు సొమ్ము, వేలం జరిపే తేది మరియు సమయము ఈ క్రింద ఇవ్వబడినవి.

రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/హామీదారులు/ తనఖాదారుల పేర్లు	డిమాండ్ నోటీసు తేది మరియు రికవరీ మొత్తం	రిజర్వు ధర(రూ.) & బిడ్ ఇంక్రిమెంట్	వేలం తేది & సమయం	సంప్రదించవలసిన వ్యక్తి (ఎఒ మరియు డిస్కిజల్ టీమ్)
1. శ్రీ కాకి రామగిరి, తండ్రి: శ్రీ కాకి సూర్యనారాయణ 2. శ్రీ కాకి శివరామ్, తండ్రి: శ్రీ కాకి రామగిరి 3. శ్రీమతి కాకి జయలక్ష్మి, భర్త: శ్రీ కాకి శివరామ్ మీరందరి నివాసం: డోర్ నం. 8-7-12-763, సాయి కాలనీ, మధు బాన్ కాలనీ, జి.హెచ్.ఎం.సి మార్కెట్ సమీపంలో, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం -500077 లోన్ ఖాతా నం:SLPHHMGR0000561 స్వాధీనత తేది & విధానం 23 ఫిబ్రవరి 2026 భౌతిక స్వాధీనత ఇతర తాకట్టు వివరాలు తెలియదు	డిమాండ్ నోటీసు తేదీ: 19-12-2025 డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 89,38,160/- (ఎనభై తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల నూట అరవై మాత్రమే) 31-12-2025 నాటికి, లోన్ ఖాతా నంబర్ SLPHHMGR0000561	రూ. 68,00,000/- (అరవై ఎనిమిది లక్షలు మాత్రమే) బిడ్ ఇంక్రిమెంట్ రూ. 10,000/- (పదివేల రూపాయలు మాత్రమే) మరియు ఇతర అనేకములు ధరావతు సొమ్ము, ఐపు (ఇయమ్‌డి) (రూ.) రూ. 6,80,000/- (ఆరు లక్షల ఎనభై వేలు మాత్రమే) ఇయమ్‌డి సమర్పించుటకు చివరి తేది 31 మార్చి, 2026 సమయం ఉ॥ 10 నుండి సా॥ 05.00 వరకు	02 మార్చి 2026 వేలం సమయం: ఉదయం 11.00 గం.ల నుండి మధ్యాహ్నం 01:00 గం.	శ్రీ సతీష్ & అంజిబాబు మొబైల్:9849225412 & 9966365296 ఆస్థిని పరిశీలించుకొనుటకు తేది: 30-మార్చి-2026

ఆస్థి వివరాలు

మున్సిపల్ నం. 8-7-12/763 (పిటిఐన్ నం. 1060836630) కలిగిన ఇల్లు, ప్లాట్ నం. 763/ఎ/భాగం (పశ్చిమ భాగం) లో, సర్వే నం. 156/1 లో, మొత్తం విస్తీర్ణం 150.00 చదరపు గజాలు (అంటే 125.4 చదరపు మీటర్లు), నిర్మాణ విస్తీర్ణం 1350.00 చదరపు అడుగులు, ఆర్.సి.సి. నిర్మాణంతో, "టి.ఎన్.జి.ఓస్ కాలనీ", మైలార్‌దేవ్‌పల్లి గ్రామం, జి.హెచ్.ఎం.సి పరిధిలో, రాజేంద్రనగర్ సర్కిల్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆస్తి, దాని సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: ప్లాట్ నం. 772/ఎ మరియు 772/బి, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రహదారి, తూర్పు: ప్లాట్ నం. 763/ఎ/భాగం (తూర్పు భాగం) లో గృహ నం. 8-7-12/10/4, పడమర: ప్లాట్ నం. 764/ఎ
ఈ ఆస్తి రాజేంద్రనగర్ ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రంగారెడ్డి రిజిస్ట్రేషన్ జిల్లాలో ఉన్న "సురక్షా పారడైజ్-ఫేజ్-1" అపార్ట్‌మెంట్‌కు సంబంధించినది. ఇందులో మొత్తం 1016 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (780 చదరపు అడుగులు ప్లింత్ ఏరియా, 136 చదరపు అడుగులు సాధారణ ప్రాంతం , 100 చదరపు అడుగులు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్

దురంధర్ టీమ్ భలే స్ట్రోక్ ఇచ్చింది

ప్రాణానికి ప్రాణం అనేది పాత సామెత. స్ట్రోకుకు స్ట్రోకు కొత్త ట్రెండ్. ఇటీవలే ఒక ఇంటర్నేషనల్ మ్యాగజైన్ కు చెందిన ఇండియన్ ఎడిషన్ అవార్డుల ఫంక్షన్ నిర్వహించింది. దానికి బాలీవుడ్ నుంచి బడా సెలబ్రిటీలు హాజరయ్యారు. సదరు బ్రాండ్ పవర్ అలాంటిది. కానీ దురంధర్ బృందం నుంచి ఒక్కరు రాలేదు. పన్నెండు వందల కోట్లకు పైగా వసూలు చేసి, ఎనభై రోజులకు దగ్గరవుతున్నా, ఇంకా థియేటర్లలో ఆడుతున్న అరుదైన మూవీగా, యాంకర్ గొప్పగా ప్రశంసిస్తూ అవార్డును తీసుకోవాల్సిందిగా కోరుతూ అనౌన్స్ మెంట్ ఇచ్చింది. తీరా చూస్తే అక్కడ ఎవరు లేరు. హీరో నుంచి దర్శకుడి దాకా అందరూ ఆబ్సెంట్. ఎందుకయ్యా అంటే దురంధర్ మీద నెగటివ్ రివ్యూ ఇచ్చి దీన్నో యాంటీ పాకిస్థాన్ కంటెంట్ గా వర్ణించిన రివ్యూయర్ సదరు మ్యాగజైన్ ఎడిటర్ కాబట్టి. రిలీజ్ టైంలో ఆవిడ సమీక్ష మీద తీవ్ర విమర్శలు రావడంతో ఆ వీడియోని యూట్యూబ్ నుంచి తొలగించడం అప్పట్లో సంచలనం రేకెత్తించింది. అనలిస్ట్ గా చాలా పేరున్న ఆమెకు అదో బ్లాక్ స్పాట్ లా మిగిలిపోయింది. కట్ చేస్తే ఇప్పుడు వాళ్లే స్వయంగా అవార్డు ఇస్తామని చెప్పినా దురంధర్ టీం రాకుండా ఝలక్ ఇచ్చింది. సినిమా బాలేదని చెప్పడం తప్పు కాదు. అది వ్యక్తిగత అభిప్రాయం. కానీ శత్రుదేశానికి మద్దతనిపించేలా కామెంట్స్ చేయడం చాలా మందికి నచ్చలేదు. ఇప్పుడీ వీడియో ఎక్స్ లో బాగా వైరల్ అవుతోంది. దీని సంగతి అలా ఉంచితే దురంధర్ టీమ్ చాలా ఒత్తిడిలో ఉంది. మార్చి 19 విడుదల తేదీ ఎంతో దూరంలో లేకపోవడంతో పోస్ట్ ప్రొడక్షన్ పరుగులు పెట్టిస్తూ ప్రమోషన్లను ప్లాన్ చేసుకొంటోంది. ముఖ్యంగా పోటీలో ఉన్న టాక్సిక్ ఎంతో అడ్వాన్స్ గా స్క్రీన్లను బ్లాక్ చేసుకునే పనిలో ఉండటంతో దురంధర్ 2 సైతం పరుగులు పెట్టాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ ఏడాది అతి పెద్ద ఓపెనింగ్స్ తెచ్చుకునే అవకాశాలు ఉన్న రెండు సినిమాలు ఇలా పరస్పరం తలపడటం గురించి ట్రేడ్ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎవరైనా వెనక్కు తగ్గే అవకాశాలు నూటికి నూరు శాతం లేవు.

రోమియో రక్తంలో ఏం చూపించబోతున్నారు

న్యాచురల్ స్టార్ నాని తన ఇమేజ్ ని ఏ దిశగా తీసుకెళ్తున్నాడో ప్రేక్షకులకు పూర్తి క్లారిటీ వచ్చేస్తోంది. దసరాతో తెచ్చుకున్న మార్కెట్ ని సరిపోదా శనివారం, హిట్ 3తో బలపరుచుకుని ఆగస్ట్ లో రిలీజయ్యే ది ప్యారడైజ్ తో దాన్ని పీక్స్ కు తీసుకెళ్తాడనే నమ్మకం ఫ్యాన్స్ లో పూర్తిగా ఉంది. ఇదిలా ఉండగా దీని తర్వాత చేయబోయే మూవీ అఫీషియల్ అనౌన్స్ మెంట్ వచ్చేసింది. ఓజి ఫేమ్ సుజిత్ దర్శకత్వంలో రూపొందబోయే మూవీకి బ్లడీ రోమియో టైటిల్ ఫిక్సైయిపోయింది. ఇది గతంలో లీకైన న్యూస్ అయినప్పటికీ ఫైనల్ గా అధికారిక ముద్ర పడింది. ఇవాళ నాని బర్త్ డేకి చిన్న యానిమేషన్ టీజర్ వదిలారు. హీరో క్యారెక్టరైజేషన్ ఎలా ఉండబోతోందో వేరే ఆర్టిస్టుల వాయిస్ ఓవర్ ద్వారా వినిపించారు. అదిరిరిపోయే వంటకు దినుసులు ఎంత ముఖ్యమో వాటిని అద్భుతంగా వాడే చెఫ్ కూడా అంతే అవసరం. అలాగే శత్రువులను తుదముట్టించి మాఫియా సామ్రాజ్యాన్ని చేజిక్కించుకోవాలనుకునే వాళ్లకు తెగించే మనస్తత్వం, అడ్డొస్తే చంపిపారేసే క్రూరత్వం ఉండాలి. అలాంటి చేయి తిరిగిన వంటగాడే రోమియో. పేరుకి తగ్గట్టే ఇతనికో ప్రేమకథ కూడా ఉంటుంది. విజువల్స్ లో కిచెన్, సిలిండర్, దానికి బాంబు కట్టడం, రోమియో నాన్ వెజ్ వండటం, బిల్డింగ్ బ్లాస్ట్ అయితే అతనొక్కడే బయటికి రావడం ఇవన్నీ కార్టూన్ స్టైల్ లో చూపించారు. మొత్తానికి రోమియో రక్తంలో హింస బాగానే ఉండబోతోంది. గ్యాంగ్ స్టర్ అని స్పష్టంగా చెప్పేశారు కాబట్టి మరో ఓజి లాంటి కంటెంట్ తో సుజిత్ ఏదో మేజిక్ చేయడానికి రెడీ కాబోతున్నారు. వేసవి నుంచి షూటింగ్ ప్రారంభించబోతున్నారు. ప్రవీణ్ వైరా దీనికి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చగా ఈ కాన్సెప్ట్ మీద పెద్ద టీమే వర్క్ చేసింది. వెంకట్ బోయిన్ పల్లి నిర్మాతగా వ్యవహరించే ఈ మూవీ హీరోయిన్, టెక్నికల్ టీమ్ తదితర వివరాలు వెల్లడించాల్సి ఉంది. దసరా, హిట్ 3 ది థర్డ్ కేస్, సరిపోదా శనివారం, ప్యారడైజ్ ఇలా లైనప్ మొత్తాన్ని ఇంటెన్స్ డ్రామాలతో నింపేస్తున్న నాని బ్లడీ రోమియోతో దాన్ని నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లబోతున్నాడు.



చరణ్‌పై మచ్చ పడనివ్వని అల్లు శిరీష్

మెగా, అల్లు బంధం మీద ఎప్పటికప్పుడు రకరకాల ఊహాగానాలు, అనుమానాలు వస్తూనే ఉంటాయి. ఇరు కుటుంబాల మధ్య సంబంధాలు ఒకప్పట్లా లేవంటూ సోషల్ మీడియాలో అభిమానులు తెగ చర్చించుకుంటూ ఉంటారు. కానీ సినిమా సంబంధిత విషయాలు ఎలా ఉన్నా కుటుంబ పరంగా కలవాల్సిన సందర్భాలు వచ్చినపుడు.. ఎంతో అన్యోన్యంగానే వ్యవహరిస్తుంటారు ఇరు కుటుంబాల సభ్యులు. అల్లు వారి కుటుంబంలో మార్చి 6న ఒక శుభకార్యం జరగనున్న సంగతి తెలిసిందే. అల్లు అరవింద్ చిన్న కొడుకు శిరీష్ ఆ రోజే ఒక ఇంటివాడు కాబోతున్నాడు. గత కొన్ని రోజులుగా పెళ్లి పనులు జోరుగా జరుగుతున్నాయి. ఓవైపు శుభలేఖలు పంచుతున్నారు. ఇంకోవైపు సంబరాలు జరుగుతున్నాయి. అల్లు బ్రదర్స్ కలిసి ఇటీవలే కుటుంబ సభ్యులు, సన్నిహితులకు గ్రాండ్ పార్టీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ పార్టీలో రామ్ చరణ్ సైతం పాల్గొన్నాడు. ఐతే ఏటా ఈ సమయంలో చరణ్ స్వామి మాల వేస్తాడన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు కూడా మాలలో ఉండే పార్టీకి హాజరయ్యాడు. ఐతే అందరూ మద్యం తాగే పార్టీకి స్వామి మాల వేసుకున్న చరణ్ ఎలా వచ్చేడనే ప్రశ్నలు సామాజిక మాధ్యమాల్లో తలెత్తుతున్నాయి. ఇన్‌స్టాలో తాజాగా ఒక నెటిజన్ "చరణ్ స్వామి" అంటూ ఒక కామెంట్ పెట్టాడు. ఐతే స్వామి మాల వేసుకుని పార్టీలో పాల్గొన్నాడని చరణ్ మీద ఎక్కడ అపవాదు పడుతుందో అని అల్లు శిరీష్ ఈ కామెంట్ మీద వెంటనే స్పందించాడు. తమలో ఎవ్వరూ ఆల్కహాల్ ముట్టకముందే చరణ్ స్వామి ఈ పార్టీకి వచ్చాడని.. తమను విష్ చేసి అక్కడి నుంచి వెళ్లిపోయాడని.. అయ్యప్పస్వామి పట్ల తన ప్రేమ, నిబద్ధత వేరని వ్యాఖ్యానించాడు. చరణ్ మీద ఎలాంటి అపవాదు పడకుండా జాగ్రత్త పడ్డ శిరీష్ మీద మెగా, అల్లు ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయం అయిన నయనికను మార్చి 6న హైదరాబాద్‌లో పెళ్లాడబోతున్నాడు శిరీష్.

బిజినెస్ న్యూస్

గేమింగ్ లవర్స్ కోసం ఐకూ కొత్త ఫోన్.. ఊహించని ధరకు 15R

గేమింగ్ లవర్స్ ఎక్కువగా ఇష్టపడే ఐకూ బ్రాండ్ నుంచి మరో కొత్త స్మార్ట్‌ఫోన్ లాంచ్ అయ్యింది. ఐకూ 15 సిరీస్‌లో ఐకూ 15=ను దేశీయ మార్కెట్‌లోకి విడుదల చేసింది. స్నాప్‌డ్రాగన్ 8 జన్ 5 ప్రాసెసర్, 7,600 ఎంఏహెచ్ బిగ్ బ్యాటరీతో ఈ ఫోన్‌ను తీసుకురావడం గమనార్హం. ఫ్లాగ్‌షిప్ ఫీచర్లతో తీసుకొచ్చిన ఈ ఫోన్ ధర, ఇతర వివరాలు ఇప్పుడు చూద్దాం.. ఐూూ 15= ంజూవఎఱటఱ-ఎ్ఱఱశీఅం: ఐకూ 15ఆర్ ఆండ్రాయిడ్ 16తో కూడిన ఆరిజిన్ ఓఎస్ 6తో పనిచేస్తుంది. దీనికి నాలుగేళ్లు ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, ఆరేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ ఇస్తామని కంపెనీ హామీ ఇస్తోంది. 6.59 అంగుళాల 1.5ఖ అమోలెడ్ డిస్‌ప్లే, 120ఽఓ రిఫ్రెష్ రేటుతో వస్తోంది. 5000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉంది. హెచ్‌డీఆర్ 10 సర్టిఫికేషన్, గేమింగ్ సమయంలో 144 ఽఓ రిఫ్రెష్ రేటుతో ఈ ఫోన్ పనిచేస్తుంది. ఇందులో స్నాప్‌డ్రాగన్ జన్ ఎస్5 ప్రాసెసర్ అమర్చారు. వెనుకవైపు 50 ఎంపీ సోనీ ఎల్‌వైటీ 700వీ ప్రధాన కెమెరా ఇచ్చారు. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో వస్తోంది. 8 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఉంది. ముందు వైపు 32 ఎంపీ కెమెరా ఇచ్చారు. వైఫై 7, బ్లూటూత్ 6, టైప్-సీ పోర్ట్, ఐపీ68, ఐపీ 69 రేటింగ్‌తో వస్తోంది. ఇందులో 7,600 ఎంఏహెచ్ బ్యాటరీ 100ఔ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం ఉంది. ఐూూ 15= జూతీఱఎవ: ధర విషయానికొస్తే.. ఐకూ 15ఆర్ మూడు స్టోరేజీ వేరియంట్లలో లభ్యమవుతుంది. దీని ధర రూ.50 వేల పైనే ఉంటుందని ఊహించినప్పటికీ.. అంతకంటే తక్కువ ధరకే తీసుకురావడం గమనార్హం. 8జీబీం 256జీబీ వేరియంట్ ధర రూ.44,999గా కంపెనీ నిర్ణయించింది. 12జీబీం 256జీబీ వేరియంట్ రూ.47,999, 12జీబీం 512జీబీ వేరియంట్ రూ.52,999గా నిర్ణయించారు. డార్క్ నైట్, ట్రయంఫ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. అమెజాన్, ఐకూ ఇండియా, వివో రిటైల్ స్టోర్లలో నేటి నుంచి బుకింగ్స్ స్వీకరిస్తున్నారు. మార్చి 3 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్‌కార్డ్/డెబిట్ కార్డు కొనుగోళ్లపై రూ.4వేలు డిస్కౌంట్ పొందొచ్చు. రూ.1899 విలువ చేసే ఐకూ/వివో టీడబ్ల్యూఎస్‌ను ఉచితంగా అందిస్తున్నారు.

భారీ నష్టాల్లో సూచీలు: సెన్సెక్స్ 1069 పాయింట్లు డౌన్.. కారణాలు ఇవే

దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, కొత్త ఏఐ టూల్స్ మదుపర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. ముఖ్యంగా ఐటీ, ఆటో స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సెన్సెక్స్ ఓ దశలో 1300 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 25,450 దిగువకు చేరాయి. మదుపర్ల సంపద రూ.3 లక్షల కోట్ల సంపద ఆవిరైంది. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.466 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,052.54 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,294.66) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,934.73 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1068.74 పాయింట్ల నష్టంతో 82,225.92 వద్ద ముగిసింది. నిఫ్టీ 288.35 పాయింట్ల నష్టంతో 25,424.65 స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.95గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎటర్నల్, ఇన్ఫోసిస్, టీసీఎస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎన్టీపీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టైటాన్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.38 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 5173 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ప్రముఖ ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్ క్లాడ్ కోడ్ అనే కొత్త టూల్‌ను విడుదల చేసింది. దీనిద్వారా పాతకాలపు ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ అయిన జూడీూా కోడ్‌ను చాలా వేగంగా, తక్కువ ఖర్చుతో ఆధునీకరించవచ్చని ఆ సంస్థ తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా బ్యాంకులు, ప్రభుత్వాలు, ఇన్సూరెన్స్ సంస్థలు వాడే ఐబీఎం మెయిన్‌ఫ్రేమ్ కంప్యూటర్లలో అత్యధికంగా ఈ లాంగ్వేజ్‌నే ఉపయోగిస్తారు. ఈ సిస్టమ్స్‌ను అప్‌డేట్ చేయడం ఐబీఎంకు ఒక ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. ఆంత్రోపిక్ ప్రకటన వల్ల ఐబీఎం వ్యాపారంపై ప్రభావం పడుతుందన్న ఆందోళన వ్యక్తమైంది. దీంతో ఒక్కరోజే ఆ కంపెనీ షేర్లు 13 శాతానికి పైగా కుంగాయి. 26 ఏళ్లలో ఎన్నడూ లేని స్థాయిలో ఐబీఎం నష్టాన్ని చవిచూసింది. ఐటీ రంగంలో వస్తున్న ఈ మార్పులు భారతీయ ఐటీ కంపెనీలపైనా ప్రభావం పడింది. ఐటీ దిగ్గజాలైన ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. సుంకాల విషయంలో అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అలుసుగా తీసుకుని ఏ దేశమైనా ఆటలాడాలని చూస్తే భారీ టారిఫ్‌లు విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో మరోసారి టారిఫ్ భయాలు నెలకొన్నాయి. అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ భయాలు కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి.

ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంకు మోసం కేసు.. 24 గంటల్లో నిధులు వెనక్కి

చండీగఢ్: ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ చండీగఢ్ శాఖలో చోటుచేసుకున్న మోసం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రభుత్వానికి చెందిన రూ.556 కోట్ల నిధులు రికవరీ అయినట్లు హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ మంగళవారం వెల్లడించారు. రూ.22 కోట్ల వడ్డీ సహా దాదాపు రూ.556 కోట్ల నిధులు 24 గంటల్లో వెనక్కి వచ్చినట్లు అసెంబ్లీ సాక్షిగా సీఎం వెల్లడించారు. చండీగఢ్ శాఖలోని మధ్య, చిన్నస్థాయి ఉద్యోగులు కలిసి ఈ మోసానికి పాల్పడినట్లు బ్యాంకు తెలిపిందని సైనీ పేర్కొన్నారు. ఈ మోసానికి పాల్పడింది ప్రైవేటు వ్యక్తి అయినా, ప్రభుత్వ ఉద్యోగి అయినా సహించేది లేదన్నారు. హరియాణా ప్రభుత్వానికి చెందిన బ్యాంకు ఖాతాల నుంచి రూ.590 కోట్ల మేర మోసానికి గురైనట్లు బ్యాంక్ ఆదివారం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో దర్యాప్తునకు ఏసీబీని ఆదేశించినట్లు సీఎం తెలిపారు. ఆర్థిక శాఖ కార్యదర్శి నేతృత్వంలోని ఓ కమిటీ కూడా ఏర్పాటు చేశారు. మోసం కేసు వెలుగుచూసిన అనంతరం నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో 16 శాతం మేర పతనమైన ఐడీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు నేడు కోలుకున్నాయి. ఎన్ఎస్ఈలో ఒక శాతం లాభంతో రూ.71.08 వద్ద ట్రేడవుతోంది. హరియాణా ప్రభుత్వానికి సంబంధించి కొన్ని ఖాతాలకే ఈ మోసం పరిమితమైందని ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టరు, సీఈఓ వి.వైద్యనాథన్ తెలిపారు. శాఖలోని మిగతా వినియోగదార్ల ఖాతాలకు ఎలాంటి ఇబ్బందీ లేదన్నారు.

జీవితంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే సులభంగా లక్ష్యాలను సాధించవచ్చు.

ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి : ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (నేటి మనదేశమ్),కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అర్రైవ్ – అలైవ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్పీ. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి,ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమమే అర్రైవ్ – అలైవ్ –2026 అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ప్రజలకు అవగాహన కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన అర్రైవ్ – అలైవ్ క్యాంపెయిన్ –2026 రెండవ విడుతలో భాగంగా మంగళవారం కొత్తగూడెం క్లబ్ నందు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొత్తగూడెం డిఎస్పీ ఆది నారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్దినీ,విద్యార్థులు పాల్గొన్నారు. సుమారుగా 3000 మంది విద్యార్థిని, విద్యార్థులు వివిధ కళాశాలలు,పాఠశాలల నుండి హాజరయ్యారు. ముందుగా మిమిక్రీ కళాకారుడైన రమేష్ విద్యార్థులను తనదైన శైలిలో ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం,సీటు బెల్ట్ ప్రాధాన్యత,డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు.రోడ్డుపై విధులలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నా,లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ,నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించే విధంగా సివిక్ సెన్స్ ను కలిగి ఉండాలని కోరారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు,ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్,సెల్‌ఫోన్ డ్రైవింగ్,రాంగ్ రూట్,సిగ్నల్ జంపింగ్,ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు. విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రుల ఆశయాలకు తగ్గట్టుగా నడుచుకుంటూ మంచిగా చదువుకుని క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదగాలని అకాక్షించారు.అనంతరం సైబర్ నేరాలపై ఎస్పీ అవగాహన కల్పించారు.అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బు ను సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని తెలిపారు. చదువుకున్నవారే ఎక్కువ మంది సైబర్ నేరాలు మారిన పడుతున్నారని తెలిపారు. ఓటీపి,హనీ ట్రాప్, ఆన్లైన్ ట్రేడింగ్, సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు.

గంజాయి ్సేవిస్తూ పట్టుబడితే జైలుకే ప్రభుత్వ నిషేధిత గంజాయిని ఎవరైనా సరఫరా చేస్తున్నట్లుగానీ,సేవిస్తున్నట్లు గానీ తెలిస్తే వెంటనే పోలీసువారికి సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. చాలామంది యువత గంజాయి మత్తుకు బానిసలై తమ అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తూ పోలీసులు పట్టుబడితే కేసు నమోదు చేయడమే కాకుండా జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని కార్యక్రమంలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, వన్టౌన్ సిఐ కరుణాకర్,3 టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి,ఎస్సైలు రమణారెడ్డి,ప్రవీణ ్,రమాదేవి, విజయ,రాకేష్,విజయసింహారెడ్డి,ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు

మంచిర్యాల, ఫిబ్రవరి 24, నేటి మనదేశమ్:10వ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ, విద్య, వైద్య, పోలీస్, మున్సిపల్, విద్యుత్, రవాణా శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీ నుండి మార్చి 16వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి 14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో 163 బి.ఎన్.ఎస్.ఎస్. సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి. అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా, జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలు తెరిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రశ్నపత్రాల రవాణాలో పోలీస్ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిబ్బంది, సి సి కెమెరాలు, త్రాగునీరు, మూత్రశాలలు, వెలుతురు సరిపడా ఉండేలా చూసుకోవాలని, ఫర్నిచర్ పరిశీలించుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ లను అనుమతించడం జరగదని తెలిపారు. క్లాక్ రూమ్, కంట్రోల్ రూమ్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు. ప్రీ ఫైనల్ పరీక్షలు ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు వార్షిక పరీక్షలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. అల్పాహారం పథకం క్రింద సెంట్రాలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కొరకు 21 జిల్లాల నుండి భూ వివరాలు అందించడం జరిగిందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్షించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో భోజన శాలల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అదనపు డి జి పి మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. రాష్ట్ర సరిహద్దులలో గల పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5 వేల 372 మంది, ఒకేషనల్ 888 మంది విద్యార్థులు, ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5 వేల 227 మంది, ఒకేషనల్ 830 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. 10వ తరగతి పరీక్షల కొరకు జిల్లాలో 48 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9 వేల 703 మంది రెగ్యులర్, 45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష నిబంధనలను పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి, ఎస్.యాదయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకం

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

మంచిర్యాల, ఫిబ్రవరి 24, నేటి మనదేశమ్:ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకమైనదని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిపిఓ/ఆర్ ఐ యాప్ పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి తహసిల్దార్ మల్లికార్జున్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వి.ఆర్.ఓ., వి.ఆర్.ఏ. లుగా సేవలు అందించిన వారు గ్రామంలో జరిగే అన్ని విషయాలను ప్రభుత్వానికి అందించి ప్రజా సంక్షేమం కోసం చర్యలు తీసుకునేందుకు గ్రామ పాలన అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో ధ్రువపత్రాల జారీ, లబ్ధిదారుల ఎంపిక జి పి ఓ ల ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు. కులం, ఆదాయం ఇతర ధ్రువపత్రాల కొరకు మీ సేవా ద్వారా అందిన దరఖాస్తులను యాప్ ద్వారా పరిశీలించి పరిష్కరించవచ్చని, తద్వారా సమయం ఆదావుతుందని, పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని, గత అనుభవం దృష్ట్యా రికార్డులపై గ్రామ పాలన అధికారులు అవగాహన కలిగి ఉన్నారని, ఈ మేరకు సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని, పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. గ్రామస్థాయిలో సర్వేయర్ కు సహాయకులుగా వెళ్లవలసి ఉంటుందని, తద్వారా గ్రామ సంబంధిత భూములపై అవగాహన పొందుతుందని, గ్రామ పాలన అధికారులు తమ విధులు, అధికారాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విరాసత్, ముటేషన్ల విషయంలో మోకా మీద విచారణ జరపాలని సూచించారు. విధుల విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కాంగ్రెస్,బీజేపీ

-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

అదిలాబాద్ ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్ ప్రతినిధి. మాజీ మంత్రి కేటీఆర్ జైల్లో బాల్క సుమన్ పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ని అరాచకాలు చేసినా కాంగ్రెస్ పార్టీకి,భారతీయ జనతా పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు.మా పార్టీ అభ్యర్థులను బెదిరించడం, భయపెట్టడం,దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ చేసింది.ఇదే కాకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసే విధంగా అనేక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలను, దుర్మార్గాలను మొత్తం రాష్ట్రం గమనించింది.అయితే అరాచకాలను అడ్డుకున్నందుకే మా పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి సొంత పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కానీ, బీజేపీ ఎంపీ అరవింద్ కానీ అడ్డగోలుగా బూతులు తిట్టిన, బట్టలు ఊడదీసి కొడతా అన్న, ఈడియట్ అంటూ యూజ్ లెస్ ఫెలో అంటూ మాట్లాడిన ఎలాంటి కేసులు పెట్టలేదు పోలీసులు.అయితే రాష్ట్ర డీజీపీ ఒక పార్టీకి ఒక న్యాయం,కాంగ్రెస్ – బీజేపీకి ఇంకో న్యాయం అన్నట్లు వ్యవహరిస్తున్నాడు.కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ నాయకుల అరాచకాలు డీజీపీకి కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు.మాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉంది,తప్పకుండా న్యాయం గెలుస్తుంది.ఇన్చార్జి మాజీ మంత్రి జోగు రామన్న.బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్.ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే ,పల్లా రాజేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే,గంగుల కమలాకర్,ఎమ్మెల్యే,సంజయ్ కల్వకుంట్ల,ఎమ్మెల్యే ,కె.పి. వివేకానంద గౌడ్,ఎమ్మెల్య, గ్యాదరి కిషోర్,మాజీ ఎమ్మెల్యే,గొంగిడి సునీత,మాజీ ఎమ్మెల్యే,జీవన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే, ఆర్మూర్,జాన్సన్ నాయక్,ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్,మాజీ చైర్మన్ తుంగ బలు సతీశ్,పల్ల ప్రవీణ్,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామగుండం రాజకీయాల్లో కో-ఆప్షన్ హాట్‌టాపిక్

- 7వ డివిజన్ కార్పొరేటర్ గెలుపులో కీలక పాత్ర పోషించిన బత్తుల పోచయ్య ఆశలు

పెద్దపల్లి ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎర్చిల్లో రాజకీయ వాతావరణం మరింత ఉత్కంఠభరితంగా మారుతోంది. 7వ డివిజన్ కార్పొరేటర్‌గా వేగోళవు రమాదేవి--గంగ శ్రీను గెలుపులో ప్రధాన భూమిక పోషించిన బిత్తుల పోచయ్య ఇప్పుడు కో-ఆప్షన్ సభ్యుడి పదవిని ఆశిస్తున్నట్లు పొలిటికల్ సర్కిల్‌లో చెక్కర్లు కొడుతున్నాయి. ఇటీవల జరిగిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బలపరచే కార్యక్రమాలు, ప్రచారంలో సమ వ్యూహం, ఓటర్లను చేతివృత్తుడంలో పోచయ్య చేసిన కృషి స్థానికంగా విశేష చర్చనీయం శమైంది. ముఖ్యంగా 7వ డివిజన్‌లో పార్టీ విజయానికి ఆయన వ్యూహాత్మక పాత్ర కీలకమైన దని నాయకులు భావిస్తున్నారు. ఇప్పుడు కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ దగ్గరపడుతుండటంతో పోచయ్య పేరు బలంగా వినిపిస్తోంది. ట్రాకూర్ వైపే మళ్లింది. ఎమ్మెల్యే రాజ్ ట్రాకూర్ ఆశిస్తులు ఎవరితివ్వబోతున్నారన్నది అనంతకి రంగా మారింది. స్థానిక రాజకీయ సమీకం ణాలు, వర్గాల సమతుల్యత, పార్టీ భవిష్యత్ వ్యూహాలు అన్ని ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతానికి ఇక్కడ ఐదుగురికి కో-ఆప్షన్ పదవి ఇచ్చేందుకు అవకాశం ఉండగా ఈ సంఖ్య పదికి చేరే అవకాశాలు కూడా లేకపోలేవు. పలువురు మాజీ కార్పొరేటర్ లతో పాటు మరికొంతమంది కో ఆప్షన్ పదవి ఆశిస్తున్నట్లేకీ, బిత్తుల పోచయ్య పేరు ముందంజలో ఉండన్న చర్చ నగర రాజకీయాల్లో వేడెక్కిస్తోంది. తుది నిర్ణయం ఎలా ఉండబోతుందన్నదే ఇప్పుడు రామగుండం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

అభయాంజనేయ స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం

కోదాడ ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): ?కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 186వ మంగళవారం పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలో కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లీశ్వరి, కౌన్సిలర్లు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులకు సహకరిస్తున్న దాతలకు అభినందనలు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య కమిటీ సభ్యులతో కలిసి మున్సిపల్ చైర్మన్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన కుసుమ బాబు, వైస్ చైర్మన్ మల్లేశ్వరి, స్థానిక కౌన్సిలర్ పద్మావతి నాగేశ్వరరావు, కౌన్సిలర్లు సుబ్బారావు, తూణం కృష్ణ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జూకూరి సంజీవ్ కుమార్,జూకూరి విజయ ,అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు, సెక్రటరీ తిరుపతయ్య, బ్యాటరీ చారి, వీరేపల్లి రామారావు ,చందా నిర్మల, వివిఎన్ఎస్ కుమార్,అనిత, పవిత్ర, పెద్ది.శేషు వి. కృష్ణమూర్తి, పోతుగంటి శ్రీనివాసరావు, ప్రసాద్ , ఆకుల పుల్లారావు, బి ఎల్ ఎన్ రెడ్డి, మోహన్ రావు,విజయరెడ్డి,వెంకటేశ్వర్లు శిరీష ,సైదులు, సత్యనారాయణ, ఉప్పలవంచు వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు, వెంకటకృష్ణ, విశాల్, మిశ్రా జి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

మొక్కజొన్న రైతులకు డబ్బులు చెల్లించాలి

కామారెడ్డి,ఫిబ్రవరి 24.(నేటి మనదేశమ్ ప్రతినిధి)కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం పద్మావజి వాడి సింగిల్ విండోలో విక్రయించిన మొక్కజొన్న పంట డబ్బులను వెంటనే చెల్లించాలని మాజీ జెడ్పిటిసి ఆధ్వర్యంలో రైతులు సొసైటీ కార్యాలయానికి చేరారు. ఈ సందర్భంగా సీఈవో దేవేందర్ అధికారులతో మాట్లాడాలని తమ చేతిలో ఏం లేదని సమాధానం ఇచ్చారు దీంతో అక్కడి నుండి మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు మార్క్ పెడు డిఎం శశిధర్ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. రెండు రోజుల్లోగా మొక్కజొన్న రైతుల బకాయిలు విడుదల అవుతాయని అంతవరకు ఓపిక పట్టాలని ఆయన కోరారు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ద్వారా ఉన్నతాధికారులకు వివరించామని రైతులు ఆందోళన చెందవద్దని తప్పకుండా డబ్బులు వస్తాయన్నారు ఈ కార్యక్రమంలో నర్సాపురం లింగం గడ్డమీది వెంకట్రావు ప్రభాకర్ రాజేశ్వరరావు రాజయ్య సారంగ బాబా తదితరులు ఉన్నారు.

22వ డివిజన్ లో చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్ కేటాయింపు...

మేయర్, కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేసిన కార్పొరేటర్ బండ రమణారెడ్డి....

కరీంనగర్, ఫిబ్రవరి 24: నేటి మన దేశమ్ ప్రతినిధి కరీంనగర్ నగరపాలక సంస్థ 22వ డివిజన్ లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ ను కేటాయించారు. ట్రాక్టర్ కు మంగళవారం రోజున మేయర్ కోలగాని శ్రీనివాస్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ డివిజన్లో చెత్త సేకరణకు అవసరమైన వాహనాల విషయంలో ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. వాహన కొరత ఉందని స్థానిక కార్పొరేటర్ బండ రమణారెడ్డి తమ దృష్టికి తీసుకురాగానే నూతన ట్రాక్టర్ ను డివిజన్ కు కేటాయించడం జరిగిందన్నారు. డివిజన్లో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా చూస్తామన్నారు. డివిజన్ అవసరాల కోసం అడగగానే నూతన ట్రాక్టర్ కేటాయించిన మేయర్ కోలగని శ్రీనివాస్, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లకు కార్పొరేటర్ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయిన్పల్లి ప్రవీణ్ రావు, వాసాల రమేష్, గుగ్గిల్లపు రమేష్ , వంగల పవన్ ,పెద్దపల్లి జితేందర్, మొండన్న, ఎన్నం ప్రకాష్ , వేముల చంద్రశేఖర్ , వెంకటేష్ లతోపాటు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విజయనగరం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కె.ఎల్. పురంలోని శ్రీ లక్ష్మీగణపతి జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న గదులను సందర్శించి, వారికి కల్పించిన వసతులపై అధికారులను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంటర్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. మాల్ ప్రాక్టీస్‌కు ఎక్కడా అవకాశం లేకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని, నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, వెలుతురు, ఫ్యాన్లు వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరీక్షల నిర్వహణలో ఏవైనా లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు.

టెన్త్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

పార్వతీపురం ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : జిల్లాలో మార్చి 16 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని డీఆర్వో కె.హేమలత ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. '2022-23 నుంచి వరుసగా మూడుసార్లు రాష్ట్ర స్థాయిలో జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఈ ఏడాది కూడా మన జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలి. సుమారు 10,646 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. 68 పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి మౌలిక సదు పాయాలు కల్పించాలి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలి. ఉద యం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి. 144 సెక్షన్ అమలు చేయాలి. పరీక్షా పేపర్లను స్ట్రాంగ్ రూంలో భద్రపరిచి.. సెక్యూరిటీ ఏర్పాటు చేయాలి. ఆర్టీసీ బస్సులు సమయానుకూలంగా నడపాలి. పరీక్ష కేంద్రాల వల్ల 108 అంబులెన్స్, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి.' అని తెలిపారు. ఈ సమావేశంలో డీఈవో బ్రహ్మాజీరావు తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులతో వాన

సాలూరు, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : సాలూరు అర్బన్, రూరల్‌లో సోమవారం సాయంత్రం ఆకస్మికంగా ఈదురు గాలులతో వర్షం కురిసింది. దీంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తారెత్తించగా.. ఆ తర్వాత ఒక్కసారిగా వాతావరణం మారింది. ఉన్నట్టుండి ఆకాశం మేఘావృతమైంది. ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. గాలుల కారణంగా కరకవలస వద్ద దండిగాం రోడ్డుపై అడ్డంగా భారీ చెట్టు నేలకూలింది. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు, ప్రయాణికులకు కాసేపు ఇక్కట్లు తప్పలేదు.

వచ్చే నెల 25న ఏయూ స్నాతకోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : ఆంధ్ర విశ్వ విద్యాలయం 91, 92వ సంయుక్త స్నాతకోత్సవాన్ని మార్చి 25వ తేదీ ఉదయం 11 గంటలకు ఆర్కే బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.రాంబాబు సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. గతంలో దరఖాస్తు చేసిన వారంతా ఈ స్నాతకోత్సవంలో పట్టాలు అందుకోనున్నారు. స్నాత కోత్సవ పట్టాలను స్వీకరించే వారంతా ఉదయం 10 గంటలకు ప్రాంగణానికి చేరుకుని తమకు కేటాయించిన స్థానంలో కూర్చోవాలని రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

రూ.3.31 లక్షల నకిలీ సిగరెట్లు పట్టివేత

విజయనగరం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : సత్తెనపల్లి పట్టణంలో భారీగా నకిలీ సిగరెట్లు పట్టుకున్నారు. వడ్డవల్లి ఆంజనేయ స్వామి ఆలయం వెనుక బజార్‌లోని 15వ వార్డుకు చెందిన వ్యాపారి నోముల కోటేశ్వరరావు ఇంట్లో విజిలెన్స్ -- ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ అధికారులు సోమవారం రాత్రి తనిఖీ చేశారు. బిల్లులు లేని, నాసిరకం సిగరెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. జిటిపిఎల్ విమల్, డిజిఆర్‌యుఎం బ్లాక్, గోల్డ్ విమల్, గోల్డ్ సాండ్, పలాస్స్‌ను స్వాధీనం చేసుకోగా వీటి విలువ రూ.3.31లక్షలని అధికారులు తెలిపారు. వీటిపై వ్యాపారిని ప్రశ్నించగా పట్టణలోని ఉయ్యూరు సుబ్బారావు గుప్తా వీటిని కొనుగోలు చేస్తున్నట్లు కోటేశ్వరరావు అంగీకరించారు. దీంతో ఇద్దరిపైనా కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్స్పెక్టర్ కే. చంద్రశేఖర్, అసిస్టెంట్ జియలజిస్ట్ అనిల్‌బాబు, సబ్ ఇన్స్పెక్టర్ అమీర్, విఆర్ఒ నరసింహరావు, సిబ్బంది పాల్గొన్నారు.

విచ్చలవిడిగా యాంటీ బయోటిక్స్ విక్రయాలు

ఏలూరుఅర్బన్/ జంగారెడ్డిగూడెం : ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని ఔషధ దుకాణా లపై ఏలూరు రీజియన్(జోన్--2) పరిధిలోని పూర్వపు ఉభయ గోదా వరి, కృష్ణా జిల్లాలకు చెందిన ఔషధ నియంత్రణా విభాగం అసిస్టెంట్ డైరెక్టర్లు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు సోమవారం మూకుమ్మడిగా ఆకస్మిక తనిఖీ లు చేశారు. మొత్తం 44 రిటైల్ ఔషధ దుకాణాల్లో జరిపిన దాడుల్లో వినియోగదారులకు విక్రయించిన ఔషధాలకు బిల్లులు ఇవ్వకపోవడం, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా యాంటీ బయాటిక్స్ మందులను విక్రయి స్తుండటం, తదితర ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్టుగా నిర్ధారణకు రావడంతో ఉమ్మడి జిల్లాలో పలు షాపులపై డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ నిబంధనల మేరకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్టు ప్రాంతీయ డ్రగ్ కంట్రోల్ (అడ్మినిస్ట్రేషన్) డిప్యూటీ డైరెక్టర్ ఏ.టీ.వీ. రమాదేవి వెల్లడిం చారు. జంగారెడ్డిగూడెం, ఏలూరు, భీమవరంలోని దుకాణాల్లో నిర్వహిం చిన ఈ ఆకస్మిక తనిఖీల్లో ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ఒంగోలు, పశ్చిమ గోదావరి జిల్లాల ఔషధ నియంత్రణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు శ్రీరామ్మూర్తి, లక్షణ్, జ్యోతి, మరో 14 మంది డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొ న్నారు. నిబంధనలు ఉల్లంఘించిన షాపుల యజమానులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్‌పై మాత్రమే మందులు కొనుగోలు చేయాలని, అలాగే కొనుగోలు చేసిన మందులకు బిల్లులను పొందాల్సిన బాధ్యతను కూడా పాటించాలని కోరారు. ఆకస్మిక దాడులు/తనిఖీలు ఇకమీదట కూడా కొనసాగుతాయన్నారు.

క్రీడాకారులకు శిక్షణ అవసరం

పార్వతీపురం, ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్) : జిల్లాలోని ప్రతిభావంతులైన క్రీడా కారు లను గుర్తించి వారికి సరైన వేదికను కల్పించడం ద్వారా అంతర్జాతీయ స్థాయి చాంపియన్లుగా తీర్చిదిద్దడమే ధ్యేయమని కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే క్రీడాకారులకు నిరంతర శిక్షణ అవసరమని చెప్పారు. సోమవారం మండలం లోని నర్సిపురం జడ్పీ ఉన్నతపాఠశాల ఆవరణ లో క్రీడాపాఠశాల విద్యార్థుల ఎంపిక ప్రక్రియకు కలెక్టర్ ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ విద్యార్థుల్లోని శారీరక సామర్థ్యం, నైపుణ్య పరీక్షలు ఎంపిక ఈనెల 27 వరకు జరుగుతా యన్నారు. షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ప్లెక్సిబిలిటి పరీక్ష, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ వంటిపోటీలు నిర్వహిస్తారన్నారు. ఎంపికైన క్రీడా కారులకు క్రీడా పాఠశాలల్లో ఉచిత వసతి, పౌష్టి కాహారం, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కోచింగ్ అందించ నున్నట్లుతెలిపారు. కార్యక్రమం లో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీధరరావు, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు పాల్గొన్నారు.

ఎసిబికి చిక్కిన విఆర్ఒ

భోగాపురం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : మండలం లోని సవరవిల్లి గ్రామ విఆర్ఒ అంబటి పైడి చిట్టిబాబు సోమవారం సాయంత్రం ఓ రైతు వద్ద నుంచి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎసిబి అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. అంబటి పైడి చిట్టిబాబు సవరవిల్లి విఆర్ఒగా విధులు నిర్వహిస్తూ, అమటాం రాయివలస గ్రామానికి కూడా ఇన్‌చార్జ్ విఆర్ఒగా వ్యవహరిస్తున్నారు. అమటాం రాయివలస రెవెన్యూ పరిధిలోని చాకివలస గ్రామానికి చెందిన రైతు లంక నరిసింహులుకు 0.738 సెంట్ల భూమి ఉంది. ఆ భూమి రికార్డుల్లో తన తండ్రి పేరుపై ఉండడంతో, దానిని తన పేరుమీదకు మార్పించేందుకు ఆయన తన అన్న కుమారుడు లంక బంగారునాయుడుకు బాధ్యతలు అప్పగించారు. బంగారునాయుడు గత ఏడాది అక్టోబర్‌లో విఆర్ఒను కలిసి భూమికి సంబంధించిన వివరాలు తెలియజేశారు. అప్పటినుంచి పలుమార్లు కలిసినా పని ముందుకు సాగలేదు. ఆ భూమిని రికార్డుల్లో నమోదు చెయ్యా లంటే లంక నరసింహులు తండ్రి డెత్ సర్టిఫికెట్, ఎఫ్ఎంసి సర్టిఫికెట్ తీసుకురావాలని విఆర్ఒ చెప్పారు. లేని పక్షంలో ముందుగా రూ.3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశా రని. తర్వాత రూ.2.50 లక్షలు ఇవ్వా లని విఆర్ఒ డిమాండ్ చేసినట్లు రైతు బంగారు నాయుడు ఆరోపించారు. తాము పేదవాళ్లమని అంత మొత్తాన్ని ఇవ్వ లేమని కోరగా, చివరికి రూ.2.40 లక్షలకు ఒప్పందం కుదిరినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో లంక బంగారునాయుడు ఎసిబి అధికారులను ఆశ్రయించగా, ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం లక్ష రూపాయలను రైతు నుంచి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం విఆర్ఒ తీసుకుంటున్న సమయంలో ఎసిబి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

ఇల్లు కొంటే స్థలం ఫ్రీ ..!

పాలకొల్లు (పశ్చిమ గోదావరి) ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : ఇల్లు కొంటే స్థలం ఫ్రీ.. ఇదేమిటి టూత్ పేస్ట్ కు టూత్ పేస్ట్ ఫ్రీ.. సబ్బు కు సబ్బు ఫ్రీ.. కదా... ఇల్లు కొంటే స్థలం ఫ్రీ నిజమేనా అని అనుమానం వస్తుంది. అయితే ఇది నిజమేనండి .. పాలకొల్లు రైల్వే గేట్ వద్ద ఒక ఇల్లు రూ.కోటి 35 లక్షలకు అమ్మకానికి పెట్టారు. ఈ ఇంటిని కొన్నవారికి బోళ్ళవారి లేఔట్ లో 100 గజాలు స్థలం ఫ్రీ అని యజమాని చెబుతున్నారు. అక్కడ బోర్డు కూడా పెట్టారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్ బిజినెస్ స్తబ్దంగా ఉన్న నేపథ్యంలో ఇలాంటి ఆఫర్లు ఇంకా ముందు ముందు రావచ్చు..!

పోలవరం జిల్లాలో పెద్ద పులి సంచారం కలకలం

రాజమండ్రి, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : పోలవరం జిల్లాలో మరోసారి పులి సంచారం కలకలం రేపుతోంది. రంపచోడవరం మండలం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు గుర్తించారు. ఇటీవల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇదే పులి సంచరించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసింది. ఈ పులిని అటవీ అధికారులు ఎంతో చాకచక్యంగా బంధించి విశాఖపట్నం జూకు తరలించారు. అక్కడ చికిత్స అందించిన తర్వాత, ప్రత్యేక కమిటీ నిర్ణయం మేరకు పాపికొండలు అభయారణ్యంలో వదిలిపెట్టి.. ఆ వీడియోలను మీడియాకు విడుదల చేశారు. అయితే, ఇదే పులి గత రెండు రోజులుగా మారేడుమిల్లి మండలం అటవీ ప్రాంతంలో కనిపించింది. కాకవాడ, దారగూడెం, నూరుపూడి, సీమగండి, రామన్నవలస, తుర్రూరు, దేవరపల్లి, సున్నంపాడు గ్రామాల సరిహద్దుల్లో సంచరించినట్లు సమాచారం. ప్రస్తుతం రంపచోడవరం మండలంలోని గెద్దాడ, చిలకమామిడి, బూసి గూడెం అటవీ ప్రాంతాల్లో తిరుగుతున్నట్టు అటవీ శాఖ అధి కారులు తెలిపారు. పులి సంచారంతో అటవీశాఖ నిఘా పెంచింది. పులి కదలికలపై నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.

పులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయంలో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని అటవీ అధికారులు హెచ్చరించారు.

ఎర్రన్నాయుడు చిరస్మరణీయుడు

కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఘనంగా ఎర్రన్న జయంతి

కోటబొమ్మాళి ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు చిరస్మరణీయుడని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సో మవారం ఎర్రన్నాయుడి జయంతి సందర్భంగా స్వగ్రామం నిమ్మాడ గ్రామంలోని ఎర్రన్న ఘాట్ వద్ద తల్లి విజయకుమారి, కుటుంబసభ్యులతో కలిసి రామ్మోహన్ నాయుడు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీ ఎస్ మాజీ చైర్మన్ కింజరాపు హరివరప్రసాద్, రిటైర్డు ఎస్పీ కింజరాపు ప్రభాకర్, నిమ్మాడ సర్పం చ్ కింజరాపు సురేష్‌కుమార్, టీడీపీ జిల్లా అధ్య క్షుడు మొదలవలస రమేష్, పార్టీ నా యకులు చౌదరి బాబ్జీ, ధనలక్ష్మి, పీఎంజే బాబు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎర్రన్న విగ్రహానికి రాష్ట్ర క ళింగ కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిం దరాజులు, టీడీపీ నాయకులు బోయిన రమేష్ తదితరులు నివాళులర్పించారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఎర్రన్న జయంతి కార్యక్రమాలు పార్టీ శ్రేణులు నిర్వహించారు. కాగా నిమ్మాడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ బ్రాంచ్ కార్యాలయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సోమవారం ప్రా రంభించారు. తహసీల్దార్ ఆర్.అప్పలరాజు, ఎంపీడీవో కుప్పిలి ఫణీంద్రకుమార్, ఎస్‌బీఐ అధికారులు పాల్గొన్నారు.

28 నుంచి బ్యాడ్మింటన్ పోటీలు

విజయనగరం, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : జిల్లా కేంద్రంలోని డీఎస్ఏ ఇండోర్ ఆడిటోరియంలో ఈనెల 28వ తేదీ నుంచి వచ్చేనెల 4వ తేదీ వరకూ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ బ్యాడ్మింటన్ వెటరన్‌షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్టు బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి అప్పలనాయుడు తెలిపారు. జిల్లా కేంద్రంలోని బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో షెడ్యూల్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 35 నుంచి 55 సంవత్సరాల వయస్సు కలిగిన పురుషులు, స్త్రీలకు.. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 2వ తేదీ వరకూ మొదటి విడతగాను, 60 నుంచి 80 సంవత్సరాల వయస్సు కలిగిన వారికి మార్చి 3 నుంచి 4వ తేదీ వరకూ సింగిల్స్, డబుల్స్, మిక్సిడ్ డబుల్స్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

తుఫాను వేళ .. మిర్చి రైతుల ఆందోళన

గుంటూరు, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్) : అకాల వర్షం మిర్చి రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. తుఫాన్ ప్రభావంతో పండించిన పంట ఎక్కడ తడిసి పాడైపోతుందో అని మిర్చి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం తెల్లవారుజాము నుండి ఈదురు గాలులు వేస్తుండడంతో పంటలపై కప్పిన పట్టాలు కూడా తొలగిపోయి పంట ఎక్కడ పాడైపోతుందో అని రైతన్నలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ఉక్రెయిన్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ టీం లీడర్ గా ఎంపీ అర్వింద్

తెలంగాణ నుండి టీం లీడర్లు గా ముగ్గురికి అవకాశం

కువైట్ టీం లీడర్ గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఒమన్ టీం లీడర్ గా అసదుద్దీన్ ఓవైసీ టీం లీడర్లు గా ఎంపిక



జగిత్యాల, ఫిబ్రవరి 24(నేటి మన దేశమ్ ప్రతినిధి)::పార్లమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉక్రెయిన్ దేశానికి సంబంధించిన పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ టీం లీడర్ గా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి నియమితులయ్యారు.ఈ ఫ్రెండ్షిప్ గ్రూప్ ద్వారా భారత్ మరియు ఉక్రెయిన్ దేశాల మధ్య పార్లమెంటరీ స్థాయిలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడం, పరస్పర సహకారాన్ని పెంపొందించడం, అలాగే విద్య, వాణిజ్యం, సాంస్కృతిక రంగాలలో సహకార అవకాశాలను విస్తరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అర్వింద్ టీం లీడర్ గా ఉన్న ఈ గ్రూపులో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ – రాజ్యసభ (ఎన్వోఎం)లక్ష్మీకాంత్ పప్పు నిషాద్ –లోక్‌సభ (ఎస్పీ),అమర్ శరద్రావ్ కాలే – లోక్‌సభ (ఎన్సీపీ–ఎస్పీ)ఖలీలుర్ రహమాన్ –లోక్‌సభ (ఏఐటీసీ),హనుమాన్ బేనివాల్ – లోక్‌సభ (ఆర్ఎల్పీ),డా. ప్రభా మల్లికార్జున్ –– లోక్‌సభ (ఐఎన్సీ)శివమంగళ్ సింగ్ తోమర్– లోక్‌సభ (బీజేపీ),ఐ.ఎస్. ఇన్‌బదురై – రాజ్యసభ (ఏఐఏడీఎంకే)రణదీప్ సింగ్ సుర్జేవాలా – రాజ్యసభ (ఐఎన్సీ)సదానంద్ మ్హాలు తనవాడే –– రాజ్యసభ (బీజేపీ) సభ్యులుగా ఉన్నారు. ఈ ప్రతిష్టాత్మక బాధ్యతకు ఎంపిక కావడం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు గర్వకారణం. అర్వింద్ ధర్మపురి ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచుతారని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ బాధ్యతలు అప్పగించినందుకు ప్రధాని మోదీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా , కేంద్రమంత్రి కిరణ్,రిజిజు లకు ఎంపీ అర్వింద్ ధన్యవాదాలు తెలియజేశారు.కాగా తెలంగాణ నుంచి కువైట్ టీం లీడర్ గా కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఒమన్ టీం లీడర్ గా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ టీం లీడర్లు గా ఎంపికయ్యారు.

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ -- సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు

జిల్లా ఎస్పీ శ్రీ యం రాజేష్ చంద్ర



కామారెడ్డ్,ఫిబ్రవరి 24.(నేటి మనదేశమ్ ప్రతినిధి)కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించబడనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా సజావుగా జరిగేలా అన్ని అవసరమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.జిల్లా పరిధిలోని మొత్తం 37 పరీక్ష కేంద్రాల్లో తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడనున్నాయి. పరీక్షల సమయంలో శాంతిభద్రతలను పరిరక్షించుటకు మరియు పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో సెక్షన్ 163, బి ఎన్ ఎస్ ఎస్ (సెక్షన్ 144) అమలు చేయబడినట్లు తెలిపారు.పరీక్షల నిర్వహణలో భాగంగా ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత కొరకు ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.విధించిన నిబంధనలు : పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. పరీక్ష కేంద్రాల వద్ద నిషేధిత వస్తువులతో తిరగడం పూర్తిగా నిషేధించబడింది.పరీక్ష కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మూసివేయాలని ఆదేశించారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష సమయం కంటే కనీసం అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. విధించిన నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహాయపడాలని జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర కోరారు.

కీడాయి నూతన ఏర్పాటు చేసే సంఘానికి ఎలాంటి చట్టబద్ధత లేదు

క్రీడాయి ఉపాధ్యక్షులు అత్తిమాముల రమేష్ గుప్తా

కామారెడ్డ్,ఫిబ్రవరి 24.(నేటి మనదేశమ్ ప్రతినిధి)కామారెడ్డి రియల్ ఎస్టేట్, అండ్, డెవలపర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అతిమాముల రమేష్ గుప్తా మీడియాతో మాట్లాడుతూ క్రీడాయి అధ్యక్షులు పున్నరాజేశ్వర్ , ప్రధాన కార్యదర్శి లడ్డూరి లక్ష్మీపతి యాదవ్ , కోశాధికారి కొక్కొండ రవీందర్ గుప్త కలిసి రిజిస్ట్రేషన్ నెంబర్ 61/2016 సంవత్సరంలో చేసుకోవడం జరిగిందని అప్పటినుండి ఇప్పటివరకు రీన్యువల్ చేయడం లేదని, కనీసం కూర్చొని మాట్లాడుకోవడం కూడా చేయలేదని, అప్పుడు 41 మందితో కలిసి కామారెడ్డి రియల్ ఎస్టేట్ ,అండ్, డెవలపర్స్ అసోసియేషన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని, ఇప్పుడు మళ్లీ కొత్తగా 27 మంది సభ్యులతో కలిసి క్రీడాయి ఎలక్షన్ నిర్వహిస్తున్నారని, దీనికి రిజిస్ట్రేషన్ లేదని, కానీసం బ్యాంక్ అకౌంట్ లేదని, క్రెడాయి యొక్క కుటుంబ సభ్యులకు తెలియజేయునది కుటుంబం అంటే క్రెడా , క్రెడా అంటే నా కుటుంబమని, ఎవరు కూడా అన్యతగా భావించకుండా ఈరోజు నూతన క్రీడాయి ఏర్పాటు చేసుకోవడంకోసం ఎన్నిక జరుగుతుందనీ పొద్దటి నుండి ఇప్పటి వరకు పెద్దలందరిని క్రెడా రీన్యువల్ మరియు బ్యాంకు ఖాతా ఒకే చేసుకున్న తర్వాత ఎన్నికలు చేద్దాం అని కోరుకుంటున్నాను అన్నారు, ఒకవేళ ఎలక్షన్లు చేసిన కూడా ఇది చట్ట విరుద్ధం దీనిపైన కోర్టుకెళ్లి దీనిని రద్దు చేయిస్తానని తెలిపారు, ఈ సందర్భంగా క్రీడాయి మా కుటుంబ సభ్యులకు తెలియజేయునది ఏమనగా ఈ క్రీడాయి నూతనంగా ఏర్పాటు చేసే సంఘానికి ఎలాంటి చట్టబద్ధత లేదని, కనీసం రిజిస్ట్రేషన్ కూడా రీన్యువల్ చేయలేదు మా కుటుంబ సభ్యులు తెలుసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మీకు తెలుపుతున్నాను అన్నారు.

కోరుట్ల పట్టణాభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ తిరుమల వసంత -గంగాధర్, మహ్మద్ షాషేద్ ఉల్ అహద్

కోరుట్ల, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పట్టణాభివృద్ధి మరిన్ని నిధులు కేటాయించాలని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత- గంగాధర్, వైస్ చైర్మన్ మహ్మద్ షాషేద్ ఉల్ అహద్ విజ్ఞప్తి చేశారు.. కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన తిరుమల వసంత- గంగాధర్, తోపాటు మహ్మద్ షాషేద్ ఉల్ అహద్ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావులతో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంధర్భంగా సీఎం కు పుష్పగుచ్చాన్ని అందించారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,జువ్వాడి శేఖర్ రావులు తమపై అపార నమ్మకంతో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా బాధ్యతలను అప్పగించారని అన్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతలను నిర్వర్తిస్తూ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తామని, పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధికి అంకిత భావంతో అనునిత్యం కృషి చేస్తామన్నారు. కోరుట్ల పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం అధిక నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత- గంగాధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, నూతనంగా ఎన్నికైన కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత- గంగాధర్, కుటుంబ సభ్యులు,వైస్ చైర్మన్ మహ్మద్ షాషేద్ ఉల్ అహద్ పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్త భారత్ లక్ష్యంగా అవగాహన రథయాత్ర ప్రారంభం

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్ ప్రతినిధి)బాల్య వివాహాల నిర్మూలనపై సమాజంలో చైతన్యం కల్పించడం, బాలల హక్కుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన పెంపొందించడం లో భాగంగా చైతన్య రథాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆశ్రీత స్వచ్ఛంద సంస్థ, జస్ట్ ఫర్ రైట్స్ వారి సహకారంతో హైదరాబాద్, రంగారెడ్డి మరియు నల్గొండ జిల్లాలలో బాల్య వివాహ ముక్త భారత్ లక్ష్యంగా నిర్వహిస్తున్న 100 రోజుల అవగాహన ప్రచార కార్యక్రమం విజయవంతంగా కొనసాగిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ డబ్ల్యూసిడి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం డిసిపియూ సమన్వయంతో మూడు జిల్లాలలో ప్రత్యేక అవగాహన రథయాత్ర నిర్వహించబడుతోంది. బాల్య వివాహాల నిర్మూలనపై సమాజంలో చైతన్యం కల్పించడం, బాలల హక్కుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన పెంపొందించడం ఈ రథయాత్ర ప్రధాన ఉద్దేశ్యం. మార్చి 8 వరకు కొనసాగనున్న ఈ అవగాహన రథయాత్ర గ్రామాలు మరియు పట్టణాలలో ప్రజలను చైతన్యవంతం చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కొత్తకోట సీత దయాకర్ రెడ్డి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు అపర్ణ గారు, చందన గౌడ్, వందన గౌడ్, సరిత, ప్రేమలత అగర్వాల్ పాల్గొన్నారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మోతీ, హైదరాబాద్ బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ సుమలత, ఆశ్రీత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నాగరాజా, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ సభ్యులు వెంకటేశ్వర్లు, హైదరాబాద్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు ప్రవీణ్ కుమార్, హైదరాబాద్ డిసిపియూ సిబ్బంది విజయ భాస్కర్, ఆశ్రీత ప్రోగ్రామ్ మేనేజర్ పర్వతాలు పాల్గొన్నారు.

ఎయిర్ పోర్ట్ మాస్టర్ ప్లాన్ పై సమీక్ష సమావేశం

ఆదిలాబాద్ ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్ ప్రతినిధి.మంగళవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతిపాదిత ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌పై ముఖ్యమైన సమీక్షా మరియు సమన్వయ సమావేశం నిర్వహించబడింది.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నాగేష్ ,ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు.సమావేశంలో భూ సేకరణకు సంబంధించిన సవాళు ,,మాస్టర్ ప్లాన్ పరిధిలో వివిధ శాఖలు ప్రతిపాదించిన అభివృద్ధి పనులు,ప్రాజెక్టు కారణంగా ప్రభావితమయ్యే ఆస్తులు,రహదారులు మరియు భవనాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ,ఈ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు ఆదిలాబాద్ జిల్లా భవిష్యత్తును పూర్తిగా మార్చే అభివృద్ధి ప్రాజెక్టు అని పేర్కొన్నారు.పరిశ్రమలు,వాణిజ్యం,ఉపాధి అవకాశాలు, పెట్టుబడులు పెరగడానికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని అన్నారు.అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఆయన స్పష్టంగా తెలియజేశారు.జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు మాస్టర్ ప్లాన్ తుది ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఏసీ రెవెన్యూ ,ఏసీ లోకల్ బాడీస్,ఆర్డీఓ,ఎస్ఈ విద్యుత్ శాఖ,ఆర్ /బి,మున్సిపల్,రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహ ముక్త భారత్ లక్ష్యంగా అవగాహన రథయాత్ర ప్రారంభం

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్ ప్రతినిధి)బాల్య వివాహాల నిర్మూలనపై సమాజంలో చైతన్యం కల్పించడం, బాలల హక్కుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన పెంపొందించడం లో భాగంగా చైతన్య రథాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆశ్రీత స్వచ్ఛంద సంస్థ, జస్ట్ ఫర్ రైట్స్ వారి సహకారంతో హైదరాబాద్, రంగారెడ్డి మరియు నల్గొండ జిల్లాలలో బాల్య వివాహ ముక్త భారత్ లక్ష్యంగా నిర్వహిస్తున్న 100 రోజుల అవగాహన ప్రచార కార్యక్రమం విజయవంతంగా కొనసాగిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ డబ్ల్యూసిడి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం డిసిపియూ సమన్వయంతో మూడు జిల్లాలలో ప్రత్యేక అవగాహన రథయాత్ర నిర్వహించబడుతోంది. బాల్య వివాహాల నిర్మూలనపై సమాజంలో చైతన్యం కల్పించడం, బాలల హక్కుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన పెంపొందించడం ఈ రథయాత్ర ప్రధాన ఉద్దేశ్యం. మార్చి 8 వరకు కొనసాగనున్న ఈ అవగాహన రథయాత్ర గ్రామాలు మరియు పట్టణాలలో ప్రజలను చైతన్యవంతం చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల సంరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ శ్రీమతి కొత్తకోట సీత దయాకర్ రెడ్డి జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు అపర్ణ గారు, చందన గౌడ్, వందన గౌడ్, సరిత, ప్రేమలత అగర్వాల్ పాల్గొన్నారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ మోతీ, హైదరాబాద్ బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ సుమలత, ఆశ్రీత స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నాగరాజా, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ సభ్యులు వెంకటేశ్వర్లు, హైదరాబాద్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు ప్రవీణ్ కుమార్, హైదరాబాద్ డిసిపియూ సిబ్బంది విజయ భాస్కర్, ఆశ్రీత ప్రోగ్రామ్ మేనేజర్ పర్వతాలు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలి

కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలప్రిన్సిపల్ నడికట్ల సందీప్

కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

కోరుట్ల రూరల్,ఫిబ్రవరి 24(నేటి మన దేశమ్ ప్రతినిధి):: విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలప్రిన్సిపల్ నడికట్ల సందీప్ పిలుపునిచ్చారు.స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మండలంలోని సంగెం గ్రామంలో ఏడు రోజుల పాటు ప్రత్యేక శీతాకాల శిబిరం ఘనంగా ప్రారంభమైంది. మంగళవారం సంగెం గ్రామంలోని పంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షత వహించారు.ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నడికట్ల సందీప్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, ఈ ఏడు రోజుల శిబిరం ద్వారా విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలని కోరారు.ఆనంతరం గ్రామ సర్పంచ్ సిటీ స్వరూప వెంకట్రావు మాట్లాడుతూ తమ గ్రామాన్ని ఎన్ఎస్ఎస్ శిబిరం కోసం ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వారం రోజుల పాటు జరిగే స్వచ్ఛభారత్, సామాజిక సర్వే, ఆరోగ్య అవగాహన వంటి కార్యక్రమాలకు గ్రామ పంచాయతీ పక్షాన పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఆనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ (కోఆర్డినేటర్) డాక్టర్ ఈ. రాజకుమార్ మాట్లాడుతూ ఈ శిబిరంలో భాగంగా గ్రామంలో పిచ్చి మొక్కల తొలగింపు, ప్లాస్టిక్ రహిత గ్రామంపై అవగాహన, వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ..ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, గ్రామ పెద్దలు, ఉప సర్పంచి సుధవేని మహేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సుదవేణి భూమయ్య,జె నగేష్,కొమ్ముల మోహన్ రెడ్డి, వార్డు మెంబర్ వల్ల కొండ శ్రీహరి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు సత్వరసేవలు అందిస్తాం.

-కోరుట్ల సబ్ ట్రెజరీ అధికారి ఎన్. లావణ్య

కోరుట్ల ఫిబ్రవరి 24(నేటి మన దేశమ్ ప్రతినిధి): పెన్షనర్లకు ట్రెజరీ శాఖ తరపున సత్వరసేవలు అందిస్తామని కోరుట్ల సబ్ ట్రెజరీ అధికారి ఎన్. లావణ్య అన్నారు. మంగళవారం కోరుట్ల డివిజన్ కేంద్రంలో టి. పి. సి. ఏ. కోరుట్ల డివిజన్ కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ అనారోగ్యంతో భాధ పడుతున్న సందర్భంగా ఆయన స్వగృహం కు పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, జిల్లా, డివిజన్ల , ప్రతినిధులు వెళ్లి పరామర్శించారు. అనంతరం సబ్ ట్రెజరీ అధికారి ఛాంబర్లో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన పెన్షనర్ల పిలుపు పత్రికలను సబ్ ట్రెజరీ అధికారి ఏన్. లావణ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబ్ ట్రెజరీ అధికారి మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం వారి సంఘాల ప్రతినిధులను అభినందించారు. పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ కోరుట్ల డివిజన్ లో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు సకాలంలో వేతనాల, పెన్షన్ల, మెడికల్ రియాంబర్స్ మెంట్, తదితరా ప్రయోజనాల బిల్లులు సత్వరంగా మంజూరు చేస్తున్నా ఎస్ టి వో. లావణ్య, వారి సిబ్బంది సేవలను కొనియాడారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీ లేని పోరాటం చేస్తామని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పందించి దీర్ఘకాలంగా అమలుకు నోచుకోని డి ఏ లు, పీ ఆర్సీ, తదితర డిమాండ్స్ ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోకోరుట్ల డివిజన్ పెన్షనర్ల అధ్యక్షులు పబ్బా శివానందం, ఉపాధ్యక్షులు ఎం. డి. సైఫోద్దీన్,కోశాధికారి ఏన్. లక్ష్మి నారాయణ, రాజయ్య చిలుక గంగారా మ్ , గుంటుక సాంబమూర్తి,జిల్లా కార్యదర్శి పి. హన్మంత్ రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాధమ్, ఉపాధ్యక్షులు ఎం. డి. యాకుబ్, ఎస్ టివో సిబ్బంది శ్రీనివాస్, చందూ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిక్ అన్సారీ కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష

కామారెడ్డ్,ఫిబ్రవరి 24.(నేటి మనదేశమ్ ప్రతినిధి)కామారెడ్డి జిల్లా యందు మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను గురించి సమీక్షించడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు.ఇట్టి కార్యక్రమం లో అడిషనల్ ఎస్పీ, జయరాజ్ జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి, బషీర్ ఆర్ఎల్సి, విజిలెన్స్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తర కొరియా అధికార పార్టీ అత్యున్నత పదవికి మళ్లీ కిమ్

సియోల్: ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్(42) అధికార వర్కర్స్ పార్టీ అత్యున్నత పదవికి తిరిగి ఎన్ని కయ్యారు. దేశ అణ్వాయుధ సామగ్రిని బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారంటూ పార్టీ ప్రతినిధులు కొనియాడినట్లు అక్కడి మీడియా సోమవారం నివేదించింది. రాబోయే అయిదు సంవత్సరాలకు కిమ్ తన రాజకీయ, సైనిక లక్ష్యాలను ఈ సమావేశంలో వివరించినట్లు తెలుస్తోంది. అమెరికా, దాని మిత్ర దేశాలకు హెచ్చరికలు జారీ చేసేలా అణ్వాయుధ వ్యవస్థను కిమ్ రెట్టింపు చేసే అవకాశమున్నట్లు సమాచారం. పార్టీ తన శక్తిమంతమైన కేంద్ర కమిటీ కోసం ఒక కొత్త జాబితాను కూడా విడుదల చేసింది. కొత్త సైనిక లక్ష్యాలను ఆవిష్కరించడానికి కిమ్ ఈ సమావేశాన్ని ఉపయోగించుకుంటారని నిపుణులు పేర్కొన్నారు. ఈ ఎన్నిక కిమ్ నాయకత్వాన్ని మరింత బలపరిచిందని దక్షిణ కొరియా ఏకీకరణ మంత్రిత్వశాఖ ప్రతినిధి యూన్ మిన్ హో పేర్కొన్నారు.

అమెరికాలో తీవ్ర హిమపాతం..

మూడు రోజుల్లో 10 వేల విమాన సర్వీసులు రద్దు

అమెరికాలో మంచు తుపాను తీవ్ర రూపం దాల్చింది. ఈశాన్య ప్రాంతాల్లో భారీగా మంచు కురుస్తోంది. దీంతో లక్షలాది మంది ప్రజలు ఇళ్లకే పరిమితమయ్యారు. మంచు తుపాను, బలమైన ఈదురు గాలుల కారణంగా రవాణా వ్యవస్థలు స్తంభించాయి. వేలాది విమాన సర్వీసులు రద్దయ్యాయి. తుపాన తీవ్రత దృష్ట్యా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నట్లు విమానయాన సంస్థలు ముందుగానే ప్రకటించాయి. శనివారం నుంచి మంగళవారం మధ్య 10,000 కంటే ఎక్కువ విమాన సర్వీసులు రద్దయినట్లు విమానాల ట్రాకింగ్ సర్వీస్ 'ఫ్లైట్‌అవేర్' పేర్కొంది. ఇందులో సోమవారమే 5వేల కంటే ఎక్కువ రద్దయ్యాయని తెలిపింది. న్యూయార్క్‌లోని జేఎఫ్‌కే, లగ్వార్డియా విమానాశ్రయాలు, బోస్టన్ లోగన్, నెవార్క్ లిబర్టీ నుంచి రాకపోకలు సాగించాల్సినవే ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది.

పలు రాష్ట్రాల్లో రైలు, బస్ సేవలు కూడా నిలిచిపోయాయి. న్యూయార్క్ నగరంలోని సెంట్రల్ పార్కులో 15 అంగుళాల కంటే ఎక్కువ మంచు కురిసింది. మరికొన్ని ప్రాంతాల్లో రెండు అడుగులకుపైనే మంచు పేరుకుపోయింది. ఈ భారీ హిమపాతం కారణంగా పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీంతో లక్షలాది ఇళ్ల, వ్యాపార సముదాయాలు అంధకారంలో చిక్కుకుపోయాయి. విద్యుత్ సేవలను పునరుద్ధరించేందుకు సిబ్బంది ప్రయత్నిస్తున్నారని అధికారులు తెలిపారు.

డాలర్ ఆధిపత్యానికి చెక్

- అమెరికా కరెన్సీకి పోటీగా చైనా అడుగులు
- 'కియుషి'లో జిన్‌పింగ్ కీలక వ్యాసం

బీజింగ్: ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దశాబ్దాలుగా ఆధిపత్యం చెలాయిస్తున్న అమెరికా డాలర్ కోటను బద్దలుకొట్టడానికి చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సరికొత్త వ్యూహరచన చేస్తున్నారు. చైనా కరెన్సీ అయిన 'యువాన్'ను అంతర్జాతీయ స్థాయిలో అత్యంత 'బలమైన కరెన్సీ'గా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవడమే కాకుండా, యువాన్‌ను 'గ్లోబల్ రిజర్వ్ కరెన్సీ'గా మార్చడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. శనివారం కమ్యూనిస్ట్ పార్టీ అధికారిక పత్రిక 'కియుషి'లో ప్రచురితమైన ఒక వ్యాసంలో జిన్‌పింగ్ ఈ విషయాలను వెల్లడించారు.

ఆ వ్యాసంలో జిన్‌పింగ్ అమెరికా డాలర్ పేరును నేరుగా ప్రస్తావించలేదు. కానీ ఉద్దేశం మాత్రం స్పష్టంగా అర్థమవుతోంది. అంతర్జాతీయ వాణిజ్యం, పెట్టుబడులు, విదేశీ మారక ద్రవ్య మార్కెట్లలో యువాన్ వాడకాన్ని భారీగా పెంచాలని ఆయన సూచించారు. చైనాను ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక శక్తిగా మార్చడానికి 'బలమైన కరెన్సీ' అత్యవసరమని తేల్చిచెప్పారు.

పెద్దదే, కానీ బలం చాలదు

ప్రస్తుత చైనా ఆర్థిక పరిస్థితిపై జిన్‌పింగ్ ఆసక్తికరమైన విశ్లేషణ చేశారు. "ప్రపంచంలో బ్యాంకింగ్ ఆస్తులు, విదేశీ మారక నిల్వలు, క్యాపిటల్ మార్కెట్ పరిమాణంలో చైనా అగ్రగామిగా ఉంది. మనది చాలా పెద్ద దేశం. కానీ ఆర్థికంగా ఇంకా 'బలమైన' దేశంగా మారాలి. చైనాను నిజమైన ఫైనాన్షియల్ పవర్ హౌస్‌గా మార్చడం అనేది ఒక దీర్ఘకాలిక ప్రక్రియ" అని ఆయన పేర్కొన్నారు. అయితే అమెరికా ఆంక్షల నుంచి తప్పించుకోవడానికి చైనా ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేస్తోంది. అంతర్జాతీయ బ్యాంకింగ్ లావాదేవీల నెట్‌వర్క్ 'స్విఫ్ట్' అమెరికా గుప్పెట్లో ఉంది. దీనికి పోటీగా చైనా, రష్యాలు కలిసి 'సిఫ్స్' (సీఐపీఎస్- క్రాస్-బోర్డర్ ఇంటర్బ్యాంక్ పేమెంట్ సిస్టం)ను ప్రోత్సహిస్తున్నాయి. రష్యా నుంచి ఆయిల్, గ్యాస్ కొనుగోలులో చైనా ఇప్పుడు యువాన్‌నే వాడుతోంది. గత ఏడాది చైనా తన మొత్తం 6.2 ట్రిలియన్ డాలర్ల విదేశీ వాణిజ్యంలో, దాదాపు మూడో వంతు వాణిజ్యాన్ని సొంత కరెన్సీలోనే జరిపింది.

ట్రంప్ వార్నింగ్ : బీజింగ్, మాస్కోలు ఇప్పుడు 'బ్రిక్స్' వేదికగా డాలర్‌కు చెక్ పెట్టాలని చూస్తున్నాయి. 10 దేశాల కూటమిగా మారిన బ్రిక్స్, ఉమ్మడి కరెన్సీని లేదా 'బ్రిక్స్ పే' సిస్టమ్‌ను తీసుకురావాలని యోచిస్తోంది. ఈ ఏడాది భారత్ వేదికగా జరగనున్న బ్రిక్స్ సదస్సులో దీనిపై చర్చ జరిగే అవకాశం ఉంది. అయితే, డాలర్ ఆధిపత్యాన్ని సవాలు చేస్తే బ్రిక్స్ దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. అయితే ఈ బెదిరింపులకు చైనా లంగడం లేదు. పాశ్చాత్య దేశాల ఆర్థిక నమూనాకు భిన్నంగా చైనా నమూనా ఉంటుందని జిన్‌పింగ్ తెలిపారు.

తైవాన్‌లో భూకంపం



తైపీ : తైవాన్‌లో మంగళవారం స్వల్ప భూకంపం చోటుచేసుకుంది. తైవాన్ ఈశాన్య కౌంటీ యిలాన్ తీరంలో 5.6 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు వాతావరణ విభాగం తెలిపింది. భూకంప కేంద్రం 66.8 కి.మీ (41.5 మైళ్లు) లోతులో, కౌంటీ ప్రభుత్వ స్థానం నుండి 16.9 కి.మీ దూరంలో మరియు తీరప్రాంత జలాల్లో ఉందని పేర్కొంది. భూకంపం ధాటికి రాజధాని తైపీలో భవనాలు కొద్దిసేపు కంపించాయి. తైవాన్ రెండు టెక్టోనిక్ ప్లేట్ల జంక్షన్ సమీపంలో ఉందని మరియు భూకంపాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపింది. ప్రాణ, ఆస్తి నష్టానికి సంబంధించిన నివేదికలు రావాల్సి వుంది.

వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24: నేటి మన దేశమ్ ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రజా, ఆరోగ్య ఉద్యోగుల సంఘం స్టేట్ ప్రెసిడెంట్ కర్నేటి సాయి రెడ్డి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్, ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని వైద్య ఆరోగ్య సిబ్బంది సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా తెలంగాణ వైద్య, ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం (హెచ్1) అప్లికేటెడ్ ఐఎన్ టియుసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎండి అజీజ్, ప్రధాన కార్యదర్శిగా తోట రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా జనార్ధన్, కోశాధికారిగా వెంకటరమణ, లీగల్ అడ్వైజర్ గా అబూజార్ అహ్మద్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకుముందు టీఏం పిహెచ్ఈ (హెచ్ 1) గౌరవ అధ్యక్షులు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది రషీద్, రవి, లక్ష్మి, జ్యోతి, శ్రీధర్, రవీందర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అఫ్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

టీజీ ఐపాస్ ద్వారా పరిశ్రమల అనుమతులు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ పి ప్రవీణ్య

సంగారెడ్డ , జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్): జిల్లా లో పరిశ్రమల అనుమతుల ప్రక్రియలో ఆలస్యం జరగకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న టీజీ ఐపాస్ విధానం ప్రకారం పారదర్శకతతో ,వేగవంతంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు . మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ--టీఎస్ ఐపాస్ ఉ సిఎస్ఆర్ నిధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పరిశ్రమల అనుమతుల ప్రక్రియలో ఆలస్యం జరగకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న టీజీ ఐపాస్ విధానం ప్రకారం పారదర్శకత, వేగం తప్పనిసరి అని స్పష్టం చేశారు. పరిశ్రమలకు అవసరమైన అన్ని అనుమతులను ఒకే వేదికపై అందించే విధానాన్ని అధికారులు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. కాలుష్య నియంత్రణ మండలి అనుమతుల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లుకు తావుకుండా అధికారులు ఖచ్చితత్వంతో వ్యవహరించాలనిపేర్కొన్నారు.ఈ సమావేశంలో సిఎస్ఆర్ నిధుల వినియోగంపై కూడా కలెక్టర్ విస్తృతంగా సూచనలు చేశారు. విద్య, ఆరోగ్యం, హాస్టల్ సంక్షేమం వంటి అత్యవసర రంగాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ప్రభుత్వ శాఖలు ప్రతిపాదించిన అత్యవసర అభివృద్ధి కార్యక్రమాలకు సిఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించాల్సిన అవసరాన్ని వివరించారు.సంక్షేమ శాఖల హాస్టళ్లలో విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు న్యూట్రిషన్ కిట్ల సరఫరా, మెడికల్ కళాశాల స్పోర్ట్స్ గ్రౌండ్ అభివృద్ధి , విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాసుల ఏర్పాటు, మోడల్ స్కూల్స్--సైన్స్ ల్యాబ్‌ల అభివృద్ధి, ఆర్వో వాటర్ ప్లాంట్లు , టాయిలెట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న హాస్టల్ భవనాల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఈ డెబ్ల్యు ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . పారిశ్రామిక వేత్తల సహకారంతో సిఎస్ఆర్ నిధులను పారదర్శకంగా వినియోగించాలన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పాండు, సిపిఒ బాలశౌరి, జిఎం డిఐసి తుల్జారాం నాయక్, ఎల్‌డిఎం నర్సింగరావు, ఇడబ్ల్యుఐడిసి ఇంజనీరింగ్ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

నకిలీ సిగరేట్ల అమ్మకాలపై ఆకస్మిక దాడులు -టాస్క్‌ఫోర్స్ సిఐ నటేష్

వేములవాడ, ఫిబ్రవరి 24: నేటి మన దేశమ్ ప్రతినిధి నకిలీ సిగరేట్ల విక్రయాలపై వేములవాడ పట్టణంలో పలు కిరాణా,సూపర్ మార్కెట్,పాన్ షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించినట్లు టాస్క్‌ఫోర్స్ సిఐ నటేష్ తెలిపారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లాలో నకిలీ సిగరేట్ల విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారం మేరకు వేములవాడ పట్టణంలో పలు కిరాణా షాప్స్,సూపర్ మార్కెట్లు, పాన్ షాప్ లలో ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందని, ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ సిగరేట్లు విక్రయించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు.ఇలాంటి అక్రమ విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, వ్యాపారులు చట్టాలను పాటించాలని సూచిస్తూ, నకిలీ సిగరేట్ల తయారీ లేదా విక్రయాలపై ఏవైనా సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని కోరారు. అక్రమ కార్యకలాపాల నిర్మూలనకు పోలీసులకు ప్రజల సహకారం అవసరమని ఇన్స్పెక్టర్ పేర్కొన్నారు.
ఈ టాస్క్ లో టాస్క్ఫోర్స్ సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

ఇరాన్‌లో కూలిన ఆర్మీ హెలికాప్టర్

టెహ్రాన్ : ఇరాన్ ఆర్మీ హెలికాప్టర్ మంగళవారం కూలిపోయింది. ఈ ఘటనలో పైలెట్, కో పైలెట్ సహా నలుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు దక్షిణంగా 330కి.మీ దూరంలో ఉన్న డోర్చే పట్టణంలో ఈ ప్రమాదం జరిగిందని ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఇస్ఫహాన్‌లో ఇరాన్ ప్రధాన వైమానిక స్థావరం, అణు కేంద్రం ఉన్నాయి. ఈ అణు కేంద్రంపై గతేడాది జూన్‌లో ఇజ్రాయిల్‌కు మద్దతుగా అమెరికా దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ హెలికాప్టర్‌ను శిక్షణ కోసం వినియోగిస్తున్నారని, శిక్షనిస్తుండగా కూరగాయల మార్కెట్‌పై కూలిపోయిందని ఇరాన్ అధికారులు తెలిపారు. ప్రమాదంలో సిబ్బందిసహా మార్కెట్‌లోని ఇద్దరు వ్యక్తులు మరణించారని అన్నారు. వారంలో ఇది రెండవ ప్రమాదం. ఇరాన్ పశ్చిమ నగరమైన హమెడాన్ సమీపంలో ఎఫ్-4 యుద్ధ విమానం కూలిపోవడంతో పైలెట్ మరణించారు.

మాకంటే వారి వద్దే శక్తిమంతమైన ఆయుధాలు : పాక్ మంత్రి

పాకిస్థాన్ ప్రభుత్వానికి కొన్నేళ్లుగా బలోచ్ రెబెల్స్ పంటి కింద రాయిలా మారారు. వారివద్ద అమెరికా ఆయుధాలు ఉన్నాయని పాక్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలు చేశారు. వాటిలో నైట్ విజన్ డివైజ్‌లు, రైఫిళ్ల వంటి అధునాతన ఆయుధాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాంటివి తమ సైన్యం వద్ద కూడా లేవన్నారు. ఈ మేరకు ఆయన నేషనల్ అసెంబ్లీలో మాట్లాడారు. పాక్ ప్రావిన్స్ బలోచిస్థాన్ వైశాల్యం, రెబెల్స్ వద్ద ఉన్న అధునాతన ఆయుధాల కారణంగా వారితో పోరాడేందుకు పాక్ సైన్యం ఇబ్బందిపడుతోందని మంత్రి అంగీకరించారు. "వారివద్ద 2 మిలియన్ల విలువైన రైఫిల్ ఉంది. అది మనవద్ద లేదు. 4000 డాలర్లు నుంచి 5000 డాలర్ల విలువైన థర్మల్ వెపన్ సైట్స్ ఉన్నాయి. ఇలాంటి ఆయుధాలన్నీ వారికి ఎక్కడినుంచి వస్తున్నాయి..? వీటిల్లో కొన్ని అమెరికా ఆయుధాలు కూడా ఉన్నాయి. ఈ ఉగ్రవాదుల నాయకులు అఫ్గానిస్థాన్‌లో ఉన్నారు. అక్కడి నుంచే వారికి మద్దతు లభిస్తోంది. ప్రభుత్వవ్యతిరేక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నవారితో చర్చలు జరపలేం. దాడులు ఆపకపోతే.. పరిణామాలు తీవ్రంగా ఉంటాయి" అని బలోచ్ రెబెల్స్‌ను మంత్రి హెచ్చరించారు. ఇరాన్, అఫ్గానిస్థాన్ సరిహద్దుకు సమీపంలోని బలోచిస్థాన్ కేంద్రంగా వేర్పాటువాద సంస్థ బలోచ్ లిబరేషన్ ఆర్మీ (దీూూ) కార్యకలాపాలు నిర్వహిస్తోంది. దీనిని అమెరికా ఉగ్రసంస్థగా గుర్తించింది. ఈ సంస్థ సైన్యానికి చెందిన మౌలికసదుపాయాలు, పోలీసులు, స్థానిక అధికారులపై కొన్నేళ్లుగా దాడులు చేస్తోంది. ఇటీవల బలోచిస్థాన్ ప్రావిన్సులోని వేర్వేరు ప్రాంతాల్లో రెబెల్స్ దాడులు చేశారు. దాంతో పాకిస్థాన్ కౌంటర్ ఆపరేషన్ నిర్వహించింది. ఈ ఘటనల్లో 200 మంది వరకు రెబెల్స్‌తో పాటు పౌరులు, భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

ఇరాన్‌తో ఉద్రిక్తతల వేళ.. అమెరికా యుద్ధనౌకలో 'టాయిలెట్ వార్'

అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న నేపథ్యంలో ఇప్పటికే భారీస్థాయిలో అమెరికా సైన్యం ఇరాన్‌ను చుట్టుముట్టిన విషయం తెలిసిందే. అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ సహా పలు యుద్ధనౌకలను ఇరాన్ దిశగా తరలించింది. అయితే యుద్ధం ప్రారంభించకముందే అమెరికా సిబ్బంది తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. విమాన వాహక నౌకలో విధులు నిర్వహిస్తోన్న 4500 సిబ్బంది 'టాయిలెట్' కష్టాలను ఎదుర్కొంటున్నట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ నివేదికలు వెల్లడిస్తున్నాయి. నివేదికల ప్రకారం.. ఎనిమిది నెలలుగా నడి సముద్రంలో ఉన్న యుద్ధనౌకలోని మురుగునీటి వ్యవస్థలో ఇటీవల వైఫల్యం తలెత్తింది. యుద్ధనౌక నిరంతరం కదులుతున్నందున, సరైన నిర్వహణ లేకపోవడం వల్ల అందులో ఉన్న మొత్తం 650 మరుగుదొడ్లలో చాలా వరకు పనిచేయడం లేదు. దీంతో మహిళా సిబ్బందితో పాటు పురుషులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బాత్రూంను ఉపయోగించు కోవాలంటే సిబ్బంది రోజు దాదాపు 45 నిమిషాల పాటు క్యూలో నిల్చోవాల్సి వస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి నౌకలోని సాంకేతిక నిపుణులు రోజుకు 19 గంటలు పనిచేస్తున్నా లాభం లేకుండా పోతోంది.

న్యాయవాద పరిరక్షణ బిల్లు ను చట్టం చేయాలి

నారాయణపేట ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): వృత్తి నిర్వహణలో తమ బాధ్యతలు నిర్వహిస్తున్న న్యాయవాదులు ప్రతి బాధితుల ఆధ్వర్యంలో జరుగుతున్న దాడులలో ఇప్పటికే దాదాపు 51 మంది న్యాయవాదులు బలైన కరుణాన ప్రభుత్వ పరిశీలనలో ఉన్న న్యాయవాద పరిరక్షణ బిల్లును వెంటనే చట్టంగా మార్చాలని రాష్ట్రవ్యాప్తంగా నలుమూలల నుండి జరుగుతున్న న్యాయవాద పాదయాత్రలకు మద్దతుగా నారాయణపేట ఆధ్వర్యంలో అధ్యక్షుడు దామోదర్ గౌడ్ నాయకత్వన్న రెండవ రోజు నిరాహార దీక్షలో కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ సహాయ న్యాయవాది భారతి ఉపాధ్యక్షుడు నందు నామాజీ న్యాయవాది ఏజిపి సతీష్ గౌడ్ సుజేంద్ర శెట్టి లను నిరాహార దీక్షలో కూర్చున్నారు నిరాహార దీక్షలో కూర్చున్న న్యాయవాదులకు పూలమాలనేసి ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ శివరాజ్ కూర్చోబెట్టారు ఇంకా ఈ కార్యక్రమంలో ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సాలిమ్ నారాయణ పి నరసింహులు యాదవ్ విజయభాస్కర్ రెడ్డి టి రామచంద్రయ్య అడ్వకేట్ ప్రవీణ్ కుమార్ నామాజీ రవికుమార్ శ్రీకాంత్ చామకూర వినోద్ కుమార్ అమిరుద్దీన్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన ఎర్రివే అలివే 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ మరియు పోలీస్ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడతు రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా డ్రైవర్లకు కలర్ బ్లైండ్, వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అని అలాంటి వారికి చికిత్స ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ ముఖ్యంగా డ్రైవర్లకు సమస్యలు లేకుండా కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవసరమని తెలిపారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఆటో, టాక్సీ డ్రైవర్‌కు కంటి వైద్య పరీక్షలు నిర్వహించాలనే ఉద్దేశంతో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు అందించడమే కాకుండా, తగిన చికిత్సలు కూడా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందించబడతాయని ఎస్పీ వివరించారు. డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై పలు ముఖ్య సూచనలు చేశారు. వాహనాలు నడిపేటప్పుడు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు రహదారి సూచనలను పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, కారులో సీట్ బెల్ట్ మరియు ద్విచక్ర వాహనంపై హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ వినియోగించరాదని, అలసట లేదా నిద్రలేమి ఉన్నప్పుడు వాహనం నడపవద్దని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన లైసెన్స్, ఇన్సూరెన్స్, పూయీ, రిజిస్ట్రేషన్ వంటి పత్రాలు చెల్లుబాటు అయ్యేలా చూసుకోవాలని, బ్రేకులు, లైట్లు, టైర్లు సరిగా ఉన్నాయో లేదో నిరంతరం పరిశీలించాలని సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్త ప్రాణాలను కాపాడగలదని ఎస్పీ పేర్కొన్నారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 70 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డీ ఎం ఆర్ఎండి రియాజ్ హూల్ హాక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీ ఐ శివ శంకర్, ఆర్ ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ లు సునీల్,మల్లికా, సాయి ఆదిత్య, కనిగిరి శేఖర్ టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, ఆర్ ఎస్ ఐ లు శ్వేత, శిరీష, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి పంటలను సందర్శించిన ఎమ్మెల్యే పాయం.

ఆత్మీయ స్వాగతం పలికిన రైతు కుటుంబాలు

రైతు కుటుంబాలను అభినందించిన స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఫిబ్రవరి 24: బూర్గంపహాడ్ (నేటి మన దేశమ్ ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని లక్ష్మీపురం గ్రామ ఆదర్శ రైతులు యారం లక్ష్మిరెడ్డి ఆర్గానిక్ పంటలను నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ఆర్గానిక్ పంటల సాగు పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించాలని, ఆర్గానిక్ వినియోగం వల్ల ఆరోగ్యంతో కూడిన ఆదాయం లభిస్తుందని, ఆర్గానిక్ పంటలకు అంతర్జాతీయ మార్కెట్లో మంచిధర లభిస్తుందని రైతులు ప్రాణాంతకమైన రసాయన ఎరువులను వీడి, సేంద్రీయ ఎరువులను వాడి అధిక దిగుబడులు సాధించాలని కోరిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలోసంబంధిత మండల అధికారులుస్థానిక రైతులు, వారి కుటుంబసభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, వ్యవసాయ కూలీలు, మీడియా మిత్రులు, పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...!!

రెండు నెలల చిన్నారిని చిదిమేసిన వైనం

న్యాయం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా రజక సంఘ నాయకుల డిమాండ్

కోదాడ, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): పసిప్రాణాన్ని బలిగొన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామ రజక సంఘ నాయకులు గరిడేపల్లి రాము డిమాండ్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా కొమురెల్లి అనే గ్రామంలో గణేష్ మౌనిక దంపతులకు జన్మించిన రెండు నెలల చిన్నారి అగ్రకుల నాయకుల ఆకృత్యాలకు బలి అయిన సంఘటన విషయం విధేయతమే. ఈ విషయంపై రజక సంఘం నాయకుడు రాము మాట్లాడుతూ దళితురాలు ఒక జాతరలో దైవదర్శన కోసం వెళ్ళిన సందర్భంలో సంబంధిత వ్యక్తులపై దైవదర్శనం కల్పించకుండా రెండు నెలల చిన్నారితో వచ్చిన మహిళపై విచక్షణ రహితంగా దైవదర్శనానికి అనుమతించకుండా ఆమెపై దాడి చేశారు దేవదర్శనానికి వెళ్లిన సదరు మహిళ కుటుంబం తో శ్రీనివాసరెడ్డి సతీష్ లు గుడి లోపలికి వెళ్లాలంటే రొక్కం చెల్లించాలని డిమాండ్ చేశారు సదరు బాధిత మహిళ డబ్బులు ఎందుకు చెల్లించాలని దైవదర్శనానికి ఉచిత అనుమతి ఇవ్వాలని వారితో వాగ్వాదానికి దిగారు ఈ నేపథ్యంలో శ్రీనివాసరెడ్డి , సతీష్ రెడ్డి అను వ్యక్తులు వారినీ గుడి లోపలకి అనుమతించడానికి అభ్యంతరం వ్యక్తం చేస్తూ సదరు మహిళా కుటుంబంపై బాగ్వాదానికి దిగారు ఈ నేపథ్యంలో ఇరు వర్గాలకు వాగ్వాదం చోటుచేసుకోవడంతో మహిళపై శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి అనుచరులతో దాడి చేశారు. కాగా మహిళా ఒడిలో ఉన్న రెండు నెలల చిన్నారి శ్రీనివాసరెడ్డి అతని అనుచరులతో చేసిన దాడిలో మృతి చెందింది. కాగా ఈ చిన్నారి మృతిపై తల్లిదండ్రులు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజలు అగ్రవర్గ అహంకారంతో ఉన్న సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అగ్రకులవర్గ న్యాయాధితను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సదరు తల్లిదండ్రులు కోల్పోయిన పసిపాప ప్రాణాన్ని ఈ అగ్రకుల వర్గాలు తెచ్చేయగలరా అని ఆయన ప్రశ్నించారు. కులవర్గాలను అడ్డం పెట్టుకొని రాజ్య పాలన సాగిస్తున్న వ్యక్తులను వెంటనే ప్రభుత్వ పరంగా శిక్షించి సదరు బాధిత కుటుంబం చిన్నారికి న్యాయం చేకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

మణుగూరులో నిద్ర మాను వృక్షాల నరికివేతపై అటవీ శాఖ స్పందించాలి

కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ ఏవో కె.యస్. ఎన్ మూర్తి కి ఫిర్యాదు చేసిన సామాజిక సేవకులు కర్నే బాబురావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఫిబ్రవరి 24: పినపాక నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లామణుగూరు ఏరియాలో నిద్రమాను వృక్షాల నరికివేత పై అటవీ శాఖ స్పందించాలని కోరుతూ సోమవారం నాడు జిల్లా ఫారెస్ట్ ఏవో కె ఎస్ ఎన్ మూర్తి కి ఫిర్యాదు చేసినట్లు మణుగూరు ఏరియా సామాజిక సేవకులు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఏరియా సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సుమారు యాభై సంవత్సరాలు వయసున్న సింగరేణి ప్రారంభ దిశలో నాటిన నిద్రమాను వృక్షాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా నరకించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని. కాండం మరియు కొమ్మలు మాయం చేశారనీ ఆయన ఆరోపించారు, వీటి మీద విచారణ చేసి హరిత చట్టం ప్రకారం వారి మీద తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ విషయంపై అటవీ శాఖ స్పందించకపోతే గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయించనున్నట్లు తెలిపారు అంతేకాకుండా పీవీ కాలనీలో అనుమతి లేకుండా నరికించిన ఇతర వృక్షాలపై కూడా విచారణ జరిపించి చెట్లను నక్కకుండా పర్యావరణ పరిరక్షణ తగు చర్యలు చేపట్టాలని కోరారు.

తెలంగాణ ఇన్నోవేషన్ పంచాయితీ పోస్టర్ల ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి,ఫిబ్రవరి 24.(నేటి మనదేశమ్ ప్రతినిధి) టీజేఐసీ తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో నూతన ఆవిష్కరణ ప్రోత్సహించడానికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఎన్నో వేషన్ నిర్వహించబోతోంది. కామారెడ్డి నిజామాబాద్ నిర్మల్ జిల్లాలకు సంబంధించిన యువతను ప్రోత్సహించడానికి ఈనెల 28న ఇన్నోవేషన్ పంచాయతీ పేరుతో నిజామాబాద్ హైట్ టవర్లు ఈ కార్యక్రమం నిర్వహించబోతున్నారు. టీజీఏసి కామారెడ్డి జిల్లా సెంటర్ గా స్థానిక ఆర్కే డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఉన్నందున వారి ఆధ్వర్యంలో మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఇండస్ట్రియల్ అధికారి, జిల్లా సైన్స్ అధికారి, డి పి ఆర్ ఓ తిరుమల, ఈ డి ఓ , ఇతర టీజీఏసి మెంబర్స్ ఆర్కే కళాశాల సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి ప్రిన్సిపల్స్ విద్యార్థులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలోని యువత ఎవరైనా నూతనంగా ఆవిష్కరణలు చేపట్టే ఆలోచన ఉన్నవారు 28 నిజామాబాద్ లో జరిగే కార్యక్రమంలో పాల్గొని సహకారం తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కాలర్‌షిప్‌లతో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ చేయూత.....

నేరేడ్ మెట్, ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఒంటరి తల్లి లేదా తండ్రి ఆధారంగా ఉన్న విద్యార్థులకు శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆర్థిక సహాయం అందించింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. అసోసియేషన్ ప్రతినిధి సాయికిరణ్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ప్రతికూల పరిస్థితులు విజయానికి అడ్డంకులు కాదని, లక్ష్యసాధనకు పట్టుదలే మూలమని వివరించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. జేపీ మోర్గాన్ ప్రతినిధి రాజేశ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాల పెంపు దిశగా అవసరమైన కంప్యూటర్ కోర్సుల్లో తమ సంస్థ తరఫున ఉచిత శిక్షణ అందించనున్నట్లు ప్రకటించారు. ఈ శిక్షణ విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో చైతన్య రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బండి రాజు మాట్లాడుతూ దాతల ఆదరణ అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మెరుగైన ఫలితాలు సాధించి, సహకరించిన వారి నమ్మకాన్ని నిలబెట్టాలని సూచించారు. తమ విద్యకు అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన అసోసియేషన్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయాన్నిఅకస్మికంగా తనిఖీ చేసిన మంగళవారం రోజున ఉదయం సమీకృత కలెక్ట రేట్ భవనంలోని ముఖ్య ప్రణాళిక అధికారి కార్యలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హరిత అకస్మికంగా తనిఖి చేసి సిబ్బంది హాజరు రిజిస్టరును పరిశీలించి కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు సమయ పాలన పాటించారని ముఖ్య ప్రణాళిక అధికారిని అడిగి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమములో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్ పరిక్షల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు.

జిల్లా కలెక్టర్ కె. హరిత

ఆసిఫాబాద్ ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): ఇంటర్ పరిక్షల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు జిల్లాలో ఇంటర్మీడియట్, ప్రథమ ద్వితీయ పరిక్షల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 25 నుండి మార్చి 18 వరకు ఇంటర్, ప్రథమ, ద్వితీయ సవత్సరం పరిక్షలు ఉదయం 9గం. నుండి మద్యాహ్నం 12గం.వరకు ఉంటాయని తెలిపారు. ఇంటర్ పరిక్షల కొరకు 19 పరిక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఒకేషనల్ కోర్సుకు చెందిన 9716. మంది విద్యార్థులు పరిక్షలకు కేంద్రంలో త్రాగునీరు,పారిశుద్యం,సరిపడ పర్నిచర్, వెలుతురు,ఫ్యాన్లు,విద్యుత్ సరఫరా వుండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పరిక్ష కేంద్రం వద్ద బి.ఎన్.ఎస్ 163 చట్టం ప్రకారం 144 సెక్షన్ ఉంటుందని పరిక్షలు జరిగే సమయాలలో జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వుంచేల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రశ్న,జవాబు పత్రాల తరలింపులో జాగ్రత్తలు తీసుకుంటా మన్నారు. పరిక్ష కేంద్రం వద్ద అవసరమైన మందులు, ఓ ఆర్ యస్ ప్యాకెట్లలో వైద్య సిబ్బంది వుంటారని, పరిక్ష కేంద్రంలో సెల్ ఫోన్లు, ఎలక్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. విద్యార్థులు పరిక్ష సమయానికి ముందే పరిక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. సమయానికి చేరుకునేల ఆర్ టి సి బస్సులు నడిచేల చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్షలను ప్రశాంతంగా జరిగేల అధికారులు సమన్వయంతో పని చేసేలా పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

దివ్యాంగురాలు పై అత్యాచారం నేరం రుజువు కావడంతో ముద్దాయికి 20 ఏళ్ల జైలు శిక్ష

పోక్సో కేసులో న్యాయమూర్తి తీర్పు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఫిబ్రవరి 24: బూర్గంపహాడ్ (నేటి మన దేశమ్ ప్రతినిధి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక గాంధీనగర్ నివాసి అయిన నూన పత్. నవీన్ కిమానసిక రోగిపై అత్యాచారం, కిడ్నాప్ చేసిన ఘటనలో బూర్గంపహాడ్ సారపాక గాంధీనగర్ కి చెందిన నూనపత్ నవీన్ కు ఫోక్సో యాక్ట్ ప్రకారం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 5 వేల జరిమానా విధించారు. ఈ మేరకు సోమవారం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి (ఫోక్సో స్పెషల్ సెషన్స్ జడ్జి) ఎస్.సరిత తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.. తన సోదరుడి కుమార్తె, మానసిక రోగి కనిపించడం లేదని బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన చెందిన ఇడ్డి రంగా 19:3:2019న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. బూర్గంపహాడ్ సారపాక గాంధీనగర్కు చెందిన నూనపత్ నవీన్.. మానసిక రోగి అయిన మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసినట్లు తేలింది. దీంతో కోర్టులో చార్జీషీట్ దాఖలు చేశారు. 13 మంది సాక్షులను విచారించగా నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు చెప్పారు.

డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాల అందజేత.-ఎస్పీ అఖిల్ మహాజన్

అదిలాబాద్ ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్ ప్రతినిధి. జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు రాష్ట్ర డిజిపి డి.శివధర్ రెడ్డి గారిచే ప్రారంభిం చబడిన"అరైవ్ అలైవ్ 2.0" కార్యక్రమం సందర్భంగా ఈరోజు ఉదయం గుడిహత్నూర్ మండలంలోని మన్నూరు గ్రామం నందు గల "ఎస్ కన్వెన్షన్" హాల్ లో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ ,లారీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల లో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మంచి కంటి చూపుతో ప్రమాదాల నివారణ సాధ్యం అని తెలిపారు. ప్రతి ఒక్క ఆటో యజమాని "అభయ మై టాక్సీ ఇస్ సేఫ్" అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని,దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులతో నడుపుతున్న వాహనాలపై,ఆటోల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఆటోలు,వాహనాల ద్వారా నేరాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు సిహెచ్ రమేష్ ,బండారి రాజు,ఎస్ఐ లు ఇమ్రాన్,శ్రీకాంత్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ విద్యాసంస్థల పై విద్యాశాఖ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలి

అధిక వసూలు చేస్తున్న విద్యాసంస్థలను,విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ల పై కఠిన చర్యలు తీసుకోవాలి

విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడితే సహించేది లేదు

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఫిబ్రవరి 24 :పినపాక నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అశ్వాపురం మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉన్న అన్ని ప్రైవేటు విద్యాసంస్థల పై తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను అఖిల భారత విద్యార్థి సమాక్య (ఏ.ఐ.ఎస్.ఎఫ్)రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఉన్న అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు పరీక్షల పేరిట అధిక వసూలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు.అలానే విద్యాసంస్థల్లో ఏదైనా ఫీజ్ పెండింగ్ లో ఉంటే పరీక్షలు రాయనివ్వమని,హాల్ టికెట్స్ ఇవ్వమని బెదిరిస్తున్నారని అన్నారు.అలా బెదిరించడం వలన విద్యార్థులు మనస్తానికి లోనై ఏదైనా చేసుకుంటే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు.అలా బెదిరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని,జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేటు విద్యాసంస్థల చైర్మన్ లకు ప్రిన్సిపాల్ లకు విద్యాశాఖ అధికారులు సమావేశం ఏర్పాటు చేసి ఛైర్మన్ లకు ప్రిన్సిపాల్ లకు తగు సలహాలు,సూచనలు ఇవ్వాలని లేని యడల విద్యార్థిని విద్యార్థులకు జరాగకూడనిది ఏదైనా జరిగితే సహించేది లేదని జిల్లాలో ఉన్న అన్ని ప్రైవేట్ సంస్థలను అడ్డుకుంటాం అని హెచ్చరించారు.

గోదావరి పుష్కరాలు-2027కు కట్టుదిట్టమైన భద్రతా ప్రణాళిక

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల, ఫిబ్రవరి 24(నేటి మన దేశమ్ ప్రతినిధి)::రాబోయే గోదావరి పుష్కరాలు--2027 నిర్వహణకు సంబంధించి భద్రతా పరంగా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పుష్కరాలు జరిగే ప్రాంతాల పోలీస్ స్టేషన్ల ఎస్.ఐలు, సంబంధిత సి.ఐలు, డి.ఎస్.పిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పోలీస్ శాఖ తరఫున చేపట్టాల్సిన సమగ్ర భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ అండ్ పార్కింగ్ నియంత్రణ, సీసీటీవీ కెమెరాల విస్తృత ఏర్పాటు, మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు, విఐపీ ఘాట్‌లు, పుష్కర ఘాట్‌లు, తాత్కాలిక స్నాన ఘాట్‌ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే పుష్కరాలను పురస్కరించుకొని జిల్లాకు ప్రతిరోజు సుమారు 15 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారి భద్రతను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. గత పుష్కరాల అనుభవాలను విశ్లేషించి, ఈసారి మరింత కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రధాన స్నాన ఘాట్‌లు, మంగళ ఘాట్, విఐపీ ఘాట్‌లు, పుష్కర హారతి ప్రదేశాలు, ఇరుకు రహదారులను హై రిస్క్ ప్రాంతాలుగా గుర్తించి అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని తెలిపారు.ప్రతి ఘాట్‌కు ప్రత్యేక అత్యవసర మార్గం కేటాయించి అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలు సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుష్కరాల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక రూట్ మ్యాప్ సిద్ధం చేసి, వాహనాల రాకపోకలకు వన్‌వే మరియు ప్రత్యామ్నాయ మార్గాలను అమలు చేయాలని, పార్కింగ్ స్థలాలను ముందుగానే గుర్తించి ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డి.ఎస్.పిలు రఘు చందర్, రాములు, సి.ఐలు అనిల్ కుమార్, సుధాకర్, రామ్ నరసింహా రెడ్డి, సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.ఐలు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్,పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి-కలెక్టర్ రాజర్షి షా.

అదిలాబాద్ ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్ ప్రతినిధి. ఇంటర్మీడియట్,పదవ తరగతి పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.మంగళవారం,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,హైదరాబాద్ నుంచి,ఇంటర్మీడియట్, పదవతరగతి పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో కలిసి, అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ,ఎస్ఎస్ సి,ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా పూర్తి చేయాలన్నారు.పరీక్షల నిర్వహణపై పలు అంశాలను చర్చించారు.పరీక్షల నిర్వహణపై వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఇంటర్మీడియట్ కు సంబంధించి జిల్లాల్లో మొత్తం రేపటి నుంచి,మార్చి 18 వరకు,8635 మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు, 8891 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు,మొత్తం కలిపి 17,526 విద్యార్థులు, 31 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారని అన్నారు.పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మార్చి 14వ తేదీ నుంచి,ఏప్రిల్ 16 వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి,12.30 వరకు,52 పరీక్షా కేంద్రాల్లో మొత్తం10,928 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి,రాజేశ్వర్, ఆర్డీఓ రత్నకళ్యాణి,డిఐఈఓ గణేష్ జాదవ్,డిపివో రమేష్, వైద్య ,రవాణా,ఇతర శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ విజయాలు జిల్లాకు గర్వకారణం.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (నేటి మనదేశమ్),రాష్ట్ర యువజన సర్వీసులు మరియు క్రీడా శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు సాధించిన విజయాలు జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ పోటీలలో జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాలలో ప్రతిభ కనబరచి మొత్తం 54 పతకాలు సాధించడం విశేషమని అన్నారు .ఈ సందర్భంగా మంగళవారం ఐడీఓసి కార్యాలయం లో జిల్లా కలెక్టర్ పతక విజేతలను అభినందించి, వారి కృషిని ప్రశంసించారు. క్రీడాకారులు సాధించిన 15 బంగారు, 19 వెండి, 20 కాంస్య పతకాలు జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని తెలిపారు. ముఖ్యంగా అథ్లెటిక్స్ విభాగంలోనే 31 పతకాలు సాధించడం జిల్లాలో క్రీడా అభివృద్ధి దిశగా సానుకూల పరిణామమని తెలిపారు .గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన యువ క్రీడాకారులు కూడా సమానంగా ప్రతిభ చాటుకోవడం అభినందనీయమని, క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందుతాయని కలెక్టర్ అన్నారు. క్రీడలు విద్యతో పాటు సమాన ప్రాధాన్యత పొందాలని, పాఠశాల స్థాయిలోనే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సూచించారు.క్రీడాకారుల విజయాలలో కోచ్‌లు, శిక్షకులు, పాఠశాలల ప్రిన్సిపాళ్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారుల సహకారం ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో కూడా జిల్లా క్రీడాకారులు రాణించేలా అవసరమైన శిక్షణ, మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి యం. పరంధామ రెడ్డి, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనురాధ, అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ మహిధర్, కొమరారం వెంకటనారాయణ (ఏఎస్ఓ, ట్రైబల్ వెల్ఫేర్), బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ మట్టపర్తి రమేష్, టైక్వాండో సెక్రటరీ రమేష్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సెక్రటరీ వెంకటరామిరెడ్డి, మంజిలాల్ (పీడీ), నాగలక్ష్మి (పీడీ), చైతన్య (పీడీ), వాసు, నాగేందర్, నాగరాజు, మాలికార్జున్, గిరిప్రసాద్, కావేటి రమేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్ల ప్రతిపాదనలు సమర్పించాలి.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ) శైలజ రామయ్యర్..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 24, (నేటి మనదేశమ్),రాష్ట్రంలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు తక్షణమే సిద్ధం చేసి సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ) శైలజ రామయ్యర్ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీర ప్రాంత జిల్లాల కలెక్టర్లు మరియు సంబంధిత శాఖల అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పుష్కరాల నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై పూర్తి స్థాయి ప్రణాళికతో నివేదికలు తయారు చేయాలని సూచించారు. పుష్కర స్నానానికి రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పారిశుద్ధ్యం, శుద్ధి చేసిన త్రాగునీటి సరఫరా, తాత్కాలిక వైద్య శిబిరాల ఏర్పాటు, అంబులెన్స్ సదుపాయం, గజ ఈతగాళ్ల నియామకం, బలమైన పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, తాత్కాలిక మరుగుదొడ్లు, విద్యుత్ మరియు వెలుగుల ఏర్పాట్లు తదితర అన్ని మౌలిక సదుపాయాల కల్పనపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు.ముఖ్యంగా భద్రాచలంలో గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. భద్రాచలం గోదావరి తీరం వద్ద ఉన్న పుష్కర ఘాట్లను పరిశీలించి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భద్రాచలం గోదావరి తీరంలో పుష్కర స్నానానికి సమీప జిల్లాల నుంచే కాకుండా రాష్ట్రం మరియు ఇతర ప్రాంతాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని, అందుకు అనుగుణంగా విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఈవో దామోదర్ రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పంచాయతీ అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరు కావాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

జగిత్యాల ఫిబ్రవరి 24(నేటి మన దేశమ్ ప్రతినిధి)::విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సూచించారు.ఈ నెల 25వ తేది బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అల్ ది బెస్ట్ అని శుభాకాంక్షలు తెలిపారు.. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా,ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు.పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు.జిల్లా యంత్రాంగం తరఫున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావొద్దని,తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి,ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు.విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి మన జిల్లాకు,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు

మెట్ పల్లి, ఫిబ్రవరి 24(నేటి మన దేశమ్ ప్రతినిధి)::తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని సోమవారం సాయంత్రం మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ ఛైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి, వైస్ ఛైర్మన్ గా ఓంకారి నవీన్ కుమార్ గెలుపొందగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులతో కలిసి మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేశారు. నూతనంగా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ ఛైర్మన్ ఓంకారి నవీన్ కుమార్లు గెలుపొందిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెట్ పల్లి మున్సిపల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళిక అంశాలను సీఎం రేవంత్ రెడ్డితో ఈ సందర్భంగా వారు చర్చించారు. మెట్ పల్లిని ఆదర్శవంతమైన మున్సిపల్ గా తీర్చిదిద్దడానికి ముందుండి పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లికి చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ విముక్తి రథం ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 24 (నేటి మన దేశమ్ ప్రతినిధి)చిన్న వయసులో వివాహం వల్ల బాలికలు విద్యా హక్కుతో పాటు ఆరోగ్యం దెబ్బతింటుంది అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం యూసుఫ్‌గూడా లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట బాల్యవివాహ విముక్తి కోసం చేపట్టిన ప్రచార రథాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు.. పిన్న వయసులో బాలికలకు వివాహాలు చేయడంతో శారీరక, మానసిక హింసకు గురయ్యే అవకాశం ఉంది. తక్కువ వయసులో గర్భం దాల్చడం వల్ల తల్లి, బిడ్డ ఇద్దరి ప్రాణాలకు ముప్పు కలగవచ్చు అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు మద్దతుగా నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంతకం చేసి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.

ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు.

పోలీసులు పరీక్ష కేంద్రం వద్ద అప్రమత్తంగా ఉండాలి.

నార్యణ్‌పేట ఫిబ్రవరి 24 (నేటి మనదేశమ్): ఫిబ్రవరి 25 నుండి మార్చి 18 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా మొత్తం 15 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ × తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు జరుగనున్న నేపథ్యంలో, పరీక్ష కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచకూడదని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులుగా తిరగడం నిషేధమని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు తమ తమ పరిధిలోని ప్రతి పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేకంగా సందర్శించి, బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్ష సమయాల్లో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సిబ్బంది ఎగ్జామ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలని, ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్ నుండి పరీక్ష కేంద్రాలకు మరియు పరీక్ష అనంతరం పోస్ట్ ఆఫీస్ కు తరలించే వరకు ఎస్కార్ట్ ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల లోపల ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరాదని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com